Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 42 Issue No :42 | శుక్రవారం Friday | జనవరి 09, 2026 09 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## డ్వాక్రాతో మహిళల ఆర్థిక ప్రగతికి

# బాటలు వేశాం

### సొంతకాళ్లపై ఆడబిడ్డలు నిలబడాలనే డ్వాక్రా స్థాపన

- మహిళలతో టీడీపీకి ప్రత్యేక అనుబంధం
- వారి కష్టాలు చూసే దీపం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం
- సంజీవనితో ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా
- గుంటూరులో సరస్ మేళా 2026ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు : మహిళల ఆర్థిక ప్రగతి కోసం తాను స్థాపించిన డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సీఎం చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. గుంటూరులో సరస్ మేళా 2026ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు.

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...డ్వాక్రా సంఘాలను చూస్తే నాకు ఎంతో గర్వంగా ఉంటుంది. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై సొంతగా నిలబడాలనే ఉద్దేశంతో నేను 30 ఏళ్ల క్రితం డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చాను. ఆనాడు డ్వాక్రా మహిళలు మీటింగుల కోసం బయటకు వస్తే ఎంతోమంది ఎగతాళి చేశారు. కానీ నేడు డ్వాక్రా సంఘలు తిరుగులేని వ్యవస్థగా దేశంలోనే రికార్డు సృష్టించాయి. డ్వాక్రా, మెప్మా సంఘాలు నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. రాష్ట్రంలో కోటీ 13 లక్షలమంది డ్వాక్రా మహిళలు రూ. 26 వేల కోట్ల నిధిని, రూ. 5,200 కోట్ల కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం. 2024-25లో డ్వాక్రా సంఘాలు రూ. 46,590 కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలోనూ ఏర్పాటు చేసిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను అభినందిస్తున్నాను.

2 పేజీలో..

## రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లకు ట్రంప్

# గ్రీన్ సిగ్నల్



ప్రజాభూమి ప్రతినిధి, వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం-బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది.

- మిగతా 2లో..



## అమరావతిపై జగన్ అసత్య ప్రచారాలు

- లివర్‌కు, లివర్ బెడ్‌కు తేడా తెలియకుండా వ్యాఖ్యలు
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి నారాయణ

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. అమరావతిపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతిపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి నారాయణ ఖండించారు.



## నిలకడగా సోనియా ఆరోగ్యం

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్, సీనియర్ నేత సోనియాగాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని సర్ గంగారామ్ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ గురువారం వెల్లడించారు. సోనియాగాంధీ ఢిల్లీలో గాలికాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో బాధపడుతూ చికిత్స కోసం సోమవారం రాత్రి సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె చికిత్సకు స్పందిస్తున్నారని, కోలుకుంటున్నారని అజరు స్వరూప్ ఆమె ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని వెల్లడించారు.

## సామాన్యులకే

# ఆప్ టికెట్

- కేజ్రీవాల్



ప్రజాభూమి ప్రతినిధి, లుధియానా (పంజాబ్) : పని ద్వారా ప్రజల విశ్వాసం, మద్దతు సంపాదించే సామాన్య ప్రజలకే ఎన్నికల టికెట్లు ఇవ్వడానికి పార్టీ కట్టుబడి ఉందని గురువారం ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.



## ప్రజాభూమి క్యాలెండర్

# ఆవిష్కరించిన

- చిత్తూరు ఎంపీ దగ్గుమల్లు ప్రసాదరావు

ప్రజాభూమిబ్యూరో - చిత్తూరు : ప్రజాభూమి దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్‌ను చిత్తూర్ ఎంపీ దగ్గుమల్లు ప్రసాదరావు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు మీడియా ఒక వారధిల సహకరించాలని సమాజంలో మీడియా పాత్ర కీలకమని ప్రభుత్వం అందించే అభివృద్ధి పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజాభూమి ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాభూమి చిత్తూరు తిరుపతి జిల్లాల రీజినల్ బ్యూరో వల్లిపి విద్యాసాగర్ , నగిరి నియోజవర్గ ఆర్సి ఇంచార్జ్ విజయ్, విజయపురం ప్రతినిధి మోహన్, ప్రజా భూమి ప్రతినిధులు భాస్కర్, పెరిమిటీ రఘు, సుధీర్, ప్రసన్న చిత్తూరు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో

# మోసం

- ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఇడి దాడులు
- ఇడి దాడులపై మండిపడ్డ బెంగాల్ సిఎం మమత



న్యూఢిల్లీ : ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అడూర్ మరియు కోడూర్, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ప్రయాగ్‌రాజ్ మరియు లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢిల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు.

- మిగతా 2లో..

## రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ ప్రాజెక్ట్‌కు

# 'చంద్ర' గ్రహణం

- తెలంగాణతో చంద్రబాబు రహస్య ఒప్పందం
- రాయలసీమకు, రాష్ట్రానికి తీరని అన్యాయం
- రాయలసీమ లిఫ్ట్ స్కీంపై చంద్రబాబు మాటలు హేయం
- రాష్ట్రంలో ఆయన చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు
- స్వార్థంతో రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నాడు
- రాయలసీమ, నెల్లూరు జిల్లాల రైతులకు తీవ్ర నష్టం
- ఆ జిల్లాల రైతులకు విలన్ క్యారెక్టర్‌లా చంద్రబాబు
- వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిది,తాడేపల్లి : రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఇష్యూ, భోగాపురం ఎయిర్‌పోర్టు, రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతిపై ఆర్‌బీఐ నివేదిక, పరిశ్రమల ప్రగతి పేరిట చేస్తున్న అవినీతి, అప్పుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్, పన్నుల పేరిట బాదుడే బాదుడుతో పాటు, రాష్ట్రానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతూ చేస్తున్న అవినీతిపై ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన శ్రీ వైయస్ జగన్, ఏయే అంశంపై ఏమన్నారంటే"

- మరో ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో
- 2026 తొలి ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో
- ఈ నెల 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా EOS-N1 ఉపగ్రహ ప్రయోగం
- వ్యవసాయం, పర్యావరణ పర్యవేక్షణ కోసం 'అన్వేష' ఉపగ్రహం
- ప్రధాన ఉపగ్రహంతో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలు కూడా
- స్పెయిన్ స్టార్టప్ అభివృద్ధి చేసిన రీ-ఎంట్రీ టెక్నాలజీ ప్రదర్శన

## 'అన్వేష'తో 2026కి

# శ్రీకారం..

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీహరికోట : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది.ఈ ప్రయోగం ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (EOS-N1)తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు.

2 లో..



ప్రజాభూమి

శుక్రవారం, జనవరి 09, 2026


# డ్వాక్రాతో మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశాం



ఈ ఎక్స్‌పోను చూస్తుంటే మినీ ఇండియాను తలపిస్తోంది. అంతటా పండుగ వాతావరణం నెలకొంది. సరస్ మేళా సంప్రదాయ హస్తకళలు, హ్యాండ్లూమ్స్, స్థానిక ఆహార ఉత్పత్తులకు బ్రాండింగ్ తీసుకురావడంతో పాటు మార్కెట్ లింకేజీ సదుపాయాన్ని కల్పిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఆడబిడ్డలతో ప్రత్యేక అనుబంధం**

ఆడబిడ్డలతో తెలుగుదేశం పార్టీ అనుబంధం ఈ నాటికి కాదు. ఆనాడు ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. మహిళల కోసం తిరుపతిలో పద్మావతీ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. నేను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళకు ఆర్థిక భరోసా కల్పించాను. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల్లో 89 లక్షలమంది, మెప్మా సంఘాల్లో 24 లక్షల మంది సభ్యులున్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకులు మరిన్ని రుణాలు ఇస్తాయని నేను చెప్పిన మాటను పొదుపు మహిళలు తూచా తప్పకుండా పాటించి ఆర్థిక ప్రగతి సాధించారు. 2024-25లో రూ. 46 వేల 590 కోట్ల రూపాయి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. నేనిచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది దేశ విదేశాల్లో ఆర్థికంగా ఉన్నతంగా స్థిరపడ్డారు. ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 93 వేలమంది మైక్రో, ఎంఎస్ ఎంఈ ఎంట్రప్రెన్యూర్లు అయ్యారు. డ్వాక్రా మహిళలు విదేశాలు కూడా వెళ్లి ఎంతోమందికి ట్రైనింగ్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలను మరింత సమర్థవంతంగా తయారుచేసే బాధ్యత నాదని సీఎం చంద్రబాబు అన్నారు.

**ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదు**

ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదు. ప్రజా సేవకుడు. కూటమి ప్రభుత్వం సంక్షమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోంది. తల్లికి వందనం కింద ఏడాదికి రూ.10,090 కోట్లు 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేస్తున్నాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం స్త్రీ శక్తి పథకం తీసుకువచ్చాం. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందిస్తున్నాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరుల వద్దకే ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. సంజీవని కార్యక్రమం ద్వారా ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాం. పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అంతకుముందు స్త్రీ నిధి పథకం కింద డ్వాక్రా సంఘాలకు రుణంగా రూ.1,375 కోట్ల చెక్కును సీఎం అందించారు. సెర్ప్ నుంచి రూ.2171 కోట్లను పొదుపు సంఘాలకు రుణంగా అందించారు. చేనేత వస్త్ర స్టాళ్లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి తన సతీమణి భువనేశ్వరికి చీరను కొనుగోలు చేశారు. భర్తకు ఆరోగ్యం బాగోలేదని తన దృష్టికి తీసుకొచ్చిన పొదుపు మహిళకు సీఎం సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేశారు.

# రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ ప్రాజెక్ట్‌కు 'చంద్ర' గ్రహణం



ఈ మధ్యకాలంలో చంద్రబాబునాయుడు మాట్లాడిన మాటలు చూసినా, ఆయన క్యాబినెట్‌లో ఇరిగేషన్ మంత్రి మాట్లాడిన మాటలు చూసినా అసలు వీళ్లు మనుషులేనా అనిపిస్తుంది. ఎందుకంటే ప్రతిమాటా రాక్షసులను గుర్తు చేస్తుంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపేయాలని క్లోజ్డ్ డోర్ మీటింగ్‌లో తాను కోరితే, తన మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు వెంటనే ఆ పని చేశారని, తెలంగాణ ముఖ్యమంత్రిగారు నిండు అసెంబ్లీలోనే వెల్లడించారు. అలా వాళ్ల రిలేషన్‌షిప్ గురించి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ఎలా అమ్మకానికి పెట్టారన్న వాస్తవాలు అలా రేవంత్‌రెడ్డి చెప్పారు.నిజంగా ఇది చూసిన తర్వాత ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలందరికీ, రైతన్నలందరికీ కూడా మరీ ముఖ్యంగా రాయలసీమ, నెల్లూరు ఈ ప్రాంతాలకు సంబంధించిన రైతులకు చంద్రబాబు ఒక విలన్ క్యారెక్టర్ కింద కనిపిస్తాడు. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్న చంద్రబాబు, తన సొంత రాష్ట్రాన్ని ఏ రకంగా తాకట్టు పెట్టాడో, రాష్ట్ర ప్రజల్ని తన స్వార్థం కోసం ఏరకంగా తాకట్టు పెడుతున్నాడు అన్నదానికి రేవంత్‌రెడ్డి ప్రకటన సాక్ష్యం. దేశంలోనే ఇలాంటి చరిత్రహీనుడు ఎక్కడా ఉండకపోవచ్చు.

రాయలసీమ లిఫ్ట్ స్కీంపై చంద్రబాబు కానీ, ఆయన మంత్రి కానీ.. తెలంగాణ సీఎం మాటలు ఖండిస్తారనుకుంటే అది జరగలేదు. పైగా వారి మాటలు వింటే, ఆ స్కీమ్ అవసరం లేదనడం చూస్తే.. రేవంత్‌రెడ్డితో చంద్రబాబుకు ఉన్న రహస్య ఒప్పందానికి ముద్ర వేసినట్లే. అంటే ఒక అధికార ముద్ర పడినట్లే. స్వలాభం కోసం ప్రజలకు ఎంత ద్రోహం, మోసం అయినా చంద్రబాబు చేస్తాడు. తన స్వార్థం కోసం ఎంతకైనా దిగజారుతాడు. ఎవరికైనా వెన్నుపోటు పొడుస్తాడు.

రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ అనేది చాలా కీలకం. ఆ ప్రాంతానికి అది ఎంతో అవసరం. ఏ మాత్రం నీళ్లు లేని ప్రాంతానికి రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ అనేది ఒక ఇన్సూరెన్స్ పాలసీ వంటిది. రాయలసీమతో పాటు, నెల్లూరు, చెన్నైకి అది ఒక సంజీవని వంటిది.

శ్రీశైలం పూర్తిస్థాయి మట్టం 885 అడుగులు కాగా, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సిల్ లెవెల్ 841 అడుగులు. అక్కడి నుంచి పూర్తిస్థాయి నీటి విడుదల 44 వేల క్యూసెక్కులు రావాలంటే, శ్రీశైలం రిజర్వాయర్‌లో 881 అడుగుల నీరు ఉంటేనే సాధ్యమవుతుంది. పోతిరెడ్డిపాడు నుంచి మనకు దాదాపు 101 టీఎంసీల నీటి కేటాయింపు ఉంది. అయినా, గత 20 ఏళ్లలో కేవలం మూడు, నాలుగుసార్లు మాత్రమే, ఆ నీరు వచ్చింది

అంత దారుణ పరిస్థితి. దీన్ని అందరూ ఆలోచించాలి.అలాంటి దుర్భరమైన పరిస్థితి ఇక్కడ కొనసాగుతుండగా, 2015లో ఇక్కడ చంద్రబాబు సీఎంగా ఉండగా, తెలంగాణలో కల్వకుర్తి లిఫ్ట్ కెపాసిటీని 25 టీఎంసీల నుంచి 50 టీఎంసీలకు పెంచి, శ్రీశైలం నుంచి 800 అడుగుల నుంచే నీరు తోడేలా పని మొదలుపెట్టారు. ఇంకా మరో అడుగు ముందుకేసి 777 అడుగుల స్థాయి నుంచి రోజూ మరో 2 టీఎంసీలు డ్రా చేసేలా పాలమూరుఉరంగారెడ్డి ప్రాజెక్టు మొదలుపెట్టారు. ఇవన్నీ ఇలా ఉండగా, 825 అడుగుల నుంచి ఎస్ఎల్బీసీ ద్వారా 40 టీఎంసీల నీరు తీసుకెళ్లే పనులు చేశారు.మరోవైపు శ్రీశైలం వరకు నీరు రాకముందే జూరాల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమ లిఫ్ట్‌ల ద్వారా రోజుకు 1 టీఎంసీల నీరు తరలించే పనులు చేశారు. ఇంకా శ్రీశైలంలో 777 అడుగుల స్థాయి నుంచి ఎడమ విద్యుత్ కేంద్రం విద్యుత్ ఉత్పత్తి చేయడం మొదలుపెట్టారు. అక్కడ ఆ స్థాయిలో నీటి దోపిడి జరగ్గా, ఇక్కడ రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. ఇక్కడ ప్రజలు నీళ్లు లేక జనం అల్లాడుతుంటే, అక్కడ లిఫ్టులు, పవర్ హౌజ్ ద్వారా శ్రీశైలం నుంచి రోజుకు పలు మార్గాల్లో 8 టీఎంసీల నీరు తోడేసే పరిస్థితి. అదే ఇక్కడ తెలంగాణను అడ్డుకోలేని పరిస్థితి.

శ్రీశైలం కింద నాగార్జునసాగర్ వద్ద కూడా ఎడమ కాల్వ ఆపరేషన్స్, లెఫ్ట్ బ్యాంక్ పవర్‌హౌజ్ కూడా తెలంగాణ అధీనంలో ఉన్నాయి. ఇంకా రైట్ బ్యాంక్ ఆపరేషన్ కూడా తెలంగాణ అధీనంలో ఉంటే, మన ప్రభుత్వం వచ్చాక, దాన్ని స్వాధీనం చేసుకున్నాం. నాగార్జునసాగర్ కింద పులిచింతల. అక్కడా పవర్‌హౌజ్ తెలంగాణ చేతిలో ఉంది. మన రాష్ట్రానికి అన్ని విధాల నష్టం చేస్తున్న ఆ నిర్ణయాలన్నీ, చంద్రబాబు సీఎం అయ్యాకే తెలంగాణ ప్రభుత్వం తీసుకుంది.

పనులూ చేసింది.ఓటుకు కోట్లు కేసులో ఆడియో, వీడియోలతో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు నోరు మెదపని పరిస్థితి. కానీ, అప్పట్లోనే నేను విపక్షనేతగా కర్నూలులో జలదీక్ష చేశాను. 2019లో మన ప్రభుత్వం వచ్చే నాటికి, తెలంగాణలో ఇరిగేషన్ పథకాలు.. కల్వకుర్తి, పాలమూరుఉరంగారెడ్డి పథకాలు.. దేనికీ పర్యావరణ అనుమతులు లేకున్నా, పనులు కొనసాగించారు. దీంతో మా ప్రభుత్వం చొరవ తీసుకోవడంతో, 2021లో జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలు ఇచ్చింది. అయినా వారు పట్టించుకోలేదు. దీంతో 2022లో అదే ఎన్జీటీ తెలంగాణకు రూ.920 కోట్ల జరిమానా విధించింది.

శ్రీశైలంలో 800 అడుగుల స్థాయిలోనే రోజూ 8 టీఎంసీల నీరు తీసుకునేలా తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలు చేపట్టగా.. అదే మన రాష్ట్ర పరిస్థితి చూస్తే.. మల్యాల దగ్గర ఒక చిన్న లిఫ్ట్. శ్రీశైలంలో 834 అడుగుల నీరున్నప్పుడు మల్యాల ద్వారా 0.3 టీఎంసీలు, 795 అడుగుల స్థాయిలో ముచ్చుమర్రి నుంచి 0.33 టీఎంసీలు మాత్రమే మనం రోజూ తీసుకోగల పరిస్థితి.

రాయలసీమలో పుట్టిన చంద్రబాబు, ఏనాడూ ఆ ప్రాంతం గురించి ఆలోచించలేదు. అందుకే మేము రాగానే రాయలసీమ క్షమం కోసం లిఫ్ట్ స్కీమ్ చేపట్టాం. దాని ద్వారా 800 అడుగుల స్థాయి నుంచే శ్రీశైలం నుంచి రోజూ 3 టీఎంసీల నీరు తీసుకునే వెసలుబాటు సృష్టిస్తూ, ప్రాజెక్టు చేపట్టి, మా హయాంలోనే రూ.990 కోట్లు ఖర్చు చేసి చాలా పనులు చేశాం. అది పూర్తైతే వైయస్సార్‌సీపీ ప్రభుత్వానికి మంచి పేరొస్తుందని, ఒక టీడీపీ కార్యకర్తతో తెలంగాణలో కేసు వేయించాడు. అయినా రాయలసీమ, నెల్లూరు ప్రజల కోసం ప్రాజెక్టును ముందుకు కొనసాగించాం. ప్రభుత్వం మారగానే రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ ప్రాజెక్టుకు చంద్ర గ్రహణం పట్టింది. తెలంగాణతో రహస్య ఒప్పందం చేసుకున్న చంద్రబాబు రాయలసీమకు, రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాడు. అదంతా ఎందుకంటే, కేవలం జగన్‌కు మంచి పేరొస్తుందని. కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'ఎక్స్‌పర్ట్స్ అప్రైజల్ కమిటీ' (ఈఏసీ).. 2024 నవంబరులో, 2025 జనవరిలో.. ఇంకా ఫిబ్రవరి 27న, మొత్తం మూడుసార్లు మీటింగ్ పెడితే, చంద్రబాబు ప్రభుత్వం కనీసం నోరు మెదపలేదు. వాదనలను సమర్థంగా వినిపించలేదు. ఇన్ని చేసి ఇప్పుడు రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ అనవసరం అని చంద్రబాబు చెబుతున్నాడు. అసలు ఆయన మనిషేనా?. రాయలసీమ లిఫ్ట్ స్కీం వల్ల శ్రీశైలం నుంచి 800 అడుగుల స్థాయిలోనే 3 టీఎంసీల నీరు తోడుకోవచ్చు. కానీ, చంద్రబాబుగారికి ఆ ఆలోచన కూడా లేదు. అందుకే రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ వృథ అనడమే కాకుండా, దాన్ని ఇక్కడి ప్రజలను చులకన చేసి మాట్లాడుతున్నాడు.

రాయలసీమ లిఫ్ట్ స్కీమ్‌లో స్టెబిలైజేషన్ రిజర్వాయర్లు కట్టడం ద్వారా చిత్తూరుకు నీళ్లు రావు. హంద్రీనీవా నుంచి కుప్పం 500 కిమీ. అంత దూరం నీటి సరఫరా కష్టం కాబట్టి.. గాలేరు నగరి సుజల స్రవంతి (జీఎన్ఎస్ఎస్) ద్వారా గండికోటకు నీరు తరలించి, అక్కణ్నుంచి హంద్రీ నీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ద్వారా నీరు తరలించి.. తద్వారా తంబళ్లపల్లి, మదనపల్లి, పీలేరు, పుంగనూరు, కుప్పం, చిత్తూరుకే కాకుండా రాయచోటికి కూడా నీళ్లివ్వడానికి పనులన్నీ చేశాం. ఆ మేరకు కాలేటివాగు, ముదివేడు, నేటిగుంటుపల్లి వంటి ప్రాజెక్టులు నిర్మించాం

రాష్ట్రంలో అన్నేళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏనాడూ, రాయలసీమలో ప్రాజెక్టులు నింపే పని చేయలేదు. ఎంతసేపూ అవినీతి పనులు తప్ప. అంచనాలు పెంచి, నామినేషన్ పద్ధతిలో పనులు ఒప్పగించి దోచుకోవడం చంద్రబాబు నైజం. చంద్రబాబుకి ఏనాడూ ప్రజల గురించి కనీస ధ్యాస లేదు. మొత్తం మోసం, దగా. నిజానికి రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ అనేది కొత్తది కాదు. అప్పటికే కేటాయించిన నీరు, కట్టిన రిజర్వాయర్లకు నీటిని సప్లిమెంట్ చేసేది ఆ ప్రాజెక్ట్. ఇందులో కొత్త రిజర్వాయర్లు లేవు. ఉన్న వాటికే అష్యూర్డ్ వాటర్ మాత్రమే.

తెలంగాణ ప్రజలకు నష్టం చేయాలని ఏనాడూ నేను అనుకోలేదు. అనుకోను కూడా. అదే సమయంలో రాష్ట్ర ప్రజలకు, అన్యాయం, నష్టం జరగనివ్వబోము. అందరం అన్నదమ్ములుగానే ఉన్నాం. కలిసి మెలిసి పెరిగాం. ఇక ముందు కూడా అలాగే ఉంటామని" వైయస్ జగన్ వివరించారు.

## సంపాదకీయం

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి !



ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపా యిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలాను గుణంగా వస్తుమార్పిడి పద్దతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలంలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్ధతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001-2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.

# నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం



ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి మూడు నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు. ÷రిళిల్‌కతాలో కొనసాగుతున్న ఇడి దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఐ-ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఇడి అధికారులు టిఎంసి హార్డ్ డిస్క్‌లు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. జైన్ నేతృత్వంలోని కన్స్టలెన్సీ సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన ఐటి సెల్‌ను కూడా ఐ-ప్యాక్ నిర్వహిస్తోంది. అధికార పార్టీ అంతర్గత వ్యూహం, అభ్యర్థుల జాబితాలు, గోప్యమైన డిజిటల్ మెటీరియల్‌ను ఇడి యాక్సెస్ చేసేందుకు యత్నిస్తోందని, ఆ సమాచారానికి, ఆర్థిక దర్యాప్తుతో సంబంధం లేదని అన్నారు. తమ పార్టీ వ్యూహం, ప్రణాళికలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను తీసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల అంతర్గత పత్రాలను సేకరించడం ఇడి పనా అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ ప్రక్రియు బెదిరింపుగా అభివర్ణించారు. ఇది చట్ట అమలు సంస్థ కాదని, రాజకీయ ప్రతీకారమని అన్నారు. హోంమంత్రి దేశాన్ని రక్షించే వ్యక్తిలా కాకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# అమరావతిపై జగన్ అసత్య ప్రచారాలు

నదీ గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారు. అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలని సూచించారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పన్నారు. రివర్‌బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలుసుకోవాలి. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదుని మంత్రి హితవు పలికారు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోందన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాగే వ్యవహరిస్తే.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడితే జగన్‌కు ప్రస్తుతం ఉన్న 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయని హెచ్చరించారు. ఏ రాష్ట్రానికైనా ఒక రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు హెడ్ క్వార్టర్, కలెక్టర్ కార్యాలయం ఉంటాయి. రాజధానిలో మంత్రులు, కార్యదర్శులు, అధికారులు అందరూ ఉండి.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తారు. వచ్చే ఏడాదిన్నరలో రాజధానిలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తాం. రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు పూర్తి చేస్తాం. మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తవుతుందని నారాయణ తెలిపారు.

# రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్

బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్-బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.

**రష్యా ఆంక్షల బిల్లు :** గ్రాహం మరియు డెమోక్రటిక్ సెనెటర్ రిచర్డ్ బ్లూమెంటల్ ప్రధానంగా ఈ బిల్లును రూపొందించారు. రష్యా చమురు, గ్యాస్, యురేనియం మరియు ఇతర ఎగుమతులను కొనుగోలు చేసే దేశాలపై 500శాతం వరకు సుంకాలు మరియు ద్వితీయ ఆంక్షలను విధించేందుకు ట్రంప్‌యంత్రాంగాన్ని అనుమతిస్తుంది. అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# సామాన్యులకే ఆప్ టికెట్

లుథియానాలో జరిగిన ఓ కార్యక్రమంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'ఆప్ సంప్రదాయ రాజకీయ పార్టీలకంటే భిన్నంగా ఉంటుంది. డబ్బు, వారి ప్రభావం లేదా కుటుంబ నేపథ్యం ఆధారంగా టిక్కెట్లు పంపిణీ చేయదు' అని అన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ సామాన్య ప్రజలకు టిక్కెట్లు ఇచ్చే పార్టీ. మీరు చేసే పని ఆధారంగానే మీకు టికెట్ లభిస్తుంది. కేజ్రీవాల్ ప్రజలకు నచ్చిన వ్యక్తికి టికెట్ ఇస్తారు అని ఆయన అన్నారు. అలాగే సాధారణ ప్రజలు, నిజాయితీపరులు, సమర్థులైన వ్యక్తులను రాజకీయాల్లోకి తీసుకురావడానికి, జవాబుదారీతనం ప్రజా కేంద్రీకృత పాలనను నిర్ధారించడానికి పార్టీని స్థాపించినట్లు కేజ్రీవాల్ అన్నారు.

# 'అన్వేష'తో 2026కి శ్రీకారం...

ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహమైన జూూా-చీ1కు 'అన్వేష' అని కూడా పేరు పెట్టారు. వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, పర్యావరణ పర్యవేక్షణ వంటి కీలక రంగాలలో దేశ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. "రాకెట్, ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ పూర్తయింది. ప్రయోగానికి ముందు జరగాల్సిన తనిఖీలు కొనసాగుతున్నాయి" అని ఇస్రో ఒక ప్రకటనలో వెల్లడించింది.



# జగ్గయ్యపేటలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు

# మంచి నీటి సౌకర్యం కోసం వంద కోట్లు మంజూరు

ఎ.ఎమ్.సి చైర్మన్, డైరెక్టర్ల అభినందన సభలో ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి
ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేలు ఎమ్.ఎస్.రాజు, నక్కా ఆనందబాబు హాజరు
ఎ.ఎమ్.సి సభ్యులకు అభినందనలు తెలిపిన జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ, నెట్టెం రఘురాం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట,(ప్రజాభూమి
జగ్గయ్య పేట పట్టణ అభివృద్ధిపై ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పట్టణానికి శాశ్వత పరిష్కారంగా మంచి నీటి సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసిందని, అలాగే రాబోయే రోజుల్లో జగ్గయ్యపేటలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు జరగనుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఎ.ఎమ్.సి) నూతన చైర్మన్‌గా మల్లెల సీతమ్మతో పాటు మరో 13మంది ఎ.ఎమ్.సి డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జగ్గయ్య పేట మార్కెట్ యార్డ్ లో గురువారం అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నక్కా ఆనందబాబు, ఎమ్.ఎస్.రాజు పాల్గొనగా, అతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్, టిడిపి జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని స్పష్టం చేశారు. దళిత మహిళలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ మల్లెల సీతమ్మను ఎ.ఎమ్.సి చైర్మన్‌గా నియమించటం ఇందుకు నిదర్శనమని అన్నారు. ఎ.ఎమ్.సి సభ్యులకు ఎంపీ కేశినేని శివనాథ్ శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించగానే ముఖ్యఅతిథులుగా హాజరైన మడకశిర ఎమ్మెల్యే ఎమ్.ఎస్.రాజు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయంలో నిర్వీర్యంగా మారిన మార్కెట్ యార్డులకు పూర్వ వైభవం తీసుకురావడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని కొనియా డారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి సిక్స్ లైన్ అభివృద్ధిలో జగ్గయ్యపేట కీలక పాత్ర పోషించబోతుందని, కోదాడ – జగ్గయ్యపేట రహదారికి కూడా మంజూరు లభించిందని తెలిపారు. దీనివల్ల ప్రాంత అభివృ ద్ధితో పాటు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి జగ్గయ్యపేట అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి చైర్మన్ మల్లెల సీతమ్మ, వైస్ చైర్మన్ అడుసుమిల్లి ప్రభాకర్ రావు , డైరెక్టర్లు కొర్రకుట్టి వెంకాయమ్మ , ఏసు పోగు వెంకటేశ్వర్లు , సయ్యద్ జాన్ బాషా, ఇస్లావత్ శ్రీను , వల్లం కొండ లక్ష్మి , తుడుము శైలజ, నందమూరి మాధవి , బొల్ల నాగమణి , గింజుపల్లి రోశయ్య, కోరంపల్లి ఓంకార లక్ష్మి , గుత్తికొండ శ్రీనివాసరావు , దేవరశెట్టి నాగప్రసాద్ , గుంజ నరసయ్య లతో పాటు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎన్డీయే కూటమి నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు,వ్యవసాయ అధికారులు, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లాలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు చర్యలు : జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,
మచిలీపట్నం:




జిల్లాలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపా రు. గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలు అంశాలపై కలెక్టర్లతో మాట్లాడారు.ప్రధానంగా, నియోజకవర్గాలలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, 2025 సదస్సులో ఒప్పందం చేసుకున్న పరిశ్రమల స్థాపనకు చర్యలు, జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశాల నిర్వహణ, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవలపై సానుకూల ప్రజా దృక్పథం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో సమీక్షించారు.

ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాలలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికను సమర్పించినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపారు. ప్రభుత్వం నుంచి తదుపరి అందే సూచనల ఆధారంగా ముందుకెళ్తామని జిల్లా కలెక్టర్ వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి హరిహరనాథ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీలక్ష్మి, జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వరులు, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా సమన్వయ అధికారి రవికాంత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రజాభూమిలో ప్రచురించిన కథనానికి స్పందన

## ఎరువుల దుకాణాలపై మెరుపు తనిఖీలు



ప్రజాభూమి తొండూరు:
నిన్న ప్రజాభూమి లో ప్రచురించిన వార్త కు స్పందన.. తొండూరు మండలం పరిధిలోని ఎరువుల దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలపై వ్యవసాయ శాఖ అధికారులు మెరుపు తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి ఏడీ రామమోహన్ రెడ్డి, ఏఓ కె. రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయి.కొన్ని దుకాణాల్లో తప్పనిసరిగా నిర్వహించాల్సిన స్టాక్ రిజిస్టర్లు, అమ్మకపు రికార్డులు లేకపోవడం, అనుమతులు లేని ఎరువులు, పురుగుమందులను యథేచ్ఛగా విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.రైతుల నమ్మకాన్ని దోచుకునే ఇలాంటి అక్రమాలకు తావివ్వబోమని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి కె. రాజు స్పష్టం చేశారు.తొండూరు మండలం వ్యాప్తంగా ఈ తరహా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.



## స్వచ్ఛ సంక్రాంతి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



ప్రజాభూమి బ్యూరో
అన్నమయ్య జిల్లా
బ్రాహ్మణ ఎర్రగుడి గ్రామపంచాయతీ గ్రామపంచాయతీలో స్వచ్ఛ సంక్రాంతి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో రోడ్డుకి ఇరువైపులా కంపచెట్లు తొలగింపు చెత్త తొలగింపు దిబ్బల జె సి బి తొలగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెంచర్ల పల్లె రెడ్డయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరణ

ప్రజాభూమి,
హిందూపురం టౌన్
ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ఆవిష్కరణ చేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు సమావేశం నిర్వహించి, పలు అంశాలపై చర్చించారు. అదే విధంగా ఇటీవల డాక్టరేట్ పొందిన ఎంఈఓ గంగప్పను సన్మానించి, విద్యాభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు రియాజ్, ఎల్.ఆర్.జి. ప్రసాద్, సుధ, అల్ హిరా స్కూల్ రియాజ్, బ్రైట్ స్కూల్ షౌకత్, జ్ఞాన దీప్తి బాలకృష్ణ, లిటిల్ ఏంజెల్స్ జుబేర్, రినౌల్డ్ స్కూల్ ముస్తఫా అలీ ఖాన్, వాసవి సీతారాం, పాంచజన్య స్కూల్ నంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సానుకూల అవగాహన, భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశం సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

ప్రజాభూమి, అనంతపురం
ప్రతినిధి



ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఎంఎస్ఎంఇ (MSME)ల స్థాపన, 2025 భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశం -ఎంఒయులు, కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమయంలో సీఎం ఆదేశాల ప్రకారం డిఐఈపిసి, సానుకూల ప్రజా దృక్పథం, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, పంచాయతీరాజ్ సేవలు, పౌరసరఫరాల శాఖ (దీపం పథకం), బస్ సర్వీసెస్ మరియు బస్ స్టేషన్, రిజిస్ట్రేషన్స్ సేవలు, నీటి పారుదల శాఖ, ఎకో టూరిజం సేవలు, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, హెచ్ఎల్సి ఎస్ఈ సుధాకర్ రావు, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డివిస్డివో మంజుల, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





## లూయిస్ బ్రెయిలీ సేవలు చిరస్మరణీయం

– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
లూయిస్ బ్రెయిలీ అందించిన సేవలు చిరస్మరణీయమైనవని, ఎలాంటి సౌకర్యాలూ లేని రోజుల్లో చేతివేళ్లతో చుక్కలను స్పృశించడం ద్వారా చదవగలిగే లిపిని ఆవిష్కరించడం ద్వారా లూయిస్ బ్రెయిలీ మహా మనిషిగా నిలిచారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం నగరంలోని ఎంజీ రోడ్డు ఠాగూర్ గ్రంథాలయంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, అధికారులు, చిన్నారులతో కలిసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి.. శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దృష్టికి సంబంధించిన సమస్యలు ఉన్నాయని కలత చెందకుండా బ్రెయిలీ చూపిన మార్గంలో నడిచి తామెవరికీ తక్కువ కాదని నిరూపిస్తూ ఎదిగినప్పుడే బ్రెయిలీకి నిజమైన నివాళులు అర్పించినవారమవుతామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. బ్రయిలీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3న నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగ ఉద్యోగులకు మెరిట్ అవార్డులు అందించారు. విజయవాడలో లూయిజ్ బ్రెయిలీ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని వివిధ సంఘాల ప్రతినిధులు కోరగా ఈ అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఛైర్‌పర్సన్ జి.నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించి చేయూతనందిస్తోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని బాగా చదువుకునేందుకు అవసరమైన ఉపకరణాలు అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో విజువల్లీ ఛాలెంజ్డ్ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషిచేస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు, దృష్టిలోపం కలిగిన విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాద్రేవు కామరాజు, ఠాగూరు గ్రంథాలయ అధికారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ ప్రభల తీర్థానికి 'రాష్ట్ర పండుగ' హోదా

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్,రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి



అమరావతి, ప్రజాభూమి ప్రతినిధి
కోనసీమ విశిష్ట సంప్రదాయమైన జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ మంత్రిమండలి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి కొనియాడారు. ఈ మేరకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని 4వ బ్లాక్ ప్రచార విభాగంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు. 400 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రభల తీర్థానికి రాష్ట్ర పండుగ హోదా కల్పించడం ద్వారా తెలుగువారి సంస్కృతికి, ఆచారాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో కోనసీమ ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతుందని, తద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ వేళ కనుమ నాడు నిర్వహించే ఈ తీర్థం, 11 పురాతన శైవ క్షేత్రాల కలయికతో అత్యంత వైభవంగా జరుగుతుందని వివరించారు. కౌశికా నదిలో ప్రభల ఊరేగింపు వంటి అద్భుత దృశ్యాలను చూడటానికి ఏటా సుమారు 6 లక్షల మంది భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు, కేంద్ర పర్యాటక శాఖ గుర్తింపు పొందిన ఈ ఉత్సవానికి, ఇప్పుడు రాష్ట్ర పండుగ హోదా రావడం గర్వకారణమని తెలిపారు.రాష్ట్ర పండుగ హోదా కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఈ వారసత్వాన్ని మరింత భద్రంగా అందించేందుకు, ఉత్సవాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

## హస్తకళల్లో విద్యార్థినుల ప్రతిభకు వేదిక

ప్రజాభూమి,
హిందూపురం టౌన్



ముందస్తు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం పట్టణంలోని యస్.ఎస్.పీ.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశా లలో హస్తకళలపై విద్యార్థినులకు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. కళాశాల వాణిజ్య శాస్త్ర, హిందీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో, వినియోగదారుల క్లబ్ సహకారంతో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థినులు తమ సృజనాత్మకతను అద్భుతంగా ప్రదర్శించారు. వివిధ రకాల హస్తకళా వస్తువులను కళాత్మకంగా తయారు చేసి ప్రదర్శించడం ద్వారా విద్యార్థినులు అందరిని ఆకట్టుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనశీలత, స్వయం ఉపాధి దృక్పథం, సంప్రదాయ కళలపై అవగాహనను పెంపొందిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ పోటీలకు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకుల డా.హిమబిందు, ధనలక్ష్మి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎస్ఈ కోఆర్డినేటర్ డా. ఎస్. శ్రీలక్ష్మి, కన్జ్యూమర్ క్లబ్, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు ఎస్. బాలరెడ్డి, హిందీ విభాగపు అధ్యాపకులు నసీమా భాను, సిబ్బంది గోపాల్, నందిని, సంజీవరాయప్ప, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులుతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 9, జనవరి 2026


## ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లకు మోక్షం కలిగిస్తున్నారు.

### నాలుగున్నర కోట్ల రూపాయలు రోడ్డు ప్రారంభించిన శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టైగూడెం

ఏజెన్సీ ప్రాంతంలోని పోలవరం నియోజకవర్గంలో అనేక రోడ్లు గతంలో అవధాన దశలో ఉన్నాయి. వాటిని ఒక్కొక్కటి ఒక కొలిక్కి తీసుకొస్తున్న భాగంగా ఈ రోడ్డుకి నాలుగున్నర కోట్ల రూపాయలతో రోడ్డు పోయించారు.బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం వరకు సుమారు రూ.4 కోట్ల 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రోడ్డును పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల సౌకర్యం కోసమే ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. బుట్టాయిగూడెంఉజంగారెడ్డిగూడెం రహదారి నిర్మాణంతో ప్రజల ప్రయాణ సౌలభ్యం మరింత మెరుగుపడుతుందని, వ్యాపార మరియు వ్యవసాయ రవాణాకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, కరాటం ఉమా, కరాటం రెడ్డిబాబు, జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, గ్రీనర్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, సంబంధిత అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ కోదండ రామస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ఉత్సవాలు





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామం విజయవాడ రోడ్‌లో గల శ్రీ అభయ కోదండ రామస్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. గురువారం ధనుర్మాసంలో భాగంగా 24వ పాశురం సందర్భంగా స్వామివార్లకు సుప్రభాత సేవ, నిత్యార్చన నిర్వహించగా, తిరుప్పావై పాశుర పారాయణం భక్తిపూర్వకంగా సాగింది. ఈ సందర్భంగా గోదామ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు సారె ధరించి గ్రామోత్సవం నిర్వహించి గోదామ్మవారికి పూర్వకంగా సారె సమర్పించారు. గోదా రంగనాథులకు తులసి నామార్చన, మహిళలచే సామూహిక కుంకుమార్చన, ముత్యాల హారతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ అర్చకులు చక్రవర్తి చే నీరాజన మంత్రపుష్ప తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల సందర్భంగా కోదండ రామస్వామి వారు విశేష అలంకరణతో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమాలు, గ్రామోత్సవం, సారె సమర్పణకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై గోదా అమ్మవారి అనుగ్రహంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఏలూరు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు





స్థానిక ఏలూరు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు సమాచారం విస్మయానికి గురి చేసింది. డిఎస్పి ఆధ్వర్యంలో పోలీసులు కోర్టుకు వచ్చిన కోర్టు సిబ్బందిని, అలాగే కేసులపై వచ్చిన వారందరినీ కోర్టు ప్రాంగణం నుంచి బయటికి పంపించేశారు. తదనంతరం పోలీసులు జిల్లా కోర్టులో డాగ్ స్క్వాడ్,బాంబు స్క్వాడ్ లు అణువణువునా తనిఖీలు చేపట్టారు.ఏవిధమైన బాంబు ఉనికి లేకపో వడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇదేవిధంగా ఏపీలోని విశాఖ, అనంతపురం,చిత్తూరు, కోర్టుల కు మెయిల్ ద్వారా సందేశాలు రావడం తనిఖీలు చేయడం జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రటిష్ట భద్రత కల్పించామని డీఎస్పీ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## గోదావరి అమ్మవారికి ముత్యాల హారతులు

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



శోభనగిరి గట్టుపై విరాజిల్లుతున్న శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మనరసింహ స్వామివారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గురువారం 24వ పాశురం సందర్భంగా గోదారంగనాధులకు, పరివార దేవతలకు విశేష పూజలు అర్చనలు నిర్వహించారు. బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవ, స్నపన, నిత్య హోమం, తిరుప్పావై పాశుర పారాయణం, అష్టోత్తర శతనామావళి వంటి శాస్త్రోక్త పూజల అనంతరం గోదామ్మవారికి మహిళలు ముత్యాల హారతులు నిర్వహించి భక్తిరసాన్ని పంచారు. తదుపరి ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, గుడిపూడి అనంతకృష్ణులు నీరాజన సేవ, మంత్రపుష్పం, తీర్థగోష్టి భక్తిశ్రద్ధలతో నిర్వహించి భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దివ్య దర్శనం పొందినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు.

## అశోక్ కుమార్‌ను సన్మానించిన కోవ్వాసు జగదీశ్వరి, విజయ్ నాయక్ దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



అరకు నియోజకవర్గం పెదబయలు మండల ఉప అధ్యక్షులు , లక్ష్మపురం సర్పంచ్ ,టిడిపి యువ నాయకులు అశోక్ కుమార్ గురువారం పోలవరం మండలం చేగుంటపల్లి శాప్ డైరెక్టర్ కార్యా లయంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కోవ్వాసు జగదీశ్వరి ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజ య్ నాయక్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కోవ్వాసు జగదీశ్వరి,విజయ్ నాయక్ దంపతులు అశోక్ కుమార్ కు సాలువా కప్పి సత్కరించారు. అనంతరం పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, క్రీడల గురించి చర్చించారు.

# ఏఐ సర్వంతర యామిగా రూపాంతరం చెందుతుంది

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమ మేధ - ఏఐ సర్వంతర్యామిగా రూపాంతరం చెందిందని, ఆ మేధస్సే మానవుని నిత్య జీవితానికి అవసరమైన అనేక కీలక సాంకేతికపరమైన అడుగులను వేయిస్తూ, బంగారు భవిష్యత్తు దిశగా పయనింపచేస్తోందని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాఠశాలలో ఓఎన్‌జిసి, ఆర్క్ సంస్థల సిఎస్ఆర్ ఫండ్స్‌తో ఏర్పాటుచేసిన ఏఐ ఎనేబుల్డ్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటిలు,ఆర్టీసి విజయవాడ జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం రిబ్బన్ కట్ చేసి కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యార్థుల నుండి పలు సమస్యలు తెలుసుకున్న ఎంపి ఆయా సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం ఎంపి పుట్టా మహేష్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు రోజువారీ జీవితంలో, ముఖ్యంగా విద్యావ్యవస్థలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దాన్ని గుర్తించే తాము ఏఐపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహనను పెంపొందించే లక్ష్యంతోనే అడుగులు వేస్తున్నామన్నారు. కేవలం కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటుచేసి వదిలేయకుండ సుశిక్షకులతో ఆ జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలనే లక్ష్యనికి ఈ



కంప్యూటర్ ల్యాబ్ ప్రతీక అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా లభించేందుకు ఈ జ్ఞానమెంతో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడిన ఎంపి పుట్టా,,, అదేలక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఒకపక్క యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూనే మరోపక్క ప్రజారోగ్యానికి పెద్దపీట వేయనున్నట్లు ఎంపి పుట్టా స్పష్టం చేశారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులకు ఏం కావాలన్నది తెలుసుకుని, ఎలా దాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలనే విషయా న్ని ఎంపి పుట్టా ఎంతో సమర్థవంతంగా చేసుకుంటూ వస్తున్నారని చెప్పారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభించాలంటే విద్యార్థి స్థాయి నుండి సాంకేతికపరమైన జ్ఞానాన్ని మెరుగుపర్చుకోవాలని విద్యార్థులకు ఆమె సూచించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సాంకేతికపరమైన మెళుకువలు నేర్చుకుంటేనే విద్యార్హతలకు మరింత సార్థకత ఏర్పడే పరిస్థితి ప్రస్తుత కాలంలో నెలకొందన్నారు.సిద్ధాంతపరమైన సూత్రాలను బాధ్యతాయుతంగా ఆచరణలో పెట్టడం నైపుణ్యం కలిగిన వ్యక్తికే సాధ్యమన్న ఎమ్మెల్యే చంటి అటువంటి అర్హతలన్నీ కలిగిన ఉన్నత విద్యావంతులు, పారిశ్రామిక వేత్తే ఎంపి కొనియాడారు. ఇదేసమయంలో ఏలూరులో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎంపికు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. కార్యక్రమంలో , ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలకు మరోసారి గర్వకారణం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బి.జ్యోత్స్న తన అసాధారణమైన విద్యా ప్రతిభ, కృషి, నిబద్ధతకు గుర్తింపుగా దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్షిప్పు సాధించి కళాశాల ప్రతిష్టను మరింత పెంచారు.ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యలో ఆర్థిక భరోసా కల్పించి, వారి కలలను సాకారం చేయాలనే లక్ష్యంతో రిలయన్స్ ఫౌండేషన్ అందించే ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రతి విద్యా సంవత్సరానికి రూ.50,000 చొప్పున ఆర్థిక సహాయం అంద





నుంది. వేలాది దరఖాస్తుల మధ్య నుంచి ఎంపిక కావడం విద్యార్థిని బి. జ్యోత్స్న యొక్క నిరంతర కృషికి, పట్టుదలకు, అంకితభావానికి నిదర్శనమని కళాశాల ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డా. నల్లమిల్లి సుగుణ రెడ్డి,అకాడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు,ప్రిన్సిపల్ జి. చంద్రరావు,వైస్ ప్రిన్సిపల్ వి. సుభాష్ విద్యార్థిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ విజయం శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మరింత ప్రేరణగా నిలవడమే కాకుండా, నాణ్యమైన విద్యకు కళాశాల నిలయమనే విషయాన్ని మరోసారి నిరూపించిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## విద్యార్థికి వీల్‌చైర్ అందజేత



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

మోడల్ ప్రాథమిక పాఠశాల, ఈదులగూడెంలో 5 వ తరగతి చదువుతున్న గుంటూరు వంశీ మోటార్ న్యూరో డిసీజ్‌తో బాధపడుతూ తీవ్ర అంగవైకల్యానికి గురికావడంతో పాఠశాలకు హాజరుకాలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. శ్రీదేవి, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ శేషగిరిరావు ద్వారా విద్యార్థి తల్లి సమక్షంలో వంశీకి వీల్‌చైర్‌ను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థికి మెరుగైన పెన్షన్, వైద్య సహాయం అందేలా మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని, ఇలాంటి చర్యలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ప్రారంభించిన...

## ఏపి స్పోర్ట్స్ అధారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

సంక్రాంతి క్రీడా సంబరాలలో భాగంగా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం లో యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొవ్వాసు. జగదీశ్వరి, మాట్లాడుతూ సంక్రాంతి పండగకు యువత జూదాలకు దూరంగా ఉంటూ సాంప్రదాయ క్రీడల వైపు ఆసక్తిని చూపించాలన్నారు. జూదం డబ్బును మనశ్శాంతిని పోగొడితే సాంప్రదాయ ఆటలు శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి అన్నారు. గెలుపోటములకు అతీతంగా ఆటపై దృష్టి సారించి గిరిపే లక్ష్యంగా



కృషి చేయాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎన్నో మంచి అవకాశాలు ఉన్నాయని చేసుకోవాలని ఆమె సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించిన నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, బుట్టాయిగూడెం ఎస్ ఐ దుర్గా మల్లేశ్వర రావు , రాష్ట్ర నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గారావు,టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు యరమల్ల. రాజు, కొవ్వాసు. శివ శంకర శ్రీనివాస్ దొర, డాక్టర్ సురేష్ , వెంకటేశ్వరరావు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏలూరు పాలచర్ల జీలుగుమిల్లి బస్సు పునర్ధరణ



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

గత కొంతకాలం నుండి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న ప్రయాణికులకు ఏలూరు నుండి పాలచర్ల మీదుగా జీలుగుమిల్లి వచ్చే బస్సు రాకపోకలు సాగిస్తుంది.జీలుగుమిల్లి మీదగా చింతలపూడి, ఏలూరు వెళ్లే ప్రయాణికులకు శుభవార్త గత కొన్ని రోజులుగా పి.రాజువరం జీలుగుమిల్లి గ్రామాల మధ్య కల్వర్టుల నిర్మాణం కారణంగా ఏలూరు నుంచి చింతలపూడి మక్కినవారిగూడెం మీదుగా జీలుగుమిల్లి వచ్చే బస్సు పాలచర్ల వద్దనే ఆగిపోతుంది. కల్వర్టుల నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా ఈరోజు నుంచి జీలుగుమిల్లి వరకు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి కావున ప్రయాణం చేసే వాళ్ళు ఎవరైనా సద్వినియోగం చేసుకోగలరు.

## ఊరూరా హారతులతో పోలవరం ఎమ్మెల్యేకు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, కూటమి నాయకులు.

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఉదయం ఆయన నివాసంలో వేద పండితుల ఆశీర్వచనాలతో కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. అనంతరం అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఊరూరా హారతులతో ఎమ్మెల్యేకు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం నుండి ప్రారంభమైన ర్యాలీ రెడ్డి గణపవరం, రామారావుపేట సెంటర్, బుట్టాయిగూడెం, కన్నాపురం మీదుగా కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ వేదిక వరకు కొనసాగింది. ఈ ర్యాలీ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలు హారతులు పట్టి, పూలమాలలు, సాలువాలతో



ఎమ్మెల్యే చిర్రి బాలరాజును ఘనంగా సన్మానించారు. పలు చోట్ల కేక్ కట్ చేసి ఉత్సాహంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

అభిమానుల సందడి, ప్రజల అపూర్వ స్పందనతో కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల అభిమానం, ఆశీస్సులు తనకు మరింత బాధ్య తను పెంచాయని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్సిపి పార్టీ నిర్మాణ సంస్థాగత విస్తృత స్థాయి సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు



మండల కేంద్రమైన కుకునూరులో గురువారం నాడు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ నిర్మాణ సంస్థకుత విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జ్ తెల్లం బాలరాజు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు జిల్లా ఇంచార్జ్ వంక రవీంద్ర ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరు సునీల్ కుమార్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే అధికారం కోసం రాజకీయాలు కాదు ప్రజల కోసం పోరాటం సంక్షమం కోసం సంకల్పం బలహీనల పక్షన నిలిచే ధైర్యమని అన్నారు ఈ పార్టీ సంస్థాగత నిర్మాణం కాగితాలపై ఉన్న మార్గదర్శకాలు కాదని ఇవి ప్రజల్లోకి మన పార్టీని మరింత లోతుగా తీసుకెళ్లే ఆయుధాలని తెలిపారు ఈ సంస్థ గత నిర్మాణం ద్వారా పార్టీని బలోపేతం చేసి ప్రజల నమ్మకాన్ని మరింత గట్టిగా సంపాదిస్తామని వైయస్సార్ ఆశయాలే మన దారి జగన్ నాయకత్వం మన బలం ప్రజలే మన అధికారమని అన్నారు ఈ కార్యక్రమంలో కుకునూర్ సర్పంచ్ రావు మీనా జడ్పిటిసి కుంజ నాగేశ్వరరావు వైస్ ఎంపీపీ గాడిద రామచంద్రం మరియు వివిధ అనుబంధ సంఘాల నియోజకవర్గ మరియు మండల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానంతరం చీరవల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ సీపీ తీర్థం పుచ్చుకున్న చీరవల్లి మాదారం టిడిపి నాయకులను పార్టీలోకి వైసీపీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో వైసిపి కండవాల కప్పి ఆహ్వానించారు

## తెలుగుదేశం పార్టీ గూటికి చేరిన వైసిపి నేతలు



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

పోలవరం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలలోకి వలసలు ఊపందుకుంటున్నాయి. బుట్టాయగూడెం మండలంలోని బుసరాజుపల్లిలో గల పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన పట్ల నమ్మకంతో పలువురు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగు సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ చేరికలలో వైసీపీ నేతలు రావు శ్రీనివాసరావు, ఉటుకూరి రాజారావు, రెడ్డి కుప్పల సీతయ్య, తదితరులు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు ఉపసర్పంచ్ పిచుకుల రాజు, సుంచు సత్యనారాయణ, గోలమూడి శ్రీను, కిలారి ఏసుబాబు గార్లు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్**

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ( ఎన్.ఆర్.ఎస్.ఎం)-2026 కార్యక్రమాల్లో భాగంగా గురువారం రాజమహేంద్రవరం నగరంలోని తిరుమల విద్యా సంస్థలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన 30 మంది వాలంటీర్ల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యత,




పాదచారులు, సైకిల్ దారులు, వాహనదారులు పాటించాల్సిన నియమాలు, ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రత నియమాలను వివరించారు. అలాగే ఆదిత్య డిగ్రీ కళాశాల వాలంటీర్లు రూపొందించిన అవగాహన వీడియోలను ప్రదర్శించారు.



విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా ఇంటరాక్టివ్ క్విజ్ పోటీ నిర్వహించారు. సీక్ సి సురక్ష ఉ టెక్నాలజీ సి పరివార్తన్ అనే సందేశాన్ని వ్యాప్తి చేయడంలో భాగంగా రోడ్డు భద్రతపై ఫ్లాష్ మాబ్ డాన్స్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాల వాలంటీర్లు కార్యక్రమాన్ని సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. సంపత్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి. ఉమా మహేశ్వర రావు, జి. ప్రణీత్ కుమార్, తిరుమల విద్యా సంస్థ ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, ఆదిత్య డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.ఎస్. నాగేశ్వర రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంనకు సంక్రాంతి శోభ

- సంక్రాంతి సంబరాలకు సర్వం సిద్ధం
- పిఠాపురం వేదికగా మూడు రోజులపాటు పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు
- పీఠికాపుర సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- నియోజకవర్గంలో సుమారు రూ.212 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ జిల్లా పిఠాపురం వేదికగా ఈనెల 9 తేది నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుక్రవారం ఉదయం పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం పేరిట నిర్వహించనున్న ముందస్తు సంక్రాంతి సంబరాలను ఆర్ఆర్‌బీహెచ్ఆర్ కళాశాల మైదానంలో ప్రారంభిస్తారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న రూ.186 కోట్ల విలువైన



పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, రూ.26 కోట్లతో పూర్తి చేసిన పలు పనుల ప్రారంభోత్సవాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేయనున్నారు. అనంతరం సంక్రాంతి మహోత్సవంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాళ్లను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిలకిస్తారు. సాయంత్రం పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ముంపు



నకు గురైన ఇందిరానగర్ కాలనీ, రైల్వే స్టేషన్ సమీపంలోని మోహన్‌నగర్‌లను డిప్యూటీ సీఎం సందర్శిస్తారు. శనివారం ఉదయం గొల్లప్రోలు ప్రాంతంలోని ఇళ్ల స్థలాలను పరిశీలించిన అనంతరం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుని శాంతి భద్రతలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాలకు చేరుకుని రూ.10.11 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు.

**సంక్రాంతి మహోత్సవాలు**

పిఠాపురంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు భారీ స్థాయిలో జరగనున్నాయి. మొదటి రోజు సంక్రాంతి పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జానపదగీతాలాపనలు, వీర నాట్యాలు, ఉరుముల నృత్యాలు, తప్పెట గుళ్లు, గరగు నృత్యాలు, లంబాడ నృత్యం, డప్పులు, గిరిజన సంప్రదాయ నృత్యరీతి థింసా, కూచిపూడి, భరతనాట్యం తదితర శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. రెండో రోజు జనవరి 10వ తేదీన కేరళ సంప్రదాయ మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలు ఉంటాయి. చివరి రోజు జనవరి 11న గ్రామీణ జానపదుల పాటలు, సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు ఉన్నాయి.

## ఓ కలెక్టర్ సారు.. మా ముంపు మండలాలకు రాత్రి బస్సు సౌకర్యం కల్పించండి

- రాత్రి ఘాటీలో బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు ఇబ్బంది..
- టిడిపి మాజీ జెడ్పీటిసి కన్యకా పరమేశ్వరి మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు




ప్రజాభూమి ప్రతినిధి - మారేడుమల్లి

మండల టిడిపి కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి కన్యకా పరమేశ్వరి మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు మాట్లాడుతూ ముంపు మండలాలలో రాత్రి సమయంలో మారేడుమిల్లిలో తిరుగుతున్న ఆర్టీసీ బస్సు సౌకర్యాలను గత నెలలో జరిగిన మారేడు మల్లి ఘాటిలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంతో రాత్రి సమయాల్లో బస్సులను నిలుపుదల చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు ఉదయం ఆసుపత్రికి గానీ ఉదయం కార్యాలయానికి గాని ఇతర పనులకు రాజమండ్రి కాకినాడ సుదూర ప్రాంతాలకు వెళ్లడానికి రాత్రి సమయంలో మాత్రమే బస్సు సౌకర్యం అణువుగా ఉంటుందని సాయంత్రానికి అన్ని సమకూర్చుకొని మరలా రాత్రికి ఇంటికి తిరిగి రావచ్చు అనుకునే వారు ఇప్పుడు ఆ బస్సు సౌకర్యం లేకపోవడంతో రెండు రోజులు పడుతుంది కావున ఓ కలెక్టర్ సారు మా ప్రాంతంలో తిరుగుతున్న రాత్రి మారేడు మిల్లి ఘాటీ రూట్లో బస్సులకు అనుమతులు ఇవ్వాలని మేము ముంపు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన వైస్ యం పి పి దొంతు మంగేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక

తెలుగుదేశం సీనియర్ నాయకులు పెనుబల్లి సాయిబాబు తండ్రి కీర్తిశేషులు పెనుబల్లి సుబ్బయ్య మరియు ఎడ్లపల్లి ప్రసాద్ తండ్రి కీర్తిశేషులు ఎడ్లపల్లి సోమయ్య జ్ఞాపకార్థంగా చలంపాలెం గ్రామంలో క్రికెట్ టోర్నమెంటు వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు ప్రారంభించడం జరిగినది. పెనుబల్లి సాయిబాబా ప్రథమ బహుమతి 20016 రూపాయలు అలాగే ఎడ్లపల్లి ప్రసాద్ 12016 రూపాయలు రెండో బహుమతిగా ఇచ్చియున్నారు. మండల



స్థాయిలో జరిగే క్రికెట్ పోటి ప్రారంభానికి తెలుగుదేశం మండల కమిటీ అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య , పిఎసిఎస్ చైర్మన్ మాచినేని రాజేష్ , తెలుగుదేశం సీనియర్ నాయకులు చంద్ర రఘు , క్రీడాకారులు , యువకులు , పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకుంటేనే గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం : డా. శ్రీదేవి



ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక

గర్భిణులకు సంపూర్ణ ఆరోగ్యం అవసరమనీ, అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని గౌరీదేవిపేట ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి శ్రీదేవి అన్నారు. గురువారం గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. ఇందులో భాగంగా మొదటి, రెండు, మూడు కాన్పులకు సంబంధించి గర్భిణులకు అవగాహన కల్పించారు. ఎత్తు, బరువు, రక్త శాతం, బీపీ, షుగర్ ఇతరత్ర పరీక్షలు నిర్వహించారు. రక్తం ఎక్కువగా ఉన్న వారికి సుక్రోజిన్ సెలైన్ ఎక్కించారు. అనంతరం శ్రీదేవి గర్భిణులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి దేవి నాగ్, గర్భిణులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమతుల ఆహారం పాటిస్తే మంచి ఆరోగ్యం లభిస్తుంది : పోషకాహార నిపుణులు పి.పార్థసారథి

ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ



ప్రతి మనిషి రోజు తీసుకునే ఆహారంలో ఎల్లప్పుడూ సమతుల్యత పాటిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చని పోషకాహార నిపుణులు పి. పార్థసారథి పేర్కొన్నారు . రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన గురువారం మాట్లాడారు. మనం తీసుకునే ఆహారంలో సమతుల్యత దెబ్బతింటే మధుమేహం, అధిక రక్తపోటు, స్థూలకాయం వంటి దీర్ఘకాలిక రోగాలకు బలవుతామని అన్నారు. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్లు, పీచు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు, కొవ్వు పదార్థాలు ,పిండి పదార్థాలు అవసరమన్నారు. దీనికి గాను ముడి బియ్యం, రాగులు ,సజ్జలు, పాలు ,చేపలు, ఆకుకూరలు, పండ్లు, తృణ ధాన్యాలు ,మాంసాహారం, పప్పు ధాన్యాలు వంటివి తీసుకుంటూ క్రమబద్ధంగా వ్యాయామం చేయాలని పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో వైద్య ఆరోగ్య సేవల పెంపుదలకు కృషి

- రూ.1.80 కోట్లతో ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన
- ఆలమూరు మండలంలో పలు ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

ఆలమూరు - కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వైసీపీ హయాంలో అభివృద్ధి లేమితో ప్రజలు అనేక ఇక్కట్లు ఎదుర్కొనే వారని, కూటమి అధికారంలోకి వచ్చాక రహదారులు, డ్రైనేజీలు మొదలైన సదుపాయాలు కల్పన వేగంగా జరుగుతుందన్నారు. తాజాగా గ్రామాల్లో వైద్యారోగ్య సేవలు మెరుగుదలకు, అందరికీ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారు తెలియజేశారు. గురువారం ఆలమూరు మండలంలో నర్సిపూడి, పెనికేరు, కలవచర్ల, పినపళ్ళ, చింతలూరు గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.36లక్షలతో ఒక్కొక్క ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించనున్నట్లు, మొత్తం రూ.1.80 కోట్లతో ఐదు ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తి చేయనునట్లుగా అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడి కత్తులు తయారుదారుని అదుపులోకి తీసుకోని 112 కత్తులు స్వాధీనం

- జూద క్రీడలు ఆడితే కఠిన చర్యలు తప్పవు : ప్రత్తిపాడు సి ఐ బి. సూర్య అప్పారావు
- బైండవర్ కేసు నమోదు

ప్రజాభూమి ప్రతినిధి - ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలేశ్వరం గ్రామానికి చెందిన కోడి కత్తులను తయారు చేస్తున్న సంమింగి రాంబాబు అనే ఆసా మిని అదుపులో తీసుకొని 112 కోళ్లకు కట్టే కత్తులను స్వాధీనం చేసుకున్నారు . అదుపులో తీసు న్న రాంబాబుని ఏలేశ్వరం మండల తహసిల్దార్ వద్ద సత్ప్రవర్తన కొరకు బౌండ్ఓవర్ చేయడం జరిగింది. ప్రతిపాడు సర్కిల్ పరిధిలో ఎవరైనా జూద క్రీడలు ఆడితే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని మరియు అటువంటి సమాచారం ను 112 నంబర్ కు లేదా లేదా ఎస్ ఐ ఏలేశ్వరం 9440904835, సి ఐ ప్రతిపాడు 9440796530 కు తెలియచేయాలని కోరడమైనది.

## ఉప్పలగుప్తంలో పోలీసుల హెచ్చరికలు




ప్రజాభూమి ప్రతినిధి - ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు గుండాటలు పేకాటలు వంటి జూదాలను నిషేధిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం పోలీసులు హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కోడిపందాలు నిర్వహించే బరుల వద్ద అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాల్లోనూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ,సిహెచ్. రాజేష్ హెచ్చరించారు. జూదాలకు,అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండి కేవలం సంప్రదాయ బద్ధమైన క్రీడలతో సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని ఉపేక్షంచమని ఎస్ఐ రాజేష్ హెచ్చరించారు ,

# ఇంటర్మీడియట్ బోర్డు పబ్లిక్ పరీక్షల నిర్వహణ సజావుగా, నిస్పాక్షకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి**

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఇంటర్మీడియట్ బోర్డు పబ్లిక్ పరీక్షల నిర్వహణ సజావుగా, నిష్పాక్షకంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు గైకొనాలని జాయింట్ కలెక్టర్ నిశాంతి వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై కమిటీ సభ్యులకు సమీక్షంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యాత్మక కేంద్రాలపై నిఘా, ప్రాక్టికల్ పరీక్షలు కఠినతరం చేయాలని ఇంటర్మీడియెట్ బోర్డు ఆదేశించిందన్నారు ఇంటర్మీ డియట్ ప్రాక్టికల్, పబ్లిక్ పరీక్షల నిర్వహణకై అన్ని ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల్లో సీసీ_మెరాలను తప్పని సరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు సీసీ_మెరాల ను చేసి నేరుగా బోర్డు కార్యాలయానికి అనుసంధానం చేయాలని, దీనివల్ల పరీక్షల నిర్వహణ లో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి, వాటిని రాష్ట్ర కార్యా లయం నుంచే నిరంతరం పర్యవేక్షంచనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల పబ్లిక్ పరీక్షలు, ఇంటర్ విద్యలో చేపడు తున్న కార్యక్రమాలను వివరిం చారు. ఈ మార్పులపై పరీక్ష కేంద్రాల సిబ్బంది, అధికా రులు సంపూర్ణ అవ గాహనతో బాధ్యతాయుతం గా విధులు నిర్వర్తించాలని సూచించారు. సీసీ_మెరాల నిఘా నేపథ్యంలో ఎలాంటి అక్రమాలకు ఆస్కారం ఉండదన్నారు.సీసీ_మెరా సౌకర్యాలు అవసరమైన చోట ఏర్పాటు చేయడంపై సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలన్నారు. మాల్‌ప్రాక్టీస్ నివారణకు జిల్లాస్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, కంట్రోల్ రూమ్ వ్యవస్థను మరింత బలోపే తం చేయాలన్నారు. బోర్డు గుర్తించిన సెన్సిటివ్ సెంటర్ల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా మైక్రో లెవెల్ ప్లాన్ సిద్ధం చేయాలి హాల్ టికెట్ల తనిఖీ, బయోమెట్రిక్/ఫోటో వెరిఫికేషన్, పరీక్ష కేంద్రానికి మొబైల్ ఫోన్లు, గెజెట్స్ పూర్తిగా నిషేధం, ప్రశ్నాప త్రాల భద్రత, సీల్డ్ ప్యాకెట్ల ఓపెనింగ్ ప్రక్రియ అంతా హ్యాండ్‌బుక్‌లోని మార్గదర్శకాలకు అనుగుణంగా మాత్రమే జరుగాలని కేంద్ర సూపరింటెండెంట్లు, ఇన్విజి లేటర్లకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు. ప్రతి పరీక్ష



అవసరమైన ఇన్విజిలేటర్లు, టెక్నికల్ సిబ్బంది, పోలీస్ బందో బస్తు, ఆరోగ్య సిబ్బంది ముందుగానే డ్యూటీ చార్ట్ ప్రకారం కేటాయించి, వారికి ముందస్తు ఓరియెంటేషన్, బ్రీఫింగ్ నిర్వహించాలన్నారు. బోర్డు మార్గదర్శకాల ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ విజయవంతంగా, ఏ ఒక్క విద్యార్థికి ఇబ్బంది కలగకుండా, ఏఒక్క సెంటర్ లో కూడా మాల్‌ప్రాక్టీస్ సంఘటనలు లేకుండా నడపడం మన జిల్లా పరిపాలన, విద్యా శాఖ, పోలీసులు, ట్రాన్స్‌పోర్ట్, హెల్త్ తదితర శాఖల సమిష్టి బాధ్యత. అందరూ సమన్వయంతో కృషి చేసి జిల్లా ఆదర్శంగా నిలిచేలా ఈ పరీక్షలను నిర్వహించాలన్నారు. జిల్లా ఇంటర్మీ డియట్ అధికారి కే చంద్రశేఖర్ ప్రసంగిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు మూడుదశలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లావ్యా ప్తంగా 25, 907 మంది మొదటి రెండో సంవత్సర విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. క్వాలి ఫైయింగ్ పరీక్షలు ఈనెల 21, 23 తేదీలలో మొదటి సంవ త్సర విద్యార్థులు వ్రాయాల్సి ఉందన్నారు ఈ పరీక్షలకు 13,131 మంది హాజరు అవు తారన్నారు రెండో దశలో ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 27 నుండి ఫిబ్రవరి 10 వ తేదీ వరకు ఒకేషనల్ విద్యార్థుల ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయ న్నారు. ఉదయం 9 గంటల నుండి 12:00 వరకు మ ధ్యాహ్నం రెండు నుండి ఐదు వరకు రెండు సంవ త్సరాలు విద్యార్థులకు జరుగుతాయన్నారు. ఫైనల్ రాత పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు నిర్వహి స్తారన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 40 పరీక్ష కేంద్రాలలో నిర్వహించడం నున్నట్లు తెలిపారు. జనర ల్ ప్రాక్టికల్స్ 51 పరీక్ష కేంద్రాలు ఒకేషనల్ పరీక్ష 35 కేంద్రాలలో నిర్వహిస్తారన్నారు ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుం దని సీసీటీవీ_మెరా పర్యవేక్ష ణలో పరీక్షలు నిర్వహిస్తా రని తెలిపారు సురక్షత త్రాగునీరు నిరంత రాయంగా విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో పబ్లిక్ పరీక్షల నియంత్రణ అధికారి హనుమంత రావు, డిఎంహెచ్వో దుర్గారావు దొర పోలీస్ ట్రాన్స్కో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కాకతీయ విద్యానికేతన్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు









ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల ముగ్గులతో, రక రకాల పూలతో, గొబ్బెమ్మలు, భోగి మంటలు పాల పొంగులతో అందంగా అలంకరించారు.

విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అందంగా మెరిసిపోయారు.. చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోశారు. విద్యార్థులకు రంగవల్లుల పోటీ నిర్వహించారు. సంక్రాంతి విశిష్టతను పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి నిర్మలా దేవి విద్యార్థులందరికీ చక్కగా వివరించారు. రంగవల్లుల మధ్య విద్యార్థుల నృత్యాలు హరిదాసు వేషధారణ అందరిని ఆకర్షింప చేశాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి నిర్మలాదేవి, డైరెక్టర్లు సూర్య ప్రకాష్.రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# అట్టహాసంగా కొలువుతీరిన మార్కెట్ యార్డ్ పాలకవర్గం



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ముందు మార్కెట్ యార్డ్ చైర్మన్ కార్యాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మనారాయణ, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, పాలకవర్గ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లాపల్లవి, వైస్ చైర్మన్ అర్షదుల్లా, ఇతర పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక మాట్లాడుతూ పాలకవర్గానికి దిశానిర్దేశం చేస్తూ, రైతుల సంక్షమం కేంద్రంగా పనిచేసే విధంగా మంచి పాలన అందించాలని సూచించారు. అనంతపురం మార్కెట్ యార్డ్ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందని, రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని, మార్కెట్ యార్డ్‌ను ఆధునిక వసతులతో అభివృద్ధి చేయాలని, రైతుల హితమే లక్ష్యంగా పాలకవర్గం కృషి చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలకవర్గానికి కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా మార్కెట్ యార్డ్‌కు చేరుకున్న అనంతరం, రంగరంగ వైభవంగా చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టీసి వరుణ్, స్థానిక కార్యకర్తలు, కూటమి పార్టీ నాయకులు, మంజునాథ, వెంకటేశ్వర రెడ్డి, రవికుమార్, బందుకు రాజా, తదితరులు పాల్గొన్నారు.



## పదిలో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యం : ఎస్టియు



ప్రజాభూమి ,ఎన్ పి కుంట

పది పబ్లిక్ పరీక్షలలో పిల్లలు మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా ఎస్ టి యు రూపొందించిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ను నంబులపూలకుంట, గాండ్లపెంట, తలుపుల, తనకల్లు మండలాల ఉన్నత పాఠశాలల్లో ఎస్ టి యు ఆధ్వర్యంలో పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ జవహర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువులో ముందు ఉండాలన్న సంకల్పంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బ్లూ ప్రింట్ ఆధారంగా రూపొందించిన ఎస్టియు స్టడీ మెటీరియల్ నిపుణుల మన్ననలను పొందుతున్నదని తెలిపారు. 100కు 100% మార్కుల సాధనే లక్ష్యంగా రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు మంచి ఉపయోగకరమైనదని తెలిపారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతమ్మ, స్వర్ణలతారెడ్డి, నజీమున్నీసా బేగం, దామోదర్ నాయుడు మాట్లాడుతూ ఎస్టీయు రూపొందించిన స్టడీ మెటీరియల్ పిల్లలకు ఉపయుక్తంగా ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని పది పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, ఆంజనేయులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధనుంజయ రెడ్డి ,రమేష్ కుమార్, చిన్నోడు, స్రవంతి, నాగరాజు నాయక్, అయూబ్, రఘునాథరెడ్డి, చాంద్ భాషా, లక్ష్మ తులసి ప్రసన్న, శ్రీలక్ష్మ, ప్రసన్న, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## మీకు సీమ పౌరుషం వుంటే చంద్రబాబు ను నిలదీయండి కూటమి నేతలపై కేతిరెడ్డి ఫైర్



ప్రజా భూమి, ధర్మవరం

రాయలసీమకు ఏదైనా చేశారు అంటే అది ఒక వైయస్సార్ ఫ్యామిలీ మాత్రమేనని అని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం కేతిరెడ్డి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నేను మాట్లాడిన మాటకు కట్టుబడి వున్నా అని, మాకు రాయలసీమ పౌరుసం వుంది, మీకు పౌరుషం వుంటే ఇక్కడ నుండి వెళ్లిన నిధులు తిరిగి తీసుకొని రాండి మనీ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. ప్రభాకర్ రెడ్డి నిన్నే అడుగుతున్న నీకు చేతనైతే అనంతపురం నుండి పోయిన ఎయిమ్స్ ను, కర్నూల్ నుండి హైకోర్టును వెనక్కు తీసుకురండి అని సవాల్ విసిరారు. కడప లో స్టీల్ ప్లాంట్ ను కట్టించండి. నేను కాదు చెప్పింది, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో మాట్లాడిన మాటలు, చంద్రబాబు తో నాలుగు గోడల మధ్య మాట్లాడి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆపినాను అని ఆపడం తప్పు కాదా? రాయలసీమ కు మీరు చేసింది అన్యాయం కాదా అని కేతిరెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబుతో మాట్లాడు ఎందుకు ఇలా చేసావు అని, లేదంటే మీరు రాయలసీమ ద్రోహులుగా మిగిలిపోతారు అని తెలిపారు. ఇలాంటి విషయంలో మాట్లాడంది, ఏ విషయంలో మాట్లాడుతారు. గెలుపు ఓటములు మామూలే, ఎవరెలా గెలిచినారాన్నది అందరికి తెలుసునన్నారు. మన ప్రాంతానికి వచ్చిన వాటిని తిరిగి ఎలా వెళ్తాయ్ అని మండిపడ్డారు. నేను జిల్లేడు బండ ప్రాజెక్ట్ మా జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి రూ.7 వందల 50 కోట్లు తీసుకోచ్చా, ఇప్పుడు వచ్చిన వారు ఎదో చేస్తామని అలాగే ఉంచారు ఎందుకు? అని నిలదీశారు. మేము తెచ్చిన వాటిని చేయలేరు.రాయలసీమ కు అన్యాయం జరుగింది అని ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

## ఘనంగా స్టీఫెన్ హాకింగ్ జయంతి వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్


హిందూపురం పట్టణంలో భవిత కేంద్రంలో కరాటే మాస్టర్ రామచంద్ర ఆధ్వర్యంలో గురువారం స్టీఫెన్ హాకింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజ్ఞాన శాస్త్రానికి వన్నె తెచ్చినటువంటి వ్యక్తి స్టీఫెన్ హాకింగ్ అని, ఆయన మోటార్ న్యూరో సంబంధించిన లోపంతో బాధపడుతున్న ఎంతో గొప్ప స్థాయికి చేరుకున్నారని, స్టీఫెన్ హాకింగ్ యొక్క జీవిత చరిత్రను పిల్లలకు ఆదర్శమని తెలిపారు. దివ్యాంగులను చూసుకోవడం తల్లిదండ్రుల యొక్క మొదటి బాధ్యత అని, వారి అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం స్టీఫెన్ హాకింగ్ ఫోటోకి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించి, భవితా సెంటర్లోని దివ్యాంగ చిన్నారులకు విద్యాకు సంబంధించిన అన్ని రకాల వస్తువులు పిల్లలకు అందజేయడం అందచేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాబాయి దేశ్ ముఖ్ పాఠశాల హెచ్.ఎం. సూర్యనారాయణ, ఐఆర్పీలు లలిత, నందిని, పిటిఐ రఘు, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

### -15 మందికి సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైద్య చికిత్సల రీత్యా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, వీరయ్య, బాలాజీ, పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద 15 మంది బాధితులకు రూ.57.80 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బాలకృష్ణ బాధ్యత ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. మంజూరైన నిధులను బాధితులు వైద్య చికిత్సల కోసం వెచ్చించి మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, రూరల్ మండల్ అధ్యక్షులు రాము, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణరెడ్డి, రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్, యాదవ్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ కుమార్, లీగల్ సెల్ శివశంకర్, ఆదినారాయణ, సర్పంచ్ మంజు, ఐటీడీపీ రామాంజినేయులు, ముబారక్ పాల్గొన్నారు.



## బాంబుల కోసం జిల్లా కోర్టులో తనిఖీలు !

### - కోర్టు ఆవరణలో అణువు అణువు గాలింపు



( అనంతపురం, ప్రజాభూమి బ్యూరో )

బాంబు బెదిరింపు వచ్చిన నేపథ్యంలో అనంతపురం జిల్లా కోర్టు భవనాన్ని, ఆవరణను పోలీసులు అణువు అణువు గాలింపు చేపట్టారు. ఏపీలోని చిత్తూరు, అనంతపురం, ఏలూరు జిల్లా కోర్టుల్లో బాబులు పెట్టినట్లు పోలీసు శాఖకు మెయిల్ పెట్టి ఆగంతకులు బెదిరించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జిల్లా కోర్టులో పోలీసుల హడావుడి చేశారు. అనంతపురం డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టూ టౌన్ సీఐ శ్రీకాంత్, క్లూస్ టీం, బాంబు స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేశారు. కోర్టు భవనంలో, కోర్టు ఆవరణలో ఉన్న లాయర్లను, కోర్టు పని మీద వచ్చిన వారిని బయటకు పంపించి ఈ తనిఖీలు చేశారు. దీంతో ఏమి జరుగుతుందో అన్న ఆందోళన అందరిలో ఉత్కంఠ రేపింది.

## అహుడపై అధికారులతో ఇంఛార్జి జిల్లా కలెక్టర్, వైస్ చైర్మన్ సమీక్ష




ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అహుడపై సంబంధిత అధికారులతో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ , అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్- వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ లను నిర్దేశిత సమయం పెట్టుకుని వేగవంతం చేయాలని ఆదేశించారు. పెనుగొండ, మడకశిర ఎంఐజి, కొనుతూరు లేఅవుట్ల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు అహుడా కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి అర్జీదారుల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. అర్జీల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, డీఈ రేవంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజనీర్ దుష్యంత్, జీపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పలపాడులో భూహక్కులకు భరోసా

### రైతుల భవిష్యత్తుకు పునాది వేసిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు గ్రామంలో గురువారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రభుత్వ రాజముద్రతో ముద్రితమైన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల భూములపై హక్కులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పమని పేర్కొన్నారు. భూ రికార్డుల డిజిటలీకరణతో వ్యవసాయ భూములకు స్పష్టత ఏర్పడిందని, పారదర్శక వ్యవస్థ వల్ల రైతులు ఇకపై ఎలాంటి అనిశ్చితులకు లోనవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. భూములకు సంబంధించిన వివాదాలు తగ్గి, హక్కుల పరిరక్షణ మరింత బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు. నూతన పట్టాదారు రైతు పాసుపుస్తకాల ద్వారా రైతులకు ప్రభుత్వ సంక్షమ పథకాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వివరించారు. బ్యాంకు రుణాలు, పంట బీమా, సబ్సిడీలు వంటి ఆర్థిక సేవలు వేగంగా పొందే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. రైతుల ఆర్థిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యలు చేపడుతోందని తెలిపారు. భూ పరిపాలనను ప్రజలకు మరింత స్నేహపూర్వకంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని కలెక్టర్ అన్నారు. రైతులకు సంబంధించిన సేవలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి గడప వద్దకే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. భూ రికార్డుల్లో ఏవైనా లోపాలు లేదా సందేహాలు ఉంటే వెంటనే రెవెన్యూ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, ముదిగుబ్బ తహసిల్దార్ నారాయణస్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఇతర రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పరీక్షలు అంటే భయపడకండి.. ధైర్యం తో రాయాలి.. బి.ఇ.డి కళాశాల లెక్చరర్ టి. జె. నాగలక్ష్మ



ప్రజా భూమి, ధర్మవరం

విద్యార్థినిలు చదువే ధ్యేయంగా పరీక్షల పై ఒత్తిడి పెంచుకోకూడదని, అవగాహనతో చదివి విజయం సాధించవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు వరంగల్ బి ఇ డి కళాశాల లెక్చరర్ శ్రీ మతి టి. జే. నాగలక్ష్మ పేర్కొన్నారు. గురువారం ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులను ఉద్దేశించి నాగలక్ష్మ మాట్లాడారు. పరీక్షలు అంటే మక్కువతో రాయాలి. అందుకు ఇష్టపడి చదవాలి ఏకాగ్రత ఇందుకు ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు చరణవానికి దూరంగా ఉండాలని, వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని అందుకు ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. పిల్లలు ప్రణాళికాబద్ధంగా ఎలా చదవాలి. సమయం విలువ గురించి ఆమె విద్యార్థినిలకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి, కళాశాల కమిటీ సభ్యులు బండి వేణుగోపాల్, ప్రభాకర్, మల్లికార్జున, పెద్దన్న, సునీత తదితరులు, అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ఘనంగా టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ జన్మదిన వేడుకలు




ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని సి వెంక టాపురం గ్రామంలో లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ అభిలాష్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీ, టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్, ఎస్సీ కమిషన్ సభ్యురాలు రామాంజినమ్మ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి కన్వీనర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందన్నారు. అందులో భాగంగా ఇప్పటికే పలువురు సీనియర్ నాయకులకు పార్టీ పదవులలో అధిష్టానం నియమించితన్నారు. కన్వీనర్ అభిలాష్ జన్మదిన వేడుకల్లో పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కన్వీనర్ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారుతి ప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్, జయ కృష్ణారెడ్డి, నాగరాజు, శివశంకర్, మాలక్క బిజెపి మండలాధ్యక్షులు నరసింహమూర్తి లతో పాటు పలువురు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బాలయ్య ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం.**

మండల పరిధిలోని సి వెంకటాపురం గ్రామంలో బుధవారం బాలయ్య ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రారంభించారు.

## శివాలయ పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

చిలమత్తూరు మండలం శెట్టిపల్లిలో వెలసిన వీరభద్ర స్వామి శివాలయం పునర్నిర్మాణానికి హిందూపురం మాజీ వైసిపి సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి తన కోల్డ్ స్టోరేజ్ లో గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులకు రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శివాలయ పునర్నిర్మాణానికి కొండూరు వేణుగోపాల్ రెడ్డి చేసిన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. దైవ సేవే పరమ సేవ అనే భావనతో ముందుకొచ్చిన ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ దేవాలయాల అభివృద్ధికి నాయకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు శెట్టిపల్లి జగన్ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు జయశంకర్ రెడ్డి, నంజి రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరభద్రాలయ హుండీ లెక్కింపు

### ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కె.రమానందన్



ప్రజాభూమి,లేపాక్షి

ప్రపంచ పర్యాటక చిత్రపటంలో పేరొందిన లేపాక్ష వీరభద్రాలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి హుండీ లెక్కింపు ప్రారంభం అవుతుంది అన్నారు. హుండీ లెక్కింపుకు గ్రామ పెద్దలు హాజరు కావాలని సూచించారు. తాను ఆలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆలయం హుండీ ఆదాయం పెరిగిందన్నారు. భక్తులకు పలు సౌకర్యాలను కలగజేశామన్నారు. శివరాత్రి, దసరా ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహించడం జరిగిందని చైర్మన్ రమానందన్ తెలిపారు.

# మీసం తిప్పి చెబుతున్నా.. ఖబర్దార్ జాగ్రత్తగా మాట్లాడండి

## -టిడిపి వారుఎన్ని ప్రలోభాలు పెట్టిన వైయస్ జగన్, అవినాష్ రెడ్డి వెంటే ఉంటాం : వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

కుట్రలు,కుతంత్రాలతో నిత్యం మాపై అసత్య ఆరోపణలు చేస్తూ రాక్షసానందం పొందుతున్న టిడిపి నాయకులారా మీరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, వైయస్ జగన్, అవినాష్ రెడ్డి వెంటే ఉంటాం అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్పలు అన్నారు. గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ టిడిపి నాయకులను తాము వ్యక్తిగత విమర్శలు చేశామని తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడారని తాము మాట్లాడిన వీడియోలు చూడాలని, తాము అభివృద్ధిపై తప్ప వ్యక్తిగతంగా మాట్లాడలేదని, తాము అభివృద్ధిపై మాట్లాడితే మీరు వ్యక్తిగతంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని వ్యక్తిగత విమర్శలు చేయడం టిడిపి నాయకులు మానుకోవాలి అన్నారు. టిడిపి నాయకులు కొన్ని వర్గాల వారిని టార్గెట్ చేసి మాట్లాడడం పద్ధతి కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అంటే మీకు ఎందుకంత చులకన అన్నారు. తెలుగుదేశం నాయకులు వైకాపా నాయ కులు మీద కేసులు నమోదు చేశారని ఆ కేసులో 13 మంది బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలను నాయకులే ఉన్నారన్నారు. మరో కేసులో బీసీలు ఎస్సీలు ఎస్టీలు ఉన్నారన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం నాయకులు బీసీ ఎస్టీ, ఎస్సీ నాయకు లను టార్గెట్ చేశారని వారు ఆరోపించారు. టిడిపి నాయకులు ఒకరు నన్ను కులం పేరు పెట్టి గతంలో దూషించడం జరిగిందన్నారు. నేను నీతి నిజాయి తీగా బ్రతుకుతున్నానని ఇంతవరకు ఎక్కడ గాని ఒక్క రూపాయి కూడా తగలలేదన్నారు. ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించుకున్నది అందరికీ తెలుసు అన్నారు. నేను ఎక్కడైనా గానీ ఒక సెంటు భూమిని ఆక్రమించుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు. నాపైన దాడి జరిగినట్టు ఒక వ్యక్తి అన్నారని, నా పైన దాడి జరిగినట్లు నువ్వు ఒక అబ్బకు పుట్టింటే ఆ వ్యక్తితో నిరూపించాలన్నారు. ఇదే టిడిపి నాయకుడు పుష్ప నాథ్ రెడ్డి మా బంధువుల దగ్గర మీకు కోటి రూపాయలు ఇప్పిస్తాం టిడిపి పార్టీలోకి రమ్మని బలవంతం చేయడం జరిగిందన్నారు. కానీ నేను వైకాపా పార్టీని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిని, వదిలిపెట్టి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. కుట్ర రాజకీయాలు, కుతంత్ర రాజకీయాలు మా ఇంటా వంటా లేవన్నారు. నేను నీతి,నిజాయితీగా పనిచేస్తానని అలాగే ఉంటాను అన్నారు. మీరు డీఅంటే మేము కూడా ఢీ అనేదానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మా విషయాలు కడుగుతామంటే మీ విషయాలు డెటాల్ వేసి కడిగే దానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. లేనిపోని విమర్శలు మానేసి అభివృద్ధిపై దృష్టి సారించే విధంగా మీ నాయకులకు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు.

**నాపై నీలి చిత్రాల కేసు ఉందని నిరూపిస్తే దేనికైనా సిద్ధం**
**తెలుగుదేశం నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలి**

తెలుగుదేశం నాయకులు తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నీలి చిత్రాల క్యాసెట్లు అమ్ముతున్నారని, తనపై కేసు పెట్టినట్లు గాని, తాను జైలుకు పోయినట్లు గాని, తనపై కేసు ఉన్నట్లు గాని ,నిరూపిస్తే పూల అంగళ్ల సర్కిల్ లో తెలుగుదేశం నాయకులకు క్షమాపణలు చెప్పి వైయస్సార్ పార్టీకి రాజీనామా చేస్తానని ఆయన అన్నారు.గతంలో పులివెందులలో నీలి చిత్రాల క్యాసెట్లో విక్రయిస్తున్నారని షాపుల వారి అందరినీ పిలిపించి విచారణ చేపట్టారని, విచారిం చిన ఏఎస్పి రంగారెడ్డి తాను తప్పులేదని, తన షాపులో నీలి చిత్రాలు లేవని లేవని అప్పుడే వదిలేయడం జరిగిందన్నారు. అలా కేసులు ఏమైనా ఉన్నట్టు నిరూపిస్తే పూలంగళ్ల వద్దకు వచ్చి మీకు క్షమాపణలు చెప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తా అన్నారు. మీరు నిరూపించ లేకపోతే పార్టీకి రాజీనామా చేసి నాకు క్షమాపణ చెప్పాలన్నారు. నగిరిగుట్టలో గతంలో వాటర్ ప్లాంట్ దగ్గర ఘర్షణ చేయించాను అన్న మాట అవాస్తవమన్నారు. నాకు ఎటువంటి సంబంధం లేదు. రాత్రి 8:30 గంటల ప్రాంతంలో గుట్ట మీద వాటర్ ప్లాంట్ వద్ద నూరు 150 మంది జనాలతో రంగులు వేస్తున్నారు అన్న విషయం నా దృష్టికి రావడంతో తాను అక్కడికి వెళ్లి ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగకుండా ఆపడం జరిగిందని, ఘర్షణ ఆపడం తప్ప అని ఆయన ప్రశ్నించారు. లేనిపోని ఆ బండాలు వేయడం టిడిపి నాయకులు మానుకో వాలన్నారు. రాజికియ పబ్బం గడిపేందుకు తమపై ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తి లేదని దేనికైనా సిద్ధమే అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, కనక తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# వరప్రసాద్ నోరు అదుపులో పెట్టుకో నీ బండారం బట్టబయలు చేస్తాం - మేము మీసం దువ్వి సవాల్ విసురుతున్నాం

## వైసిపి నాయకుల సవాలుకు ప్రతి సవాలు విసిరినటిడిపి నాయకులు




ప్రజాభూమి,పులివెందుల

మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, నీకు ఒక్కనికే కాదు మీసాలు ఉండేది మేం కూడా మీసాలు దువ్వి సవాల్ చేస్తున్నామని హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, మార్కెట్ యార్డు చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, నల్లగారి భాస్కర్ రెడ్డి, సా రెడ్డి గంగాధర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి లు అన్నారు. గురువారం వారు టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేమైతే ఒక అబ్బకే పుట్టామని, వరప్రసాద్ నీ చరిత్ర అంతా మీ ఏరియా ప్రజలను అడిగితే చెప్తారని ఒక అబ్బకు పుట్టావో లేదో నీకే తెలుస్తుంది అన్నారు. మొన్న బ్యానర్లు చించిన కేసులో నిన్ను పోలీసులు అరెస్టు చేస్తే మీ మామ, మీ సతీమణి, మీ బామ్మర్ది మా సలహాదారుడు ఇంటి దగ్గరికి వెళ్లిన మాట వాస్తవం కాదా అన్నారు. మీ అన్న రమణ ఇంటి వద్ద లింగాల మండలం నాయకులు నిన్ను ఒక ఉద్యోగస్తురాలు తో ఉంటే వచ్చి కొట్టినది వాస్తవం కాదా అన్నారు. ఇవన్నీ అవాస్తవాలని నిరూపించు కోవాలంటే రేపు 11 గంటలకు బ్రాహ్మణపల్లి రోడ్డు లోని సుంకులమ్మ గుడి వద్దకు వస్తానని, నీకు దమ్ము ధైర్యం ఉంటే వస్తావా అని మీసం తిప్పి పిలుస్తున్నామన్నారు. కులాలను అడ్డం పెట్టుకొని మాట్లాడడం పద్ధతి కాదన్నారు. నేను ఒక బీసీ నాయకుని కాదా నీకు కనిపించలేదా అన్నారు. మీరు ప్రమాణం చేసేందుకు పిలిచారు కదా నేను ఎక్కడికైనా వచ్చేదానికి సిద్ధంగా ఉన్న అన్నారు. మితిమీరి మాట్లాడే మాటలు మానుకోవాలి అన్నా రు. వైకాపా అని నువ్వు డబ్బాలు కొట్టుకుంటే కుదరదని నీ చరిత్ర అంతా మీ పార్టీ నాయకులకు, పులివెందుల ప్రజలకు అంతా తెలుసు అన్నారు. అదే చిన్నప్ప గౌరవంగా అన్ని ఒప్పుకున్నారన్నారు. చిన్నప్ప నైనా చూసి నేర్చుకోవాలన్నారు మీసాలు తిప్పితే మాక్కూడా రోషాలు వస్తాయి ఇక పద్ధతిగా ఉండదన్నారు. పులివెందుల పాత బస్టాండు ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేదని దాని పగల గొట్టి కొత్త బస్టాండ్ కట్టడం అది నాణ్యత ప్రమాణాల లోపంతో చిన్న వర్షానికే వర్షపు నీటి లీకేజీ వలన ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మీరు కమిషన్ల కోసం కక్కుర్తి పడడంతోనే ఇంకా పనులు పెండింగ్లో నిలబడిపోయాయి అన్నారు. మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిగా ఉంటుందన్నారు.

# షిరిడి సాయిబాబా ఆలయంలో ధనుర్మాస పూజలు

## ప్రత్యేక అలంకారంలో సాయినాథుడు -భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించండి-ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందులలో పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ధనుర్మాసని పురస్కరించుకొని గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్ర మాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ధనుర్మాసంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి**

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారా లు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సాకే రామంజనమ్మ - షేక్ ఖాజాబీ కుటుంబాలను

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శ





ప్రజాభూమి ,వేముల

మండలంలోని ఇటీవల స్వర్గస్థులు అయిన వేముల సర్పంచ్ సాకే రామాంజనమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి , అనంతరం కుటుంబ సభ్యులు సర్పంచ్ భర్త గంగులయ్య (నాగప్ప) ,కుమారుడు చంటి కి ధైర్యం ఓదార్చడం జరిగింది ,పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుంది చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు- ఇటీవల , మృతి చెందిన, కాజా వినివాసమునకు , వెళ్లారు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వచ్చి ,ఖాజాబీ కుమారుడు వైఎస్ఆర్సిపి , యువ నాయకులు ముస్లిం వల్లిని పరామర్శించారు వారి కుటుంబ సభ్యులను ఖాజాబీ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు వైయస్ అవినాష్ రెడ్డి. ఆయన తో పాటు మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి , జడ్పిటిసి కోటం వెంకటవైపురెడ్డి మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణరెడ్డి ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు

# ఆరోగ్య వైద్యాధికారిణి ప్రసన్న లతా ను సన్మానించిన సిబ్బంది



ప్రజాభూమి,పులివెందుల

నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఆరోగ్య వైద్యాధికారిణి ఆర్. ప్రసన్నలత ప్రమోషన్ పై కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నందు డిప్యూటీ డెమోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను సిబ్బంది దుశాల్వాతో పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ కాజా మొద్దిన్ మాట్లాడుతూ వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రసన్న లత ప్రజలకు అద్భుతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నగరిగుట్ట పెరఫార్మెన్స్ లీస్ట్ లో వున్న ధాన్నిఇంప్రూవ్ మెంట్ జరిగిందనీ కొనియాడారు. అదేవిధంగా తన శేష జీవితంలో మరిన్ని కార్యక్రమాలు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నేహా ప్రత్యూష, డాక్టర్ శాంతి కుమార్, సూపర్వైజ ర్ సతీష్ కుమార్ ఏ న్ మ్స్, ఆశా,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులివెందుల ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి బదిలీ

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల అర్బన్ ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి రాజుపాలెం కు బదిలీ అయ్యారు. ఆర్కే వ్యాలీ ఎస్సైగా పనిచేస్తున్న ప్రణయ్ కుమార్ రెడ్డి ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు పులివెందులలో విధు లు నిర్వహిస్తున్నాడు. అయితే కొంతకాలం క్రితం పులివెందుల సమీపంలోని ఒక జూద స్థావరంపై దాడి చేయడంతో కూటమి నాయకులతో వాగ్వి వాదం జరిగింది. ఎస్సై కూటమి నాయకుల మధ్య మాటల యుద్ధం తారా స్థాయికి చేరుకుంది. ఉన్నతాధికారుల నుంచి ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి పై ఒత్తిడి పడినట్లు సమాచారం. అంతేకాకుం డా పోలీస్ స్టేషన్లో సీఐ కుర్చీలో కూర్చున్నాడని ఎస్సై కి ఉన్నతాధికారులు నోటీసులు అందించా రు. అధికార పార్టీ నాయకులు ఎస్సైని బదిలీ చేయించారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు



ప్రజాభూమి,పులివెందుల

విద్యార్థులు సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 37వ జాతీయ రహదారి వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్టిసి డిఎం ప్రేమ్ కుమార్ కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని,ముఖ్యంగా రహ దారి నిబంధనలు తూచా తప్పకుండా పాటించమ న్నారు.మద్యం తాగి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ల డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ, రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ కార్యాలయ సిబ్బంది ఇలియాజ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరేవులలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ లో తాసిల్దార్ క్రాంతి కుమర్, సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ





ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

రైతు సంక్షమమే ప్రభుత్వ ధ్యేయం అని రైతులకు భూ హక్కుల విషయంలో ఎదురవుతున్న సమస్యలను తొలగిస్తూ ప్రభుత్వం నూతన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని తాశిల్ధర్ క్రాంతి కుమర్, సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ పేర్కొన్నారు.గురువారం మండలం లోని మద్దిరేవుల గ్రామ సచివాలయం నందు మండల తాసిల్దార్ క్రాంతి కుమర్ గారితో కలిసి సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రీ - సర్వే పేరుతో జరిగిన గందరగోళానికి స్వస్తి పలుకుతూ,రైతులకు భరోసా నిచ్చేలా ప్రస్తుతం పంపిణీ చేస్తున్న నూతన పాస్ పుస్తకాలను అధునాతన సాంకేతికతతో రూపొందించిన దన్నారు.ఇందులో భూమి విస్తీర్ణంతోపాటు, భూమికి సంబంధించిన మ్యాప్,భద్రత కోసం క్యూ-ఆర్ కోడ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయని వారు తెలియజేశారూ. గ్రామంలో 1086 ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పుస్తకాలు ప్రభుత్వం ముద్రించినదని అన్నారు. రైతులకు ఇప్పటివరకు 500 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. మిగతా పాస్ పుస్తకాలు ఒకటి రెండురోజులలో పంపిణీ చేస్తామని తాసిల్దార్ క్రాంతి కుమార్ తెలిపారు. అదేవిధంగా భూ సమస్యలు పరిష్కారమై,పక్కాగా ఉన్న పాస్ పుస్తకాలు చేతికి అందడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రైతుకు భూమిపై పూర్తి హక్కు కల్పించడమే కాకుండా,ఏటువంటి వివాదాలకు తావు లేకుండా,పారదర్శకమైన రికార్డులను అందించడమే రాజముద్రతో కూడిన పుస్తకాలు అందించనున్నమన్నరు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేష్,వి ఆర్ ఓ రమణ, టిడిపి నాయకులు ఎం. బాబుల్ రెడ్డి, కె.ఆంజనేయులు, గ్రామ రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు,ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు లేవు.. అనుమతులు లేవు.. తొండూరులో ఎరువుల దుకాణాల్లో అక్రమాల ముసుగు తొలగింపు






ప్రజా భూమి తొండూరు:

తొండూరు మండలం పరిధిలో ఎరువుల దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలపై వ్యవసాయ శాఖ అధికారులు మెరుపు తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి ఏడీ రామోహనరెడ్డి, ఏఓ కె. రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూశాయి. కొన్ని దుకాణాల్లో తప్పనిసరిగా నిర్వహించాల్సిన రికార్డులు లేకపోవడం, అనుమతులు లేని ఎరువులు, పురుగుమందులను యథేచ్ఛగా విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీలు ప్రారంభమవగానే మరికొన్ని దుకాణాలు హడావుడిగా తాళాలు వేసుకుని మూసివేసి వెళ్లిపోవడం తీవ్ర అనుమానాలకు తావిచ్చింది. రైతుల నమ్మకాన్ని దోచుకునే ఇలాంటి అక్రమాలకు తావివ్వబోమని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి కె. రాజు స్పష్టం చేశారు. తొండూరు మండలం వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

# అధికారులు పరిశీలించినా.. రైతుకు నష్టపరిహారం అందదా!



ప్రజా భూమి తొండూరు

ఖరీఫ్ సీజన్లో కురిసిన అకాల వర్షాల కారణంగా ఉల్లి పంట తీవ్రంగా నష్టపోయింది. ఈ విషయాన్ని ఉద్యానశాఖ అధికారులు స్వయంగా పరిశీలించి, పంట నష్టానికి సంబంధించిన ఫోటోలు కూడా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి పంట నష్టపరిహారం అందరికీ అందిస్తున్న క్రమంలో.. రైతు బూచుపల్లి ఓబుళకొండారెడ్డికి ఇప్పటివరకు పంట నష్టపరిహారం మంజూరు కాలేదు. తనతో పాటు మరికొందరికి మాత్రం ఎలాంటి సాయం అందకపోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “అధికారులే వచ్చి పంటను పరిశీలించిన.. ఫోటోలు కూడా తీసుకున్న.. పంట నమోదు చేసుకున్న.. నాకు రూపాయి కూడా రాలేదు” అని ఆయన వాపోయారు. పంట నష్టం కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని తనకు వెంటనే న్యాయం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆయన కోరుతున్నారు. ఈ ఘటనతో రైతుల్లో అసంతృప్తి పెరుగుతోంది. “సర్వే చేసి, ఫోటోలు తీసినా పరిహారం రాకపోతే రైతుల నమ్మకం ఎలా నిలుస్తుంది?” అని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.జిల్లా స్థాయి అధికారి స్వయంగా పరిశీలించినప్పటికీ పరిహారం అందకపోవడం వ్యవస్థ లోపమా? అధికారుల లోపమా?అనే సందేహాలు పలువురు వ్యక్తపరుస్తున్నారు.

# గూడూరులో పోలీసుల కార్డన్ సెర్చ్..

- నెల్లూరు జిల్లాలలో పోలీసులు వరుస కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు.
- సరైన ధృవపత్రాలు లేని వాహనాలు సీజ్ చేస్తున్నారు.
- ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్
- శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలి : గూడూరు డీఎస్పీ







ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

నెల్లూరు జిల్లా గూడూరు ఒకటవ పట్టణం పరిధిలోని అరుంధతి వాడలో గురువారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ గీతా కుమారి, టౌన్ సీఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. వేకువజాము నుంచి అరుంధతి వాడలో ప్రజలును బయటకు వెళ్లనివ్వకుండా పోలీసులు నిఘా పెట్టారు. కాలనీలో సుమారు 600 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 14 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు వరుస కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని అరుంధతి వాడలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా..మత్తు పదార్థాలు విక్రయించినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొంగతనాలు జరగకుండా స్థానికులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్ర పరుచుకోవాలని సూచనలు చేశారు. పట్టణంలో శాంతి భద్రతలను మెరుగుపరిచే లక్ష్యంతో తరచూ ఇటువంటి తనిఖీలు జరుగుతాయని వెల్లడించారు. రౌడీ షీటర్లు, ముఠాల కార్యకలాపాలను అణచివేయడానికి ఈ చర్యలు తీసుకుంటున్నామని భవిష్యత్తులోనూ ఈ తరహా ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని డీఎస్పీ గీతా కుమారి తెలిపారు. ఈ తనిఖీలో టూ టౌన్ సీఐ శ్రీనివాస్ రావు, వన్ టౌన్ ఎస్సై మనోజ్ కుమార్, శిరీష, రూరల్ ఎస్సై తిరుపతయ్య, చిల్లకూరు ఎస్సై సురేష్ బాబు ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## పదవ తరగతి విద్యార్థుల పై రాత్రి వేళ ప్రత్యేక పర్యవేక్షణ - ఎంఈఓ కె.రవీంద్రనాథ్



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలోని పల్లమాల గ్రామంలో పదవ తరగతి విద్యార్థుల చదువు పై ప్రత్యేక దృష్టి సారిస్తూ రాత్రి వేళ పర్యవేక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కె. రవీంద్రనాథ్ స్వయంగా ప్రారంభించి పర్యవేక్షంచారు. గ్రామంలో పర్యటించిన ఆయన పదవ తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి చదువు తీరును ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడుతూ..విద్యార్థుల చదువుకు ఆటంకంగా మారుతున్న టెలివిజన్ కనెక్షన్లను తొలగించాలని సూచించారు. పిల్లలు చదువు పై పూర్తిగా దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని హితవు పలికారు. పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు ఎంతో కీలకమని పేర్కొన్న ఎంఈఓ, చదువుతో పాటు ఆరోగ్యాన్ని కూడా సమానంగా చూసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇలాంటి రాత్రి పర్యవేక్షణ కార్యక్రమాలు చేపడితే పిల్లల్లో క్రమశిక్షణ పెరిగి మెరుగైన విద్యా ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు...

## తిరుపతి నగర అధ్యక్షులుగా బొప్పన.లలిత్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

### నగర కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం








ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

తిరుపతి నగర సహాధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తిరుపతి నగర కార్యవర్గ సమావేశంలో భాగంగా సహకార ఎన్నికల్లో నూతన అధ్యక్షుడుగా బొప్పన.లలిత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం ఏర్పాటు చేసిన అభినందన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు పాల్గొని లలిత్ కుమార్ ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తిరుపతి నగర సహాధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..లలిత్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అనంతరం జిల్లా నాయకులు ఆయనను సత్కరించారు. బొప్పన.లలిత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర నాయకులు అలపర్తి.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రమణ నాయకత్వ స్ఫూర్తితో..సురేష్ బాబు నాయకత్వంలో ఈ బాధ్యతను చేపట్టడం చాలా సంతోషంగా ఉంది. భవిష్యత్తులో వారి మార్గదర్శకత్వంలో సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను. తిరుపతి ఏపీ ఎన్జీవో హోమ్ మరమ్మతుల కోసం నా వంతు బాధ్యతగా ఒక నెల జీతాన్ని విరాళంగా ప్రకటిస్తున్నాను. సురేష్ బాబు నాయకత్వంలో త్వరలోనే కళ్యాణ మండపం నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. తిరుపతి జిల్లా ప్రతిష్ఠను ఉన్నత స్థాయిలో ఉంచే విధంగా..జిల్లా నాయకత్వం పేరు చిరస్థాయిగా నిలిచేలా మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రఘు, జిల్లా సహాధ్యక్షులు శ్రీనివాసులు, పుత్తూరు తాలూకా అధ్యక్షులు శశిధర్ రెడ్డి, కార్యదర్శి రాజీవ్, నగరి అధ్యక్షులు ప్రభాకర్, చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, నగరి కోశాధికారి భాను, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, హేమగిరి, మరియు వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన ఉద్యోగ సంఘ నాయకులు, తిరుపతి నగర, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు...

## తెలుగుదేశం పార్టీ జోనల్ కో ఆర్డినేటర్ దీపక్ రెడ్డిని కలిసిన టిడిపి సీనియర్ నాయకులు ఎన్ భాస్కరన్



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ మాజీ శాసన మండలి సభ్యులు దీపక్ రెడ్డిని గురువారం మంగళగిరి లోని సీడాక్ కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు, ఏపీ రాష్ట్ర మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ భాస్కరన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ రాజకీయాలు, అభివృద్ధి, సంక్షమ పథకాలు అమలు పై చర్చించడం జరిగిందన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సూచనలను తుచ తప్పకుండా అందరూ పార్టీ కోసం పనిచేయాలని సూచించారు.

## ఘనంగా నేదరుమల్లి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి– వెంకటగిరి టౌన్

వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నేదురుమల్లి అభిమానులు ఆధ్వర్యంలో వెంకటగిరిలోని స్థానిక నేదురుమల్లి నివాసం లో గురువారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. నేదురుమల్లి నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రజల సేవ, వెంకటగిరి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న నేదురుమల్లి సేవాభావాన్ని పలువురు ప్రశంసించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు స్థానిక త్రిభుని సెంటర్ ఎన్ జే ఆర్ విగ్రహం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు చేతుల మీదుగా ప్రజలకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న వారందరూ హర్షం వ్యక్తం చేశారు.



# నందన బృందావనంగా నారాయణవనంను చేద్దాం - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం






ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

ముందుచూపు (విజన్) ద్వారా ప్రతి మహిళా అలోచించి సంఘాలతో పేదరికం నుంచి బయటపడి వచ్చే ఐదేళ్ళలోనందన బృందావనముగా నారాయణవనంను చేద్దామని ఎంసి ఎల్ఎఫ్ఎస్ శిక్షణా సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు.నారాయణవనంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎంఎస్ అధ్యక్షురాలు రామ తులసి అధ్యక్షతన గురువారం ఎంఎస్ కార్యవర్గ సభ్యులకు ఎంసి ఎల్ఎఫ్ఎస్ రెండవ మాడ్యూల్ –2 అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిలాభివృద్ధితో పాటు సుస్థిర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు చైతన్య వశీతులు కావాలని కోరారు.దురలవాట్లు, వ్యసనాలు, మూఢనమ్మకాలు, సోమరితనం,అజ్ఞానం, అనారోగ్యం, అసమానతలు, అధికసంతానం,నిరాశ, దురాశ వంటివి మనిషిని పేదరికం లోకి తోసే శక్తులని తెలియజేసారు.పొదుపుతో ముందుచూపు, సంపూర్ణ ఆర్థిక అక్షరాశ్యత, విజ్ఞానం, డబ్బులు, అధికారం, ఐకమత్యం, నైపుణ్యతలు, సమాచారం, శ్రమశక్తి, స్వయం సశీవృద్ధి, పారదర్శకత వంటివి మనిషిని పేదరికం నుండి బయటకు తెస్తాయన్నారు.వచ్చే ఐదు సంవత్సరాల ప్రణాళికతో ప్రతి గ్రామం నందనం బృందావనంగా తయారయ్యేందుకు ఈ ప్రణాళికలు ఉపయోగించు కోవాలని సూచించారు.రంగవల్లుల ద్వార వ్యక్తిగత కల, కుటుంబ కల, గ్రామం కలలను నమూనా చిత్రాలు ముగ్గులు వేసిన వారిని మెచ్చుకొని అభినందించారు.మండల అభివృద్ధి అధికారి వి.అరుణ మాట్లాడుతూ ఐకమత్యం, సమిష్టి అభివృద్ధి,తెలివితేటలు, ఆర్థికబలం, ధైర్యం వంటివి ప్రతి మహిళా పూర్తి స్థాయిలో సంఘం ద్వారా పొందాలన్నారు. పేదల అభివృద్ధిపై ఆపనమ్మకం, అనుమానాలులేకుండా, నూతన ఆశతో మహిళలు సంఘాల ఆదరణతో అభివృద్ధి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం టి. ధనంజయ రెడ్డి మాట్లాడుతూ రంగవల్లుల ద్వార వ్యక్తిగత కల, కుటుంబ కల, గ్రామం కలలను నమూనా చిత్రాలతో వివరిస్తూ సుస్థిర సంఘాలు, గ్రామసమైఖ్యలు,మండలసమైఖ్యల అభివృద్ధికి విజన్ తో అలోచించే విదంగా ప్రతి ఒక్కరు పునరంకితులు కావాలని కోరారు.ప్రభుత్వం అందించే చేయూతతో మహిళా సంఘల రుణాలు పొందిన వారు నైపుణ్యం తో మహిళలపై ఆస్తులు సమాకుర్చుకొని ప్రతి ఒక్కరు స్వయం సంవృద్ధి అవలంబించుకోవాలని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు గ్రామసంఘం స్థాయిలో ఈ నెలలో వివో అధ్యక్షరాలు ఆధ్వర్యంలో గ్రూప్ లీడర్లకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.ధనంజయ రెడ్డి, డైరీ ఏపిఎం. బి. సుదర్శన్ రాజు, సిసిలు నాగేంద్రరావు, రాజేశ్వరి,అరుణ్ కుమార్,నిమ్మి,అకౌంటెంట్ మల్లిక, మండల సమైక్య అధ్యక్షులు రామతులసి, కార్యదర్శి శాంతి,కోశాధికారి జ్యోతి పాలకవర్గ సభ్యులు, వి ఓఏ లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం లో గ్రామీణ రోడ్లకు మహర్దశ

- భీమునిచెరువు లో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే ఆదిమూలం భూమిపూజ
- రూ.5 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వానికి జడ్పీటీసీ సుమన్ కృతజ్ఞతలు



ప్రజాభూమి ప్రతినిధి – నారాయణవనం

కూటమి ప్రభుత్వం లో గ్రామీణ రోడ్లకు మహర్దశ కలుగుతున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం ఉదయం నారాయణ వనం మండలం భీమునిచెరువులో సచివాలయం వద్ద రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డుకు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో పల్లె పండుగ 2.0 ద్వారా ప్రభుత్వం ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసిందన్నారు.ఇదే విధంగా అన్నీ గ్రామ పంచాయతీ లలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ అవకాశాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ తమ స్వగ్రామంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసిన తమ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ

### కొండాపురం గిరిజన కాలనీలోని ప్రార్థన మందిరం వద్ద ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధ మహిళ లకు చేయూత



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు


తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని కొండాపురం గిరిజన కాలనీలో ఉన్న ప్రార్థనా మందిరం వద్ద గురువారం కోట మండలం చందోడు గ్రామానికి చెందిన ఎం.వి.రావు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధ మహిళలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముప్పవరపు.ఆదిలక్ష్మీ నాలుగవ వర్ధంతిని పురస్కరించుకుని విద్యా ప్రదాత ముప్పవరపు వెంకటేశ్వరరావు పేరిట ఏర్పాటైన ఎం.వి.రావు. ఫౌండేషన్. చైర్మన్ ముప్పవరపు లీలా.మోహన్ కృష్ణ దాతృత్వంతో అందజేసిన దుప్పట్లను గిరిజన కాలనీ ప్రార్థనా మందిరం వద్ద పాస్టర్.బూదురు కరుణాకర్ చేతుల మీదగా గిరిజన కాలనీలోని వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మ చిత్ర పటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాస్టర్. బి.కరుణాకర్ మాట్లాడుతూ..ఈ శీతాకాలంలో నిరుపేదలైన గిరిజన మహిళలకు ఎం.వి..రావు. ఫౌండేషన్ దుప్పట్లను అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం వారు ఫౌండేషన్ నిర్వాహకురాలు ఆదిలక్ష్మ మరియు చైర్మన్ లీలా మోహన్ కృష్ణ పేరిట ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ..ప్రస్తుత సీజన్లో ఎక్కువగా చలి కారణంగా వృద్ధ మహిళలు చలికి తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న దృష్ట్యా కొండాపురం గిరిజన కాలనీలో ఉన్న నిరుపేద వృద్ధులను గుర్తించి వారికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందనీ అన్నారు. మా తల్లి ఆదిలక్ష్మీ జ్ఞాపకార్థం ఆమె వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రావు. ఫౌండేషన్.కార్యదర్శి ఎం. విజయలక్ష్మ, గిరిజన కాలనీకి చెందిన బి.రూబెన్, బి.మేరీ గిరిజన కాలనీ మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు...

## చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలసిన రజన సంఘం నేతలు



ప్రజాభూమి ప్రతినిధి , తిరుపతి రూరల్

చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గురువారం పలువురు రజక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్రమ కేసులో అరెస్టయిన



చెవిరెడ్డి ఆరోగ్యం గురించి అడగి తెలుసుకున్నారు. రాజకీయ కక్షలతో చంద్రబాబు ప్రభుత్వం చెవిరెడ్డి కుటుంబాన్ని ఇంతలా వేదించడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలసిన వారిలో రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఏపీ రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీసాల రంగన్న, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రజక విభాగం అధ్యక్షులు పన్నీటి కాశయ్య, వైఎస్ఆర్సిపి కడప జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు గోటూరి వెంకటేష్, పీలేరు మార్కెటింగ్ కమిటీ మాజీ సభ్యులు మద్దిరాల మల్లికార్జున, రణధీరపురం ఉపసర్పంచి మల్లెమొగ్గల ఉమాపతి, తిరుపతి రూరల్ బిసి సెల్ నాయకులు బెల్లంకొండ అంజి, చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి రజక విభాగం అధ్యక్షులు బి ఎన్ ప్రకాష్‌లు వున్నారు.

## కొత్తపాలెంలో నూతన వీధిలైట్లకు శ్రీకారం

### సర్పంచ్ సుబ్బారత్న, హరిప్రసాద్ నేతృత్వంలో అభివృద్ధి పథం



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని కొత్తపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. గ్రామ సర్పంచ్ సుబ్బారత్న, హరిప్రసాద్ పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామ వ్యాప్తంగా నూతన వీధి లైట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ..గ్రామ ప్రజల భద్రతతో పాటు రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వీధిలైట్లు ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ..ప్రతి వీధికి సరిపడా లైట్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పంచాయతీ సెక్రటరీ మాట్లాడుతూ..గ్రామాభివృద్ధిలో భాగంగా శుభ్రత, తాగునీరు, వీధిలైట్లు వంటి ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నూతన వీధి లైట్లతో గ్రామంలో చీకటి సమస్య తొలగి ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని అన్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని హర్షిస్తూ..సర్పంచ్ పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు...

# చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో అట్టహాసంగా నూతన అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకారోత్సవం

**టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులచే ప్రమాణం చేయించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అధ్యక్ష, కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించి, శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ అధ్యక్షలు షణ్ముఖ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి కి శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు,పార్టీ నాయకులు కార్యకర్తలు**

ప్రజాభూమిప్రతినిధి -చిత్తూరు బ్యూరో



జిల్లా కేంద్రమైన చిత్తూరుజిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు శ్రీ షణ్ముఖ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సునీల్ చౌదరి ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులచే చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు దైవ సాక్షిగా ప్రమాణం చేయించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ బాబు నేతృత్వంలో నడుస్తున్న తెలుగు దేశం పార్టీ ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని నూతన అధ్యక్ష, కార్యదర్శులకు సూచించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. అంతకుముందు టిడిపి చిత్తూరు పార్లమెంట్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ కోదండ యాదవ అధ్యక్ష, కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన నగర మేయర్ కుమారి అముద, ఎమ్మెల్యేలు శ్రీ గురజాల జగన్ మోహన్ , శ్రీ మురళీ మోహన్ , శ్రీ భాను ప్రకాష్ , ఎమ్మెల్సీ శ్రీ కంచెర్ల శ్రీకాంత్ , ఏపి యస్ ఆర్ టి సి రాష్ట్ర కార్పొరేషన్ వైస్ చైర్మన్ శ్రీ మునిరత్నం , మాజీ ఎమ్మెల్సీలు శ్రీ దొరబాబు. శ్రీనివాసులు,పి.కే.యం.చైర్మన్ శ్రీ డాక్టర్ సురేష్ బాబు , చూడా చైర్పర్సన్ శ్రీమతి కఠారి హేమలత , మాజీ ఎమ్మెల్యే శ్రీ మనోహర్, టిడిపి అధికార ప్రతినిధి శ్రీ వెంకటేష సురేంద్ర కుమార్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ , శ్రీ మోహన్ ,మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ కోదండ యాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని, నూతన అధ్యక్షలు శ్రీ షణ్ముఖ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సునీల్ చౌదరి కి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి సమన్వయంతో తెలుగుదేశం పార్టీని విజయ పథంలో ముందుకు నడిపించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థాగత ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడాలని, అధ్యక్ష, కార్యదర్శుల పదవికి వన్నె తీసుకురావాలని సందర్భంగా తెలియజేశారు.

# ప్రశ్నిస్తే రౌడీషీట్లా? రాష్ట్రంలో ప్రజా పరిపాలన సాగుతోందా లేక 'రెడ్ బుక్ల రాజ్యాంగమా?

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి



తిరుపతిలో యువజన, విద్యార్థి, సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి.హర్షిత రెడ్డి ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యబద్ధంగా సమస్యల పై ప్రశ్నిస్తున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకుల పై అక్రమ కేసులు బనాయించడాన్ని రౌడీషీట్లు ఓపెన్ చేయడాన్ని యువజన, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నిరుద్యోగ జేఏసీ తీవ్రంగా ఖండించింది. గురువారం గంధం మనేని శివయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ హర్షితా రెడ్డి ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ బండి చలపతి వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఓబుల్ రెడ్డి కార్యదర్శి పిడిఎస్యు జిల్లా కార్యదర్శి లోకేష్ ఎన్.ఎస్.యు.ఐ అమృత తేజ, సుందర్ రాజు వైయస్సార్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉదయ్ వంశీ నిరుద్యోగ జేఏసీ మాట్లాడుతూ.. హామీల అమలు అడిగితే కేసులు పెట్టి జైల్లో పెట్టడం కరెక్టా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన 'మెగా డీఎస్సీ, ఉద్యోగ క్యాలెండర్, 'ఫీజు రీయింబర్స్‌మెంట్ల వంటి హామీలను అమలు చేయాలని కోరడం నేరమా అని ప్రశ్నించారు. సొంత ఆస్తులు అడగడం లేదని, కేవలం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోమంటే అక్రమంగా జైలుకు పంపడం దుర్మార్గమన్నారు. విశాఖపట్నంలో విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ రౌడీషీట్లను తక్షణమే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ..వారిని నేరస్తులుగా చిత్రీకరించే ప్రయత్నాన్ని మానుకోవాలని హెచ్చరించారు. నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు "మా ప్రభుత్వం వస్తే యువజన విద్యార్థి సంఘాల నాయకుల పై కేసులు ఉండవు, మీ సమస్యలు నేరుగా నా దృష్టికి తీసుకురండి" అని చెప్పిన లోకేష్, నేడు అధికారంలోకి రాగానే 'రెడ్ బుక్ల రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నారని మండిపడ్డారు.అణచివేతతో ఉద్యమాలను ఆపలేరు, పోలీసుల లాఠీలు, అక్రమ కేసులు, గృహ నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని ఇది ప్రజాస్వామ్య దేశమే కానీ నియంతృత్వ రాజ్యము కాదని గుర్తు చేశారు. విశాఖపట్నంలో విద్యార్థి నాయకుల పై పెట్టిన రౌడీషీట్లను వెంటనే తొలగించాలి. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనకారుల పై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలి. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి. ఈ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరసనల ద్వారా ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్, సిహెచ్ ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ, మల్లికార్జున్, నాగరాజ్, వైయస్సార్ యువజన విభాగం నగర్ కార్యదర్శి దినేష్ రాయల్, మల్లవరం రవిచంద్ర రెడ్డి, వినోద్ కుమార్, గూడూరు రఫీ, యశ్వంత్ కుమార్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ఎన్ఎస్ యుఐ శివ బాలాజీ, విద్యార్థి, యువజన సంఘాల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

# వినూత్నంగా భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ క్లినిక్

- చంద్రగిరి నియోజకవర్గం సంబంధించిన రెవెన్యూ క్లినిక్ ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్
- నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను సీరియస్ గా తీసుకోవాలి
- రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను సంబంధిత రెవెన్యూ అధికారులు వేగవంతంగా పరిష్కారం చూపాలి:జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



భూ సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ కు శ్రీకారం చుట్టిందని, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన ప్రతి అర్జీలపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి సత్వరమే రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఏర్పాటు చేసిన చంద్రగిరి నియోజకవర్గ పరిధి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య జిల్లా కలెక్టర్ నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, రోజ్మండ్, తహశీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు



తూ ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఆస్పత్రులు ఉన్నట్టే భూముల సమస్య పరిష్కారానికి కూడా రెవెన్యూ క్లినిక్ పేరుతో సరికొత్త వ్యవస్థకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ తెలిపారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో గత 18 నెలల కాలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 38 వేల అర్జీలు ప్రజా సమస్యల పరిష్కారానికి అందాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అర్జీదారుడు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని, పరిష్కరించగలిన సమస్యలను నిర్దేశిత కాలం లోపు పరిష్కరించాలని తెలిపారు. పరిష్కరించలేని అర్జీలకు సంబంధించి కారణాలను అర్జీదారులకు వివరంగా తెలపాలన్నారు. రెవెన్యూ క్లినిక్ కు ఒకసారి అర్జీ అందితే, పరిష్కరించగలిన అర్జీని పరిష్కరించాలని, సిబ్బంది పరిష్కరించకపోవడం కారణంగా మరోసారి రెవెన్యూ క్లినిక్ కు అదే అర్జీ వస్తే సదరు సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రీసర్వే, ఇతర కారణాలు, క్షేత్రస్థాయిలో సరైన అవగాహన లేకపోవడం వలన అర్జీదారుల భూ సమస్యల పరిష్కారానికి చాలా సమయం పడుతుందని అన్నారు. జిల్లాలో చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలలో అత్యధిక శాతం రెవెన్యూ సంబంధించిన అర్జీలు రావడం జరుగుతుందని తెలిపారు. రీసర్వే, పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేసి, జాప్యంగా చేయకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. రెవెన్యూ క్లినిక్ కు వచ్చిన రైతులను (అర్జీదారులు) యొక్క భూ సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలం కు సంబంధించిన భూ మస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీదారుల అర్జీలను ఏ సమయం వరకు వారికి ఎలా పరిష్కరిస్తారో తెలియజేయాలని, రెవెన్యూ క్లినిక్ లో ప్రతి మండలానికి సంబంధించిన రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లి రెవెన్యూ క్లినిక్ లో వచ్చే ఆర్జీలను స్వయంగా పరిశీలిస్తూ.. ఎలా పరిష్కరించాలి అనే విషయాలపై వివరంగా వివరిస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ప్రత్యేక డెస్క్ లు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాలయం సేవ పోర్టల్ కౌంటర్ ఆన్లైన్ సర్వీస్, అర్జీల స్వీకరణ జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. తదుపరి జిల్లా భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ సంబంధించిన అన్ని మండలాల తాసిల్దారులు, ఆర్ ఐ లు, వీఆర్వోలు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హలో ముస్లిం చలో కదిరి



**జనవరి 10న కదిరిలో గర్జించనున్న మైనారిటీలు భారీ పాదయాత్ర**

**ముస్లిం ఐక్య వేదిక గూడూరు నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి షేక్ సుభాన్ భాషా**

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

ముస్లింల రాజకీయ సాధికారత మరియు రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా కదిరి పట్టణంలో జనవరి 10వ తేదీన ముస్లిం చలో కదిరి పేరుతో భారీ పాదయాత్ర నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10:00 గంటలకు స్థానిక నానా దర్గా సర్కిల్ నుండి ప్రారంభమయ్యే ఈ పాదయాత్ర, పట్టణ పురవీధుల గుండా సాగి ఆర్.డి. ఓ కార్యాలయం వరకు కొనసాగుతుంది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. "స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా,ముస్లింలు రాజకీయంగా ఇంకా వెనుకబడే ఉన్నారు.జనాభా నిష్పత్తి ప్రకారం చట్టసభల్లో మాకు సరైన ప్రాతినిధ్యం లభించడం లేదు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు మనం కాకపోతే ఇంకెవరు అనే నినాదంతో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తున్నాం"అని తెలిపారు.ముస్లింలకు విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని ఈ పాదయాత్ర ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నారు.ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు, మేధావులు,యువకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముస్లిం ఐక్య వేదిక నెల్లూరు జిల్లా,గూడూరు నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి షేక్ సుభాన్ భాషా తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



సత్యవేడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెన్నపూస వెంకటరామి రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, థ్రెడ్ అండ్ నీడల్, టగ్గాఫ్ వార్, వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం నాడు బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు అధ్యాపకులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైనికుల సంక్షేమం కొరకు విరాళం



ప్రజాభూమి ప్రతినిధి ఉ తిరుపతి కలెక్టరేట్:

మెప్మా సంఘ సభ్యులు తమవంతుగా జిల్లా సైనికుల సంక్షేమం కొరకు విరాళంగా సేకరించిన రూ. 10 లక్షల చెక్కును మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ . జే. ఎఫ్రాయిమ్, అర్బన్ జిల్లా సమాఖ్య పదాధికారులు టి. గాయత్రి, టి. సుమలత చేతుల మీదగా తిరుపతి జిల్లా కలెక్టర్ శ్రీ డా.వెంకటేశ్వర్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంస్థాగత నిర్మాణ నిపుణులైన సి. వి. రమణ, మెప్మా, జయరాం పాల్గొన్నారు.

# నాలుగు జిల్లాల మీడియా జోనల్ కార్యదర్శిగా..పాకం.చెన్నకేశవులు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాల మీడియా జోనల్ కార్యదర్శిగా..కోటకు చెందిన జర్నలిస్ట్ పాకం. చెన్నకేశవులును నియామకం. తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాల మీడియా జోనల్ కార్యదర్శిగా..కోటకు చెందిన జర్నలిస్ట్ పాకం చెన్నకేశవులును నియమించినట్లు హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్.జిలానీ భాషా తెలిపారు. నేషనల్ ఆర్.టి.ఐ ప్రొటెక్షన్ ఫోర్స్ అండ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ లో నాలుగు జిల్లాల మీడియా సెక్రటరీగా చెన్నకేశవులు నియామకం పట్ల పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించి హర్ష వ్యక్తం చేశారు. సహచర పాత్రికేయ మిత్రులు ఈ సందర్భంగా..అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ.. మానవ హక్కుల పై బాధ్యతాయుతమైన స్థానంలో నిలిపినందుకు చైర్మన్ జిలాని భాషకు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో పారదర్శకంగా సమాజం కోసం సంస్థ కోసం పని చేస్తానని తెలిపారు...

# సత్యవేడు జూనియర్ సివిల్ కోర్టును తనిఖీ చేసిన బాంబు స్క్వాడ్



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

తిరుపతి జిల్లా సత్యవేడు జూనియర్ సివిల్ కోర్టు భవనాన్ని తిరుపతి బాంబు స్క్వాడ్ బృందం తనిఖీ చేశారు. చిత్తూరు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చిన నేపథ్యంలో తిరుపతి జిల్లాలో కూడా కోర్టు భవనాలను బాబు స్పాట్ బృందం తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి ఆధ్వర్యంలో బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించారు. స్థానిక సివిల్ కోర్టు న్యాయ మూర్తి వెంకటనాగరాజు అనుమతితో బాంబు స్క్వాడ్ బృందం కోర్టు భవనంలోని ప్రతి గది, కోర్ట్ హాల్, ఆఫీసు కార్యాలయ గదులు, బార్ అసోసియేషన్ హాల్ వాటి ప్రాంతాలతో పాటు తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణాలు, ట్రెజరీ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సుమారు గంట పాటు సాగిన విస్తృత తనిఖీల అనంతరం కోర్టు ప్రాంగణంలో ఎక్కడా ఎటువంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లేవని నిర్ధారించారు.అనంతరం పరిస్థితి పూర్తిగా సురక్షతమని బాంబు స్క్వాడ్ బృందం కోర్టు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సాయినాథ్ చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వుండాలన్నారు, ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు.

# ఆలయ స్టోర్ విభాగంలో తనిఖీలు నిర్వహించిన ఆలయ చైర్మన్ కొట్టే.సాయి ప్రసాద్, బోర్డ్ మెంబర్ నాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం చైర్మన్, బోర్డు సభ్యులు స్టోర్ భాగం, అన్నదానశీ మండపాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వచ్చే భక్తులకు రుచికరమైన మంచి



ఆహారం అందించాలని శని ఆది సోమవా రాలలో భక్తులు అధిక సంఖ్యలో ఇచ్చేస్తారని వచ్చే ప్రతి భక్తులకు సంతృప్తికరంగా ఆహారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా స్టోర్ విభాగం అధికారి నాగభూషణం నాయక్ చైర్మన్ కు వివరిస్తూ..ప్రతి రోజు సుమారు 5000 మంది భోజనం చేస్తున్నారని శని, ఆది, సోమ వారాల్లో భక్తులు అన్న ప్రసాదం కోసం అధిక సంఖ్యలో వస్తారని ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు బోర్డు సభ్యులు నాగరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# పట్టాదారు పాసు పుస్తకాలు కోసం రూ.700 కోట్లు ఖర్చు చేసి జగన్ బొమ్మ వేసుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారుఉ ఎమ్మెల్యే కురుగొండ్ల

ప్రజా భూమి ప్రతినిధి– వెంకటగిరి టౌన్



రైతుల ఆస్తులకు సంబంధించిన పాసుపుస్తకాలపై జగన్ రూ.700 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి తన బొమ్మను ముద్రించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం బాలాయపల్లి మండలం సంగవరం గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొన్న ఆయన, గత ప్రభుత్వ విధానాలపై ఘాటు విమర్శలు చేశారు. రైతులకు భరోసా కల్పించాల్సిన పాసుపుస్తకాలను రాజకీయ ప్రచార సాధనంగా మార్చారని ఎమ్మెల్యే ఆరోపించారు. "రైతుల భూములు, వారి హక్కులకు సంబంధించిన పత్రాలపై ఒక వ్యక్తి బొమ్మను ముద్రించడం అనేది



ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఇది రైతుల ఆస్తులను రాజకీయ స్వార్థానికి వాడుకున్నట్లే" అని వ్యాఖ్యానించారు.

**రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు**

ప్రస్తుత ప్రభుత్వం రెవెన్యూ భూ సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో చిన్నచిన్న భూ సమస్యలకైనా జిల్లా స్థాయి అధికారుల చుట్టూ రైతులు తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను పూర్తిగా మార్చినట్లు చెప్పారు. ఇకపై రెవెన్యూ సంబంధిత భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా తహసీల్దార్‌లకే పూర్తి అధికారాలను బదలాయించాం. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, మండల స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం" అని స్పష్టం చేశారు.

**రైతు సంక్షమమే ప్రభుత్వ లక్ష్యం** : రైతుల భూములకు సంబంధించిన వివాదాలు, పాసుపుస్తకాల్లో తప్పులు, హక్కుల మార్పిడి వంటి అంశాలపై ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రైతుల హక్కులను కాపాడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయ ప్రచారాలకు రైతు ఆస్తులను వాడుకునే సంస్కృతికి ఇక స్వస్తి పలికినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు,గ్రాజూ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, నీటి సోసైటీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, మండల రెవెన్యూ అధికారి, అధికారులు,, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కేవీబీపురం ఎస్సీ బాలుర హాస్టల్ పునః ప్రారంభించాలి జనసేన థమస్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ,కేవీబీపురం మండల కేంద్రం లో 40 సంవత్సరాలుగా ఉన్న, ఎస్సీ బాలుర హాస్టల్ నూ తప్పుడు సమాచారంతో మూసివేయడం జరిగింది.ప్రస్తుతం కేవీబీపురం మండల కేంద్రంలోని జడ్ప్ హైస్కూల్,ఏపీ మోడల్ స్కూల్ నందు సుమారు 267 మంది ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు చదువుకొంటున్నారు. వారు వివిధ గ్రామాల నుండి వచ్చే పేద విద్యార్థులకు కొత్త భవననికి నిధులు మంజూరు చేసి ,పేద విద్యార్థులకు మెరుగైనా విద్య వసతి కల్పించి,వారి జీవితాలు వెలుగు నింపాలని సత్యవేడు టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వి సాదు జనసేన పార్టీ కేవీబీపురం మండల అధ్యక్షులు వి థమస్ ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీ.విజయకుమార్ ని కోరడం జరిగింది. చైర్మన్ విజయకుమార్ సందిస్తూ సంబంధితా శాఖ వారికి తెలియజేసి వెంటనే ఆములు చేయమని కోరడం జరిగింది.

# వాకాడు లో రామన్న కి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడులోని చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు అభిమానుల మధ్య వైకాపా వెంకటగిరి నియోజవర్గ ఇన్చార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ ని కట్ చేసి పలువురికి పంచిపెట్టారు,ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ అభిమాన అధినేత వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. చెన్నకేశవ స్వామి దేవాలయంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం జన్మదిన వేడుకలు బాణా సంచాలతో మారుమోగించారు.ఈ జన్మదినం వేడుకల్లో నెల్లూరు పెంచల్ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, సుమంత్ కుమార్,వాకాటి రవికుమార్,అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాల మీడియా జోనల్ కో - ఆర్డినేటర్ గా కట్టా జనార్ధన్ నియామకం

**నేషనల్ ఆర్.టి.ఐ ప్రొటెక్షన్ ఫోర్స్ అండ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ లో నాలుగు జిల్లాల మీడియా కో - ఆర్డినేటర్ గా కట్టా జనార్ధన్ నియామకం**

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాల మీడియా మీడియా కో – ఆర్డినేటర్ గా కట్టా.జనార్ధన్, కోటకు చెందిన జర్నలిస్ట్ కట్టా.జనార్ధన్ నియామకం. తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాల మీడియా కో – ఆర్డినేటర్ గా కట్టా.జనార్ధన్, నియమించినట్లు హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్.జిలానీ భాషా తెలిపారు. నేషనల్ ఆర్.టి.ఐ ప్రొటెక్షన్ ఫోర్స్ అండ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ లో నాలుగు జిల్లాల మీడియా కో – ఆర్డినేటర్ నియామకం పట్ల పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించి హర్ష వ్యక్తం చేశారు. సహచర పాత్రికేయ మిత్రులు ఈ సందర్భంగా..అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కట్టా.జనార్ధన్ మాట్లాడుతూ..మానవ హక్కుల పై బాధ్యతాయుతమైన స్థానంలో నిలిపినందుకు చైర్మన్ జిలాని భాషకు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో పారదర్శకంగా సమాజం కోసం సంస్థ కోసం పని చేస్తానని తెలిపారు...

# భగవతి మొబైల్స్‌లో అధిక ధరల దోపిడి?

## సామాన్య వినియోగదారుల ఆవేదన

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు





స్థానికంగా ఉన్న భగవతి మొబైల్స్ దుకాణంలో చౌక నాణ్యత గల మొబైల్ ఉపకరణాలు, యాక్సెసరీస్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారని సామాన్య వినియోగదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ధరలకు మించి డబ్బులు వసూలు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ధరల గురించి ప్రశ్నించిన వినియోగదారుల పట్ల దుకాణ యజమాని అనుచితంగా మాట్లాడుతున్నాడని సమాచారం. నా ఇష్టం వచ్చిన ధరకు అమ్ముతాను. ఇష్టం ఉంటే కొనండి లేకపోతే వెళ్లిపోండి అంటూ దురుసుగా వ్యవహరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, తక్కువ ఆదాయ వర్గాల వారు ఈ దుకాణం పై ఆధారపడుతుండగా..వారి అవసరాన్ని అవకాశంగా మలుచుకుని అధిక ధరలు వసూలు చేయడం అన్యాయమని స్థానికులు అంటున్నారు. ఈ వ్యవహారం పై సంబంధిత వినియోగదారుల హక్కుల శాఖ అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధిక ధరల వసూళ్ల పై చర్యలు తీసుకుని వినియోగదారుల హక్కులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు...

# నగరి కోర్టులో బాంబు తనిఖీలు

ప్రజాభూమిప్రతినిధి – నగరి

జిల్లా కోర్టులకు వచ్చిన బాంబు బెదిరింపు మేరకు నగరి కోర్టులో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కోర్టులో ఉన్న న్యాయవాదులు, కక్షదారులను బయటకు పంపించి కోర్టులోపల, జడ్జి కూర్చునే ప్రాంతాలు, కార్యాలయం, పరిసరాలలో తనిఖీ చేపట్టారు. బాంబు లేదని నిర్ధారించి వెనుదిరిగారు.



# తిరుమల వెంకన్నపై పగబట్టిన భూమన గ్యాంగ్

## -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాళహస్తి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందూ భక్త జనుల చేత పూజలందుకుంటూ కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలవబడుతున్న శ్రీవేంకటేశ్వర స్వామి వారి పైన మరియు వెంకన్న కొలువైయున్న తిరుమల పైన భూమన కరణాకర్ రెడ్డి మరియు అతని గ్యాంగ్ పగ పట్టిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. తిరుమలలోని కౌస్తుభం గెస్ట్ హౌస్ వద్ద మద్యం బాటిళ్ల కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేయగా వైసిపి కుట్ర వెలుగులోకి వచ్చిందని ఆరోపించారు. కావాలనే మద్యం బాటిళ్లు పెట్టించి, పథకం ప్రకారం ప్రచారం చేయించి, తద్వారా అటు టిటిడికి, ఇటు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా జగన్ రెడ్డి మరియు అతని ఆత్మ బంధువు భూమన కరుణాకర్ రెడ్డి చేసిన నీచమైన కుట్రను వెంకన్న భక్త సమాజం తరపున తీవ్రంగా ఖండిస్తూ..దోషులను కఠినంగా శిక్షంచాలని డిమాండ్ చేశారు. ఈ కుట్రలో భూమన అనుచరుడు ఆళ్ళపాక.కోటి, వైసీపీ కార్యకర్తలు మోహన్ క్రిష్ణ, నవీన్ ల పాత్రలను పోలీసులు నిర్ధారించారని కావున ఈ కుట్రలో భూమన కరుణాకర్ రెడ్డి ప్రధాన సూత్రధారి అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తమ ఎదుగుదలకు అడ్డు పడిన రాజకీయ ప్రత్యర్థులను తనకెంతో ఇష్టమైన ఫ్యాక్షన్ రాజకీయాలతో అంతం చేసుకుంటూ వచ్చిన అతి ప్రమాదకర క్రిమినల్ రాజకీయ నాయకుడు జగన్ రెడ్డి అని ఆరోపించారు. తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క పవిత్రతను, వాటి సంపదను అడ్డదిడ్డంగా దోచుకున్న గజదొంగల నాయకులు జగన్ రెడ్డి, సుబ్బారెడ్డి మరియు కరుణాకర్ రెడ్డి అని కలియుగ దైవమైన వెంకన్న స్వామితో చెలగాటమాడటమే రాజకీయమా ? హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ధర్మంపై దాడి చేయడం ధర్మమేనా ? ఇలా ఇతరులకు చెడ్డపేరు తీసుకురావాలని పదేపదే హిందూ ఆలయాల పైన సనాతన ధర్మం పైన ఇటువంటి అనైతిక దాడులు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఇప్పటి వరకు జగన్ రెడ్డి ఆడిన అత్యంత జుగుప్సాకరమైన క్రూరమైన రాజకీయ ఆరోపణల వికృత ఆటను ఒకసారి గమనిస్తే..పింక్ డైమండ్ కథ, తిరుమలలో అన్యమత సంస్కృతి, ఏడుకొండల స్వామి అన్నప్రసాదాలలో కల్తీ, లడ్డూ ప్రసాదాలలో వాడే నెయ్యి వగైరా వస్తువులు కల్తీ, హుండీ లెక్కింపు జరిగే పరకామణిలో చోరీ..ఇలా ఎన్నో దురాగతాలకు పాల్పడిన జగన్ రెడ్డి మరియు అతని ఆత్మ బంధువును తిరుమలలోకి ప్రవేశించకుండా బహిష్కరణ విధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి.విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం.కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, మదనపల్లె తెలుగుదేశం పార్టీ నాయకుడు పాదయాత్ర నాగరాజు, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి మణి, బిసి విభాగం నాయకులు గంగనపల్లి.రమేష్, కృష్ణమూర్తి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర సంఘం తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉంటాం

- వి.ఆర్.ఓ. అసోసియేషన్ తిరుపతి డివిజన్ అధ్యక్షుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి. చెంగల్రాయులు
- తిరుపతి అర్బన్ అధ్యక్షుడు వై. సుబ్రహ్మణ్యం, తిరుపతి అర్బన్ జనరల్ సెక్రటరీ సి మురళి

ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్:



రాష్ట్ర గ్రామ రెవెన్యూ సంఘం తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర, జిల్లా సంఘం వారికి, ' తిరుపతి అర్బన్ మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం, మండల కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నామని వినతిపత్రం ద్వారా రెవెన్యూ అధికారుల రాష్ట్ర, జిల్లా సంఘానికి, తహసీల్దార్ కు తెలిపారు. తిరుపతి అర్బన్ మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు వారి సమస్యలు తీర్చే విదంగా నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర, జిల్లా సంఘం వారికి తెలిపామని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జి. చెంగల్రాయులు వి.ఆర్.ఓ. అసోసియేషన్ తిరుపతి డివిజన్ అధ్యక్షుడు మరియు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీ ఏ నిర్ణయం తీసుకున్నా మా మండలంలో ఉన్న అందరు గ్రామ రెవెన్యూ అధికారులు అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ మండల కమిటీ తీర్మానాన్ని రాష్ట్ర, జిల్లా సంఘానికి పంపిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న విఆర్ఓ లు అందరూ తీవ్ర పని ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నందున, ఒకపక్క రెవిన్యూ విధులతోనే ఇబ్బందులు, రెవిన్యూ సంబంధించిన పనులు ఒకేసారి చేయాలని రెవిన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. మరోపక్క సచివాలయాల అధికారులు, ఇతర సర్వేలు, బయోమెట్రిక్ విషయంలో పెడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర, జిల్లా సంఘం, వారు ఈనెల 4వ తేదీన ఆదివారం నిర్వహించిన రాష్ట్ర జూమ్ మీటింగ్ చర్చించిన వాటిలో మెజార్టీ జిల్లాల అభిప్రాయం మేరకు అందరూ వర్క్ టూ రూల్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ మేరకు మా మండలంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ ఉదయం 10 గంటల నుండి, సాయంత్రం 5.00 గంటల వరకూ సచివాలయాలలో రెవెన్యూ విధులు మాత్రమే నిర్వహించగలమని, ఎమ్మార్వో ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్, కలెక్టర్ ఆఫీసులకు అటెండ్ కాలేమని, మాకు ఉన్న హక్కుల ప్రకారం సెలవు రోజులు, పండగ రోజుల్లో ఎటువంటి విధులు నిర్వహించలేమని తెలిపారు. అలాగే కోర్టు కేసులకు, పోలీసులు పిలిచే పంచ నామాలకు హాజరుకాలేమని, ఉదయం 10.00గం. లోపు సాయంత్రం 5.00 గంటల తర్వాత నిర్వహించే, ఫిజికల్ మీటింగులకు, వీడియో కాన్ఫరెన్స్ లకు,జూమ్ మీటింగ్ లకు అటెండ్ కాలేమని తెలియజేసారు. , మా మండలంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసి తీర్మానం కాపీలు రాష్ట్ర, జిల్లా కమిటీకి, పంపించాలని అలాగే మా మండల తహసిల్దారుకు కూడా వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ప్రస్తుత మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం, మండల కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమస్యలపై రాష్ట్ర సంఘం తీసుకున్న నిర్ణయాలు పాటిస్తూ రాష్ట్ర, జిల్లా సంఘం. భవిష్యత్తు లో ఏ పిలుపు ఇచ్చిన, రాష్ట్ర, జిల్లా, సంఘం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. సుబ్రహ్మణ్యం తిరుపతి అర్బన్ అధ్యక్షుడు, సి మురళి తిరుపతి అర్బన్ జనరల్ సెక్రటరీ, జస్వంత్, వినీత, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చాటూరులో ఫోర్టిఫైడ్ ఫుడ్స్‌పై అవగాహనకు వాల్ పెయింటింగ్స్




ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

పిచ్చాటూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని నాగలాపురం, కేవీబీపురం, నారాయణవనం, పిచ్చాటూరు మండలాల్లో ఫోర్టిఫైడ్ ఫుడ్స్‌పై అవగాహన కల్పించే వాల్ పెయింటింగ్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, టాటా ట్రస్ట్ సహకారంతో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో అమలు చేశారు. ఈ వాల్ పెయింటింగ్స్ ద్వారా ఐరన్, విటమిన్ బిఉ12, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాలు కలిగిన ఫోర్టిఫైడ్ ఆహారాల ప్రాముఖ్యతను ప్రజలకు సులువుగా వివరించారు. ఈ కార్యక్రమం సీఎమ్ఏఎమ్ ప్రోగ్రామ్‌లో భాగంగా చేపట్టగా, బరువు తక్కువ పిల్లల గుర్తింపు, పోషకాహార మెరుగుదల, వాష్ కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ సౌభాగ్యమ్మ గోవర్ధనగిరి అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వాల్ పెయింటింగ్స్‌ను పరిశీలించి ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అసోసియేట్ జె. జయ రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుమతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# భద్రతానియమాలు బాధ్యతగా పాటించాలి

## -మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరెడ్డి

ప్రజాభూమిప్రతినిధి – నగరి

భద్రతానియమాలు బాధ్యతగా పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరెడ్డి అన్నారు. 37వ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఎంవీఐ కార్యాలయం వద్ద పాఠశాల, కళాశాలల బస్సు డ్రైవర్లు, సహాయకులు, రవాణా మేనేజర్లు, సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. బస్సులు నడిపే సమయంలో భద్రత పాటించకుంటే జరిగే ప్రమాదాలు, ఆపై ఎదురయ్యే పరిణామాలు, నష్టాలు వాటి గురించి వివరంగా తెలియాజేశారు. డ్యూటీలకు వచ్చే డ్రైవర్లు మనసు ప్రశాంతంగా పెట్టుకుని, డ్రైవింగ్ చేసినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనాలు, పాదచారులతో బాటు ఇతర రోడ్డు వాడుకదారులను దృష్టిలో ఉంచుకొని డ్రైవింగ్ చేస్తూ, ఎటువంటి ఆక్సిడెంట్లు జరగకుండా, వారు పనిచేసే సంస్థలకు, ఇతరులకు ఎటువంటి నష్టం జరగకుండా, మంచి డ్రైవింగ్ పద్ధతులను పాటించాలన్నారు. అసిస్టెంట్ మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ హిమశేఖర్ విద్యార్థులను రవాణా చేసేటప్పుడు రహదారి భద్రత ఎలా ఉండాలో డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యేసురత్నం, డ్రైవర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫ్లెమింగో ఫెస్టివల్ కు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయశ్రీ

### - ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఇతర మంత్రులను కూడా ఆహ్వానం పలికిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే





ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నేలపట్టు, సూళ్లూరుపేట, భీములవారిపాలెం ప్రాంతాల్లో ఈ నెల 10, 11 తేదీల్లో ఆహ్లాదకర వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ కు రావాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, ఆనం రామ నారాయణ రెడ్డి, రామ్ ప్రసాద్ రెడ్డి, సవిత, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్ లకు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట కూటమి నాయకులతో కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు మంత్రులను ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ఫ్లెమింగో ఫెస్టివల్ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ రఫీ, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, సూళ్లూరుపేట ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, సూళ్లూరుపేట నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్, బొమ్మన పళణి, టికే రవి, పచ్చ మాధవ నాయుడు, దొరవారిసత్రం మండల అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, సెల్వం తదితరులు ఉన్నారు.


# నగరి-దిండివనం అయ్యేనా సఫలం

- 19 యేళ్లుగా ఊరిస్తూ వస్తున్న రైల్వేలైన్ • రెండు రాష్ట్రాలు కలిపేందుకు 2006లో ప్రాజెక్టు ప్రకటన
- 2008లో నిధులు కేటాయింపు • భూసేకరణ, ప్రాజెక్టు వ్యయం పెరడగంతో తీవ్ర ఆలస్యం
- ప్రస్తుత బడ్జెట్‌లో కేంద్రం కేటాయించిన నిధులతో నగరిలో పనులు ప్రారంభం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

ఎంతో ప్రతిష్టాత్మకంగా 2006లో రైల్వేశాఖ ప్రకటించి దిండివనం ఉనగరి రైల్వేలైన్ ప్రాజెక్టు 19 యేళ్లుగా ప్రజలను ఊరిస్తూనే వస్తోంది. యేళ్ల తరబడి నత్తనడక నడుస్తూ వచ్చిన ఈ ప్రాజెక్టుకు ఈ




ఏడాది కేంద్ర బడ్జెట్‌లో రూ. 350 కోట్లు కేటాయించడం, టెండర్లు పూర్తవడంతో నగరి నుంచి రైల్వేలైన్ పనులు ప్రారంభమైంది. తమిళనాడు విల్లుపురం తిరువణ్ణామలై, వెల్లూరు నుంచి తిరువళ్లూరు జిల్లాకు రైలు మార్గాన్ని అనుసంధానం చేసేందుకు 2006లో రైల్వేశాఖ తిండివనంఉనగరి రైల్వే లైన్ ప్రాజెక్టును ప్రకటించింది. ఇందులో భాగంగా విల్లుపురం జిల్లోలోని దిండివనం నుంచి రేణిగుంట ఉ అరక్కోణం సెక్షన్‌లోని నగరి వరకు 184.5 కిలోమీటర్ల మేర కొత్త రైల్వేలైన్ నిర్మించేందుకు 2008లో 582.83 కోట్లు ప్రాజుక్టు వ్యయంగా నిర్ణయించి 2020లోపు పూర్తిచేసేందుకు రూ.20 కోట్ల నిధులు ఆ యేడాది విడుదల చేశారు. ఆ నిధులతో 6 కిలోమీటర్ల మేర పనులు జరిగినా ఆపై భూసేకరణలో సమస్యలు ఎదుర్కొంటూ వస్తున్న ఈ ప్రాజుక్టుకు ఆపై పెరిగిన వ్యయాలు అందుకు తగ్గ నిధుల కేటాయింపు అనే అంశం భారంగా మారింది. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చాక 2020 నాటికి పూర్తిచేయాలని టార్గెట్ పెట్టింది. వాలాజా రోడ్డు నుంచి రాణిపేట వరకు ఎలక్ట్రిఫికేషన్‌తో పాటు పట్టాల ఏర్పాటు పనులు వేగంగా జరిగాయి. ఆపై భూసేకరణ సమస్యతో పాటు నిధుల సమస్య వెంటాడి పనులు మందగించింది. 2024 నాటికి ప్రాజక్టు వ్యయం 3361 కోట్లకు చేరగా మార్చి 31, 2027 నాటికి పూర్తి చేయాలని టార్గెట్ నిర్ణయించారు. ఇప్పటివరకు 81శాతం భూసేకరణ పూర్తయింది.

**ఈ బడ్జెట్‌తో 33 కిలోమీటర్ల రైల్వేలైన్ నిర్మించే పనులు ప్రారంభం :** ప్రస్తుతం బడ్జెట్లో సంబంధిత టెండర్లు పూర్తవడంతో 33 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ నిర్మించేందుకు రైల్వేశాఖ సిద్ధమైంది. నగరి నుంచి పొదటూరుపేట వరకు 13 కిలోమీటర్లు, వాలాజా రోడ్డు నుంచి షోళింగర్ వరకు 20 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ నిర్మించనున్నారు. వీటికి సంబంధిత పనులు నగరిలో ప్రారంభమై వేగంగా జరుగుతోంది.



**22 స్టేషన్లను కలిపే మార్గం :** రైలు మార్గం దిండివనం, వెల్లిమేడుపేట, తెల్లార్, వంధవాసి, మాంబాక్కం, ఎరుమైవెట్టి, చెయ్యార్, ఇరుంగూర్, మామం డూరు, ఆరణి, తామరైపాక్కం, తిమిరి, ఆర్కాట్, రాణిపేట నుంచి వాలాజా రోడ్డు జంక్షన్ మీదుగా కొడక్కల్, షోళింగర్, ఆర్‌కే పేట, అత్తిమాంజేరిపేట, పళ్లిపట్టు, పొదటూరుపేట మీదుగా నగరి వరకు చేరుకుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోని నగరి వెళ్లేలా ప్లాన్ చేశారు. ఈ మార్గంలో 3 జంక్షన్లు, 13 క్రాసింగ్‌లు, 9 హాల్టులు ఉండే విధంగా పథకరచన చేశారు. 22 స్టేషన్లలో 18 కొత్తస్టేషన్లు రానున్నాయి. 26 మేజర్ వంతెనలు, 200 మైనరు వంతెనలు నిర్మించనున్నారు.



**ఈ ప్రాజెక్టు పూర్తయితే :** ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఇది దక్షణ రైల్వేలో మరో ముఖ్యమైన అనుసంధాన రైల్వే లైన్ అవుతుంది. ప్యాసింజర్, సరుకు రవాణా రైళ్లు విల్లుపురం నుండి అరక్కోణం లేదా చెన్నైకి రావలసిన అవసరం ఉ ఒడదు. వాలాజా రోడ్ నుంచి నగరి మీదుగా రేణిగుంట మార్గంలో వెళతాయి. ముంబై, ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. వాణిజ్య కార్యకలాపాలు కూడా వద్ధి చెందుతాయి. దిండివనం, రాణిపేట, శోళింగర్ నుండి నగరి వరకు ప్రయాణించే ప్రజలకు ప్రయాణం సులభతరం అవుతుంది. ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

# విద్యార్థులకు కౌన్ బనేగా ఛాంపియన్షిప్ క్విజ్ పోటీలు

### హాజరైన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు -క్విజ్ పోటీల ద్వారా చదువులో ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

### విద్యార్థుల సృజనాత్మకత మెరుగు - డిప్యూటీ డిఇఓ



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల నందు కౌన్ బనేగా ఛాంపియన్షిప్ క్విజ్ పోటీలు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కిస్ పోటీలకు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాశాఖ డిప్యూటీ డిఇఓ జి.సనత్ కుమార్, మండల విద్యాశాఖ అధికారిని కాంచనమ్మ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు హాజరయ్యారు. ముందుగా కౌన్ బనేగా ఛాంపియన్షిప్ క్విజ్ పోటీలను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ..రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో గూడూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 250 మంది విద్యార్థులు హాజరవ్వడం జరిగిందని, ఈ క్విజ్ పోటీలను ఆన్లైన్ ద్వారా నిర్వహించడం జరిగిందని మండల పరిధిలోని విద్యార్థులు ఆసక్తిగా..పాల్గొనడం జరిగిందన్నారు. ఈ క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులకు చదువులో సాంకేతికత, ఆత్మవిశ్వాసం, నైపుణ్యం, సృజనాత్మకత పెరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా విద్యార్థులకు వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని విద్యార్థుల భవిష్యత్తుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు క్విజ్ పోటీలు దోహదం.మండల విద్యాశాఖ అధికారి కాంచనమ్మ. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కౌన్ బనేగా ఛాంపియన్షిప్ క్విజ్ పోటీలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం చేస్తాయని, స్కూల్ పిల్లలలో జనరల్ నాలెడ్జ్, మ్యాథ్స్, సైన్స్, రీజనింగ్ వంటి విషయాల పై అవగాహన పెంచడానికి నిర్వహించే ఆన్‌లైన్ క్విజ్ పోటీలు ఉపయోగ పడతాయన్నారు. చదువులో ఆసక్తి పెరుగుతుంది అని పోటీ పరీక్షలకు అలవాటు వస్తుంది, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, సర్టిఫికెట్ స్కూల్ రికార్డ్‌కు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును మరింత తీర్చేదిద్దేందుకు ఇటువంటి పోటీ పరీక్షలు దోహద పడతాయన్నారు. చిన్ననాటి నుండే పోటీ పరీక్షలలో పాల్గొనేలా విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. పోటీ పరీక్ష ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి క్విజ్ పోటీ పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారులు అభినందించారు...

# కోట మండలం తాత్కాలిక ఎంపీపీగా సౌజన్య రెడ్డి బాధ్యతలు స్వీకరణ



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండల తాత్కాలిక ఉపాధ్యక్షురాలుగా గూడలి బిట్ 1 ఎంపీటీసీ, ఉప ఎంపీపీగా ఉన్నా..వేమారెడ్డి సౌజన్య రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కోట మండలం ఎంపీపీగా పనిచేస్తున్న అంజమ్మ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ క్రమంలో కోట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న సమావేశ మందిరంలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు మధ్య వేమారెడ్డి సౌజన్య రెడ్డి, ప్రమాణ స్వీకారం జరిగింది. మండల అభివృద్ధి అధికారి దిలీప్ కుమార్ నాయక్ ఎంపీపీ ఆఫీసులో ఆమె చేత ప్రమాణం స్వీకారం చేయించారు. అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తాత్కాలిక ఎంపీపీ వేమారెడ్డి సౌజన్య రెడ్డిని ఘనంగా సత్కరించారు. శాలువాలు పుష్పగుచాలు పూల మాలికలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి దిలీప్ కుమార్ నాయక్, వైసిపి కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, యరటపల్లి మధుసూదన్ రెడ్డి, కోట మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు షేక్ రేష్మ, నేదురుమల్లి.హరీష్ చంద్రారెడ్డి, నాగూర్ రెడ్డి, పల్లెమల్లు విజయ సారధి రెడ్డి, నరమాల రమణయ్య, చెవూరు, నాగయ్య, జడ్పిటిసి కోటయ్య, ఉప ఎంపీపీ శేషయ్య గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ ఆములూరు.నాగార్జున, మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి పాముల.సురేంద్ర, వైసీపీ ఎంపీటీసీ లు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# పిచ్చాటూరు మండలంలో ఉపాధ్యాయుల సమీక్ష సమావేశం

### - విద్యా కార్యక్రమాల అమలుపై కీలక ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

పిచ్చాటూరు మండల విద్యా కార్యాలయంలో గురువారం మండల విద్యాధికారి హేమ మాలిని ఆధ్వర్యంలో అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులకు సంబంధించిన ఉపాధ్యాయ సమాచార వివరాలను పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాజరు విషయంలో నిర్లక్ష్యం లేకుండా క్రమబద్ధత తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అలాగే ట్యాబ్ పరికరాల ద్వారా నిర్వహించే విద్యా కార్యక్రమాలను అన్ని పాఠశాలలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయిలో శాస్త్ర ప్రదర్శనను ఘనంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు పంపిణీ చేయనున్న పాదరక్షల కొలతలను ఎస్.ఆర్.కే.వి.ఎం. మొబైల్ అనువర్తనంలో నమోదు చేయాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని బోధన మరింత మెరుగుపరచాలని, నిరంతర మూల్యాంకన పరీక్షల మార్కులను ఆన్‌లైన్‌లో త్వరగా నమోదు చేసి పూర్తి చేయాలని తెలిపారు. మౌలిక చదువు, సంఖ్యా నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికా కార్యక్రమాలు, రోజువారి బోధనా కార్యాచరణను రూపొందించి నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఇనగలూరు, సుబ్బానాయుడు కండ్రిగలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

### -వైద్యాధికారి డాక్టర్ ఎం.సుధీర్ కుమార్



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

టీటీడీకి చెందిన తిరుపతి వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తి మండలంలోని ఎంపేడు పిహెచ్సీ పరిధిలో గల ఇనగలూరు, సుబ్బానాయుడు కండ్రిగ గ్రామాల్లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ ఎం.సుధీర్ కుమార్




తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా..రాహుల్ రాజ్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచ్ సుబ్బమ్మ, పంచాయతీ కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, నందిని, సూపర్వైజర్ ఆదిలక్ష్మ, హెల్త్ అసిస్టెంట్ మధుమోహన్, ఎంఎల్ హెచ్ పి ఓజశ్విని, ఏఎన్ఎంలు జ్యోతి, శ్రీదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

# నాయుడు పేటలో సినిమా యాక్టర్ ల సందడి



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడు పేట పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఆర్ యక్స్ 100 హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్, యాంకర్ అనసూయ భరద్వాజ్ కలిసి హాజరయ్యారు. వీరు వస్తారని ముందే తెలిసి జనాలు పెద్ద సంఖ్యలో మాల్ వద్దకు చేరుకోవడంతో అక్కడ మంచి రద్దీ కనిపించింది. జనాభా అధిక సంఖ్య లో హాజరు కావడం వల్లన తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పట్టణంలో ఇండియన్ బ్యాంకుకు ఎదురుగా న్యూ మైత్రి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆర్ఎక్స్ 100, మంగళవారం సినిమా హీరోయిన్ పాయల్ రాజ్ పుత్, బుల్లితెర వెండితెర యాంకర్, క్యారెక్టర్ ఆర్టిస్ట్, అనసూయలు విచ్చేశారు. వారి రాకలతో నాయుడుపేటలో సందడి వాతావరణం ఏర్పడింది. మైత్రి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో భారీగా పాల్గొన్న నాయుడుపేట ప్రజలు, సంక్రాంతి పండుగల సమయాలలో సినీ యాక్టర్స్ ల రాక తో నాయుడుపేటలో సందడి నెలకొంది...

# చంద్రగిరి లో కెనరా బ్యాంక్ నూతన భవనం ప్రారంభం..!

### - అత్యాధునిక సౌకర్యాలతో ఖాతాదారులకు మెరుగైన సేవలు..




ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి పంచాయతీ పరిధిలోని అరుణ కాలనీలో ఉన్న కెనరా బ్యాంక్ శాఖ, నూతన భవనం ప్రారంభోత్సవం జరిగింది. మారుతున్న కాలానికి అనుగుణంగా, పెరుగుతున్న ఖాతాదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ విశాలమైన శాఖను గురువారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నతాధికారులుగా కెనరా బ్యాంక్ సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ ఐ. పాండురంగ మిత్తంతాయ, తిరుపతి రీజనల్ ఆఫీస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ యు. రామమోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి శాఖ మేనేజర్ ఏమినేని గోపయ్య పాల్గొని అతిథులకు సాదర స్వాగతం పలికారు. గత పదేళ్లుగా ఖాతాదారుల నమ్మకాన్ని పెంచుకుంటూ నిరంతరంగా అభివృద్ధి చెందిందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన శాఖలో ఖాతాదారులు వేచి ఉండటానికి విశాలమైన హాల్. వేగవంతమైన లావాదేవీల కోసం ప్రత్యేక కౌంటర్లు. అధునాతన డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాలు మరియు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు అందుబాటులోకి వచ్చాయి. సిబ్బందికి, ఖాతాదారులకు మధ్య సమన్వయం పెంచేలా సాంకేతిక మార్పులు చేశామని, ఈ నూతన భవనం ద్వారా పరిసర ప్రాంత ప్రజలకు మరింత వేగంగా బ్యాంకింగ్ సేవలు అందుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, స్థానిక ప్రముఖులు మరియు ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గున్నపాటి పాలెం లో కోడి పందాల స్థావరాలపై పోలీస్ దాడి

### ముగ్గురు వ్యక్తులు,రెండు కోళ్లు స్వాధీనం

### రెండు ఆటోలు, నాలుగు బైకులు స్వాధీనం



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలో కొత్త ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే నాగరాజు, మూడురోజుల్లోనే తన దూకుడు చూపించారు. గున్నపాటి పాలెం గ్రామంలో కోడి పందాల స్థావరాలపై ప్రత్యేక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. రెండు కోళ్లు, రెండు ఆటోలు,నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, పేకాట,కోడి పందాలు,అక్రమ కార్యకలాపాలు లాండ్ ఆర్డర్‌ను అతిక్రమిస్తాయని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శిక్షతోపాటు జరిమానా విధించి, కోర్టుకు హాజరు పెడతామని తెలిపారు. ప్రజల శాంతి భద్రతకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని హెచ్చరించారు. ఈ చర్యల పట్ల మండల ప్రజలు ఎస్సై నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు. కొత్త ఎస్సై దూకుడు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. గున్నపాటి పాలెం గ్రామంలో పోలీసులు చేసిన దాడి ప్రజలకు భరోసా కలిగించింది. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎస్సై స్పష్టం చేశారు.

## ధర్మవరంలో బీజేపీలోకి పలువురు ప్రముఖుల చేరిక

❖ ప్రజల కోసం పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమే : సంధి రెడ్డి శ్రీనివాసులు ❖ ధర్మవరంలో ప్రజల విశ్వాసానికి ప్రతీకగా సత్యకుమార్ యాదవ్ : హరీష్ బాబు ❖ ఈవీఎం విమర్శలు ఓటమి నిరాశ ఫలితం: హరీష్ బాబు





ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం, ఎమ్.చెర్లోపల్లి గ్రామానికి చెందిన వెంకట చౌదరి, నల్ల బోయినపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి వారి స్నేహితులు, సన్నిహితులు, మిత్రబృందం గురువారం బీజేపీలో చేరే కార్యక్రమాన్ని ఆర్కే ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. అంతకు ముందు తాసిల్దార్ కార్యాలయం నుంచి వందలాదిమంది బిజెపి కార్యకర్తలతో బైక్ ర్యాలీ ఈ ర్యాలీని ఆర్కే ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన నాయకులు, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన వెంకట చౌదరి, వెంకటేశ్వర రెడ్డి మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వానికి ఆకర్షితులై బీజేపీలో చేరడం అభినందనీయం. ఇది ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల విశ్వాసానికి ప్రతీక" అని అన్నారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో సాగిన దుర్వ్యవస్థ పాలనతో ప్రజలు విసిగిపోయారని, భూ కబ్జాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, వడ్డీ వ్యాపారాలు వంటి అన్యాయ పాలన నుంచి ప్రజలు విముక్తి కోరారని అన్నారు. ఆ పరిస్థితుల్లో ప్రజలు సత్యకుమార్ యాదవ్ గారిని గెలిపించి ధర్మవరాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకువచ్చారని తెలిపారు. కేతిరెడ్డి వెంకట్రాంరెడ్డి గారు 2019–24 మధ్య ఏ అభివృద్ధి చేయలేదని, రైతులకు సాగునీరు ఇవ్వలేదని విమర్శించారు. ఈవీఎంలపై చేస్తున్న విమర్శలు రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని, అదే ఈవీఎంలతో 2019లో గెలిచిన విషయం మరిచిపోతున్నారని విమర్శించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు పీఏబీఆర్ కాలువ మరమ్మతులకు రూ.29 లక్షలు మంజూరు చేయించారని, పది రోజుల్లో తాడిమర్రి మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందించేందుకు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే పీఏబీఆర్ – హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల ద్వారా కొత్త లైన్ ఏర్పాటు చేసి అన్ని మండలాలకు నీరు అందించే చారిత్రాత్మక ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ క్రమంలో చెరువుల పునరుద్ధరణ, సాగునీటి విస్తరణ, రైతులకు నీటి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా ఆర్ డి ఎస్ ఎస్ పథకం కింద రూ.56.58 కోట్లతో విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, వ్యవసాయానికి 595 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, జలజీవన్ మిషన్ కింద రూ.43.1 కోట్లతో తాగునీటి సరఫరా పనులు, వేసవిలో నీటి కొరత లేకుండా 39 బోర్లు తవ్వకం, సి ఆర్ ఐ ఎఫ్ పథకం కింద రూ.140 కోట్ల విలువైన రోడ్ల ప్రతిపాదనలు, పల్లె పండుగ కింద బీటీ మరియు సీసీ రోడ్ల నిర్మాణాలు, ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో రూ.4 కోట్లతో డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు, ఆసుపత్రి మౌలిక వసతుల అభివృద్ధి, పెండింగ్ గృహాలకు రూ.35.04 కోట్లు మంజూరు, పి ఎం ఏ వై 2.0 కింద 1252 కొత్త ఇళ్లు, పాఠశాలల అభివృద్ధికి రూ.2.41 కోట్లు, హాస్టళ్ల అభివృద్ధి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 530 మందికి రూ.7.08 కోట్ల సహాయం, రైతుల కొరకు బత్తలపల్లి మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం, ధర్మవరం పట్టణంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల నమ్మకాన్ని సంపాదించిన నాయకుడు మంత్రి సత్యకుమార్ యాదవ్ ని హరీష్ బాబు అన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ ఈ దేశంలో చాలా పార్టీలు కేవలం తమ కుటుంబాల కోసమే పనిచేస్తాయని, కానీ దేశ ప్రజల కోసమే అంకితభావంతో పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న ప్రజలందరి సంక్షేమం కోసం పనిచేస్తున్న పార్టీ బీజేపీ అని, ప్రపంచం గర్వించేలా దేశాన్ని నడిపిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ గారని తెలిపారు. బీజేపీలో కిందస్థాయి కార్యకర్తలుగా మొదలుపెట్టిన వారు ఈ దేశంలో ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఎదిగారని, కింద స్థాయి నుంచి నాయకత్వం ఇచ్చే పార్టీ బీజేపీ ఒక్కటేనని గర్వంగా చెప్పుకోవచ్చని అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నేపథ్యం ఒక పేదింటి బిడ్డదని, పేదల కష్టం పేదలకే తెలుసునని, అందుకే ఆయన ధర్మవరంలోని ప్రతి ఒక్కరి కష్టాన్ని అర్థం చేసుకుని పనిచేస్తున్నారని అన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు చేస్తున్న ప్రయత్నాలు, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు సహాయం, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులు చెల్లించడం వంటి చర్యలు ఆయన పేదల పట్ల ఉన్న నిజమైన ప్రేమకు నిదర్శనమన్నారు. ఈ విధంగా ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజల నమ్మకాన్ని సంపాదించిన నాయకుడు మంత్రి సత్యకుమార్ యాదవ్ ని సభలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.



## సంక్రాంతికి ముందే స్వచ్ఛత సందేశం: ఊడవ గండ్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

ప్రజా భూమి తొండూరు:

సంక్రాంతి పండుగను శుభ్రతతో స్వాగతించాలనే ఉద్దేశంతో తొండూరు మండలం ప్రజా భూమి పరిధిలోని ఊడవగండ్ల గ్రామపంచాయతీలో స్వచ్ఛ సంక్రాంతి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారుల ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించడంతో పాటు, పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేశారు. చెత్త దిబ్బలను జేసీబీ సహాయంతో తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని, గ్రామాభివృద్ధికి ఇది కీలకమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.వి. శశికాంత్ రెడ్డి గారి అభిమానులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ చర్యలు గ్రామంలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకమైన శుభ్రత వాతావరణాన్ని తీసుకువచ్చాయి.





## ఎస్.డి.జి.ఎస్. కళాశాలలో మెగా ట్రీ ప్లాంటేషన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్. కళాశాలలో "మెగా ట్రీ ప్లాంటేషను కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కమిటీ అధ్యక్షులు రేవూరి చంద్ర మోహన్, కార్యదర్శి బైసాని రాంప్రసాద్, ఉపాధ్యక్షులు దాసా సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్, ఎన్.ఎస్.ఎస్.విద్యార్థులు, అధ్యాపక బృందం సమిష్ట సహకారంతో కళాశాల అవరణలో 500 మహోగని మొక్కలను నాటడం జరిగిందని తెలిపారు. పట్టణంలో కళాశాల ఆవరణలో ఇంత పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం ఇదే తొలిసారి కావడం విశేషమన్నారు. చెట్లు నాటడం వలన కళాశాల ఆవరణకే కాకుండా పట్టణ ప్రజలకు కూడా శుద్ధమైన గాలి, అరోగ్యకరమైన జీవితం లభిస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షంచాల్సిన బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. చెట్ల నరుకుడు తగ్గించాల్సిన అవసరం ఉందని, అక్రమంగా చెట్లు నరికే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు రావాలని వక్తలు డిమాండ్ చేశారు. భావితరాల మనుగడ కోసం విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్ తో పాటు ఎన్ఎస్ఎస్ అధికారి రాజన్న, ఎన్.సి.సి.అధికారి ఫణీంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'పురం' అభివృద్ధికి మరో కీలక అడుగు

-70 అడుగుల రైల్వే రోడ్డు పనులకు శ్రీకారం

-భూమిపూజ చేసిన చైర్మన్, బాలయ్య పీఏలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రైల్వే రోడ్డు విస్తరణ పనులు బాలయ్య సారథ్యంలో ప్రారంభించామని, పురం అభివృద్ధికి మరో కీలక ముందడుగు వేశామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, బాలయ్య పీఏలు డాక్టర్ సురేంద్ర, వీరయ్యలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో కీలకమైన 70 అడుగుల రైల్వే రోడ్డు విస్తరణ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్నోళ్లుగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ భారాన్ని తగ్గించడంతో పాటు, వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి ఈ రహదారి మైలురాయిగా నిలవనుందన్నారు. హిందూపురం అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాలను దశలవారీగా మెరుగుపరుస్తామని తెలిపారు. రోడ్డు పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు కొంతకాలం ట్రాఫిక్ మార్పులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్ట ణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, టిడిపి నాయకులకుతో పాటు పలువురు కౌన్సిలర్లు, జనసేన ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డి వాగు గ్రామంలో ప్రజా దర్బార్ సమస్యల పరిష్కారానికి వేదిక

ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ధర్బార్

గ్రామస్థులు తరఫున వినతి పత్రం సమర్పించనున్న నెల్లమల్లి ముత్తురాజా


ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



ఆరూరు గ్రామ ప్రజలకు ఒక ముఖ్యమైన సమాచారం.కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనలో భాగంగా శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం తిమ్మారెడ్డివాగు గ్రామంలో జరగనుంది. గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మండలం ఆరూరు పంచాయతీ ప్రజలు సమన్వయంతో హాజరు కావాలని గ్రామ ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో సమర్పించు కోవాలని గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి కోరారు.రెవిన్యూ సమస్యలు ప్రధానంగా,పెన్షన్ సమస్యలు,త్రాగునీరు సమస్యలు గ్రామస్థుల ప్రధాన విన్నపంగా నిలుస్తున్నాయి.ఆరోగ్య సమస్యలు, వైద్య సదుపాయాల లోపం కూడా వినతి పత్రంలో ప్రస్తావించబడతాయి.గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తరాజ సమక్షంలో వినతి పత్రం సిద్ధమైంది.ఎమ్మెల్యేకు ప్రజల తరఫున వినతి పత్రం అందించవలసిందిగా ముత్తు రాజా ఆరూరు పంచాయతీ గ్రామ ప్రజలను కోరారు.ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతుంది. సంక్షేమ పాలనలో భాగంగా ప్రజా దర్బార్ ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తుంది అని అన్నారు.గ్రామస్థులు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా దర్బార్ వేదికగా గ్రామస్థులు ఏకమై తమ విన్నపాలను సమర్పించనున్నారు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరనున్నారు.గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రజల తరఫున గళమెత్తనున్నారు.నెల్లమల్లి ముత్తరాజ ప్రజల సమస్యలను స్పష్టంగా వివరించనున్నారు.ప్రజల తరఫున సమర్పించిన వినతి పత్రం అధికారుల దృష్టిని ఆకర్షించనుంది.ప్రజా దర్బార్ వేదికలో ప్రజల హాజరు విశేషంగా ఉండనుంది.సంక్షేమ పాలనలో భాగంగా ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తమవుతుంది.చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆదేశాల మేరకు ఈ సమాచారం అందించబడింది.ఆరూరు గ్రామ ప్రజలకు ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమం గ్రామస్థుల సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా నిలవనుంది.ఇట్లు ఆరూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తు రాజా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## జిల్లాల్లో అభివృద్ధి పనుల కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి సామినేని ఉదయభాను వినతి

వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ ..అడిగిన పదిగంటల్లోనే సుమారు 5 కోట్ల రూపాయల నిధులు పంచాయతీ డిపార్ట్మెంట్ ద్వారా మంజూరు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జిల్లాలోని పలు నియోజకవర్గాల్లోని పనులకు సంబంధించి ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందించారు. వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ సుమారు ఐదు కోట్ల నిధులను పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా మంజూరు చేశారు. వెలగపూడి సచివాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణి దెల పవన్ కళ్యాణ్ను ఎన్టీఆర్ జిల్లా జనసే న పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను మర్యాదపూర్వకంగా కలిశారు. జగ్గయ్యపేట తిరువూరు నియోజకవర్గ లోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువస్తూ సమస్యలను వినతిపత్రం ద్వారా అందించారు.జగ్గయ్యపేట నియోజకవర్గం ముక్త్యాల - కాకతీయ కాలనీ కొరకు రూ 2.00 కోట్లతో ఎస్ ఏ ఎస్ సి ఐ నిధుల ద్వారా BT రోడ్డు మంజూరు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో వివిధ పంచాయతీల సీసీ రోడ్ల అభివృధి కొరకు వికసిత్ భారత్ జి రామ్ జి గ్రాంట్ ద్వారా రూ.2.00 కోట్లు మంజూరు.తిరువూరు నియోజకవర్గం, గాదెవరివారిగూడెం పంచాయతీలో సీసీ రోడ్ల కొరకు వికసిత్ భారత్ జి రామ్ జి గ్రాంట్ ద్వారా రూ 75.00 లక్షలు సత్వర మంజూరు.జగ్గయ్యపేట నియోజవర్గంలో వికసిత్ భారత్ జి రామ్ జి గ్రాంట్ ద్వారా 33 గోకులం షెడ్లు మంజూరు._ఈ సందర్భంగా ఉదయభాను జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అడిగిన వెంటనే సుమారు రూ.5.00 కోట్ల అభివృధి పనులకు నిధులు విడుదల చేయడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాజ్యాంగమే మా రక్షణ

-మతదాడులు అపండి

-కొర్రకోడు ఘటనకు నిరసన కొవ్వొత్తుల శాంతి ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

దేశంలో శాంతిని చీల్చివేస్తూ, మత విద్వేషాలను రెచ్చగొడుతూ, రాజ్యాంగాన్ని కాలరాస్తున్న దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని హిందూపురం క్రైస్తవులు అవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఇకనైనా అపాలని, మౌలిక హక్కులను పరిరక్షంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని స్పష్టం చేశారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ గురువారం మతం పేరుతో దాడులు చేస్తే మౌనంగా ఉండం, రోడ్డెక్కుతాం, "మతోన్మాదం నశించాలి", క్రైస్తవులపై దాడులు ఆపాలి, న్యాయం కావాలి, రాజ్యాంగ హక్కులు కాపాడాలి అని గర్జిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీలో నినాదాలు హోరెత్తాయి. ఈ కార్యక్రమంలో సందర్భంగా అల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, అనంతపురం సమీపంలోని కొర్రకోడులో క్రైస్తవ సువార్తికులపై జరిగిన దారుణమైన దాడి దేశ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడేనని పేర్కొన్నారు. సువార్తికులు ప్రయాణిస్తున్న బస్సును ధ్వంసం చేసి, అమాయక ప్రజల్లో భయాన్ని నింపిన మతోన్మాద చర్యలను తీవ్రంగా ఖండించారు. దోషులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమే ఉండదని హెచ్చరించారు. మతోన్మాదులు రాజకీయ లబ్ధి కోసం మతాల మధ్య చిచ్చు పెట్టి, శాంతియుతంగా జీవిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి తన అత్మ ప్రబోధానుసారం మతాన్ని అనుసరించే, ప్రకటించే హక్కును కల్పించినప్పటికీ, కొద్దిమంది అతివాద శక్తులు ఆ హక్కులను కాలరాస్తున్నాయని అవేదన వ్యక్తం చేశారు. అనంతరం దేశంలో ప్రతి పౌరుడు భయం లేకుండా, స్వేచ్ఛగా తన మతాన్ని అనుసరిస్తూ జీవించే పరిస్థితులు కల్పించాలని భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరించాలని తహసీల్దార్ వెంకటేష్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఎన్. సూర్యప్రకాష్, ఇజ్రాయెల్, సాల్మన్ రాజ్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, పాస్టర్లు దేవరాజ్. అరుణ్ కుమార్, అంజనేయులు, రూబేన్, మింటూ మనోజ్, డానియల్, డేవిడ్, శ్యామ్ బాబుతో పాటు అనేక సంఘాల పాస్టర్లు, పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. |





## విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

-ఆర్మీ అధికారి బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని వివేకానంద మిలీనియం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మరియు సమన్వ యోత్సవ్ (ఆపరేషన్ సింధూర) కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. పాఠ శాల కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆర్మీ అధికారి బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్, హిందూపురం డీఎస్పీ కె.వి. మహేష్ హాజరయ్యారు. ఎన్‌సీసీ విద్యార్థులు బ్యాండ్ మేళాలతో కవాతు చేస్తూ ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది సమక్షంలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల విన్యాసాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్ మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితుల్లో విద్య ఎంతో విలువైనదని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు.విద్యాభివృద్ధితోనే సమాజ అభివృద్ధి, తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన విద్యాబోధనతో పాటు సమాజ సేవపై అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. యువత సైనిక దళాల్లో చేరి దేశ రక్షణకు సేవలందించాలని పిలుపునిచ్చారు. డీఎస్పీ కె.వి. మహేష్ మాట్లాడుతూ, చదువు మన వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ హితానికి ఉపయోగపడాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనను శ్రద్ధగా విని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. వివేకానంద మిలీనియం పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా దేశ సేవలో భాగంగా



ఆర్మీలో విధులు నిర్వర్తిస్తూ పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన సైనికుడు మురళి నాయక్ తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగప్ప, హెడ్మాస్టర్ హరీష్ బాబు, డైరెక్టర్ ఐశ్వర్య, రిటైర్డ్ ఆర్డీవో విశ్వనాథ్, పూలకుంట సర్పంచ్ మంజునాథ్, ద్వారకనాథ్ వినయ్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో "ఆపరేషన్ సింధూర్ వీరుడి" హృదయ స్పందన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆపరేషన్ సింధూర్‌లో కీలక పాత్ర పోషించిన బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్ గురువారం స్థానిక భవిత కేంద్రాన్ని సందర్శించారు. దివ్యాంగ చిన్నారులతో ముచ్చ టించి ప్రతిభను ప్రశంసిస్తూ మానవత్వానికి నిదర్శ నంగా నిలిచారు. ముందుగా మండల విద్యా శాఖ తరఫున మండల విద్యాధికారి డాక్టర్ ఏ.హెచ్. గంగప్ప బ్రిగేడియర్‌కు ఘన స్వాగతం పలికారు. భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. "దేవుడితో సమానం" – బైసాని రాంప్రసాద్భవిత కేంద్రానికి ఆస్థాన దాత బైసాని రాంప్రసాద్ మాట్లాడుతూ, దివ్యాంగ చిన్నారులు దేవుడితో సమానమని, వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. "బాధపడొద్దు... ప్రోత్సహించండి" – బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్ మాట్లాడుతూ, పిల్లలు దివ్యాంగులుగా పుట్టారని ఎవ్వరూ బాధపడాల్సిన అవసరం లేదని, సరైన శ్రద్ధ, శిక్షణతో వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు సూచించారు.కార్యక్రమం ముగింపులో మండల విద్యాశాఖ, భవిత కేంద్రం తరఫున బ్రిగేడియర్ రాజేష్ భాస్కర్ ఘనంగా సన్మానించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు.

## సూళ్లూరుపేటలో ఎమ్మెల్యే ఆద్వర్యంలో ప్రజా దర్బార్



ప్రజాభూమిప్రతినిధి(జేమ్స్) - సూళ్లూరుపేటరూరల్

సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పిజిఆర్ఎస్ - ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే ప్రజల నుండి ప్రత్యక్షంగా వినతులు స్వీకరించనున్నారు అని సూళ్లూరుపేట నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు, వినతులతో వచ్చే ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సిబ్బంది కోరారు.


Pinted by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

## కూనవరంలో సాపిరెడ్డి వారి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



**ప్రజాభూమి ప్రతినిధి - ఉప్పలగుప్తం**

అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం కూనవరంలో సాపిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వర మెడికల్ షాపు ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున రక్తదాన శబిరాన్ని ఏర్పాటు చేశారు. సుబ్రహ్మణ్యం పుట్టిన రోజు సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ పి ఎస్ శర్మ డాక్టర్ తోట సందీప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆకుల బుజ్జి స్థానిక నాయకులు గ్రామస్తులు యువకులు బారి సంఖ్యలో శిబిరంలో పాల్గొన్నారు .140 మంది కి పరీక్షలు నిర్వహించారు. 46 మంది రక్త దానం చేసారని తెలిపారు,

## వాగు రాముకు సాయిబాబా భక్త బృందం ఘన సన్మానం



**ప్రజా భూమి ప్రతినిధి - ఏలేశ్వరం**

మండల కేంద్రమైన ఏలేశ్వరం లోని లింగవరం కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ బృందం ఆలయ ఆవరణలో వాగు రాము ని గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ భక్త బృందం వారు మాట్లాడుతూ శిరిడి సాయిబాబా ఆలయం అభివృద్ధి కోసం రాము ఎంతగానో కృషి చేశారని,తన వంతు సహాయ సహకారాలు అందించి మహొన్నత వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించడం జరిగిందని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో చల్ల గణేశ్వరరావు,నీలి అబ్బులు,వానపల్లి పార్వతి, కళ్యాణి, తేలు పద్మ,కే పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహించాలి : జేపీసీ జర్నలిస్టు బృందం



**ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**

రాజమండ్రి ప్రెస్ క్లబ్ గత ఏడు సంవత్సరాల కాలంగా ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించకుండా నిరంకుశ వైఖరి అవలంబిస్తున్న ప్రస్తుత పాలకవర్గానికి వ్యతిరేకంగా ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం ప్రెస్ క్లబ్ ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరసన దీక్షలో పాల్గొన్న జర్నలిస్టులు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ సభ్యత్వ నమోదు ప్రభుత్వ యంత్రాంగం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈడీల నుండి ఆదివారాలపై ప్రచారం చేపట్టాలని కోరుతూ జేపీసీ సభ్యులు రీలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. గురువారం గణేష్ చౌక్ లో ఉన్న రాజమండ్రి ప్రెస్ క్లబ్ వద్ద స్థానిక కార్పొరేటర్ ద్వారా పార్వతి సుందరి దీక్షలు చేపట్టి సభ్యులకు పూలదండలు వేసి దీక్షలో కూర్చోబెట్టరు.

## నేడే రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్



**ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**

తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో జనవరి 9వ తేదీ ( శుక్రవారం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్రప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేళాలో కిసాన్ మార్ట్, అద్వైత ఆగ్రోస్, అపోలో ఫార్మసీ, నవతా మరియు పేటిఎమ్ కంపెనీలోని పలురకాల పోస్ట్ ల భర్తీకొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని ఆయన తెలిపారు. ఐ టీ ఐ, డిప్లొమా, నుండి ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన, అనుభవం ఉన్న లేదా ఆశక్తి గల 19 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకా శాలు కల్పిస్తామని చెప్పారు.ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://tinyurl.com/jf1may25 లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమే, ఆధార్ మరియు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో పుష్య బహుళ పంచమి పూజలు

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి స్థానికంగా శ్రీ శోభనాచల గట్టుపై విరాజిల్లుతున్న స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో గురువారం పుష్యమాసం బహుళ పంచమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలాభిషేకం, స్నపన, అలంకరణ, సహస్రనా మార్చన, అష్టోత్తర శతనామావళి వంటి దైవారాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసామూర్తి నీరాజన, మంత్రపుష్ప తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ పవిత్ర పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు.

### పోస్ట్-హార్వెస్ట్ ప్రాసెసింగ్, ఎగుమతి మార్కెట్ అనుసంధానాలపై

# మిర్చి ఎఫ్పీఓలను బలోపేతం చేసే శిక్షణ కార్యక్రమం

- పోస్ట్-హార్వెస్ట్ ప్రాసెసింగ్, ఎగుమతి మార్కెట్ అనుసంధానాలపై
- మిర్చి ఎఫ్పీఓలను బలోపేతం చేసే శిక్షణ కార్యక్రమం




**ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**

ఆంధ్రప్రదేశ్ బల్లారి జిల్లాకు చెందిన మిర్చి ఆధారిత రైతు ఉత్పత్తిదారుల సంఘాలు తమ పాలనా వ్యవస్థను బలోపేతం చేసుకోవడం, పంటతరువాత నిర్వహణ పద్ధతులను మెరుగుపరచడం, అంతర్జాతీయ నాణ్యత మరియు ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధమవ్వడం లక్ష్యంగా సీఐఐ ఫౌండేషన్, ఓర్లా ఇండియా లిమిటెడ్ మరియు ఐసీఏ ఆర్‌ఉజాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనా సంస్థ సంయుక్తంగా మూడు రోజుల సామర్థ్య వృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఈ రోజు ప్రారంభించాయి. ప్రారంభ సమావేశం రిజిస్ట్రేషన్తో మొదలై, డా. బి. హేమ, శాస్త్రవేత్త, పంటతరువాత నిర్వహణ, విలువ జోడింపు విభాగం, శిక్షణ కోర్సు డైరెక్టర్ స్వాగత ప్రసంగం చేశారు. అనంతరం డా. కె. సుమన్ కల్యాణి, ప్రధాన శాస్త్రవేత్త పీహెచ్పీఏ మరియు కోఉకోర్స్ డైరెక్టర్ కార్యక్రమ అవలోకనాన్ని వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. ఎం. శేషు మాధవ్, డైరెక్టర్, శాస్త్రీయ సాగు విధానాలు, బలమైన పంటతరువాత నిర్వహణ వ్యవస్థలు భారతీయ మిర్చిని దేశీయంగా, అంతర్జాతీయంగా ఉన్నత మార్కెట్లలో స్థిరపరచడానికి కీలకమని అన్నారు. శిక్షణలో పాల్గొన్న ఎఫ్పీఓ నాయకులు ఉత్తమ పద్ధతులను అవలంబించి, ఇతరులకు మార్గదర్శకులుగా నిలవాలని ఆయన సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న డా. ఈ. కరుణ శ్రీ, ప్రొఫెసర్, ఉద్యానవన కళాశాల, డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, బలమైన ఎఫ్పీఓ పాలన, సర్టిఫికేషన్ మార్గాలు మరియు సమూహ మార్కెటింగ్ వ్యూహాల ద్వారా రైతుల ఆదాయం పెరుగుతుందని వివరించారు. అంతర్జాతీయ సరఫరా గొలుసుల్లో స్థిరత్వ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆర్. సెల్వరాజ్, సీనియర్ మేనేజర్ ప్రొక్యూర్మెంట్, ఓర్లా ఇండియా లిమిటెడ్, అవశేషాల రహిత మరియు నాణ్యతకు అనుగుణమైన పద్ధతులు ఇక ఐచ్ఛికం కాదని, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ సామర్థ్యానికి అవి తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమానికి నేపథ్యన్ని వివరిస్తూ విక్రమ్ ఎం. నింబాల్, ఎఫ్పీఓ ప్రోగ్రామ్ మేనేజర్, సీఐఐ ఫౌండేషన్ మాట్లాడుతూ, ప్రస్తుతం మేము 8,800 ఎకరాల్లో సాగు చేస్తున్న 1,500 మంది రైతులతో కలిసి పనిచేస్తున్నాం. గ్రామస్థాయిలో మరియు క్షత్రస్థాయిలో ప్రత్యక్ష సలహాలు అందిస్తూ సమగ్ర తెగులు నియంత్రణ వాతావరణానికి అనుగుణమైన సాగు విధానాలను రైతులు అనుసరించేలా చేస్తున్నాం. ఐసిఏఆర్ఎన్ఐఆర్సిఏ లో ఈ శిక్షణ రైతులను ఉత్పత్తిదారుల నుంచి అగ్రిప్రెన్యూర్లుగా తీర్చిదిద్దే కీలక దశ" అని తెలిపారు. ఈ సామర్థ్యవృద్ధి కార్యక్రమం ద్వారా బల్లారి జిల్లా లోని మిర్చి ఎఫ్పీఓల ప్రతినిధులకు నాయకత్వం, సాంకేతిక నైపుణ్యాలు, మార్కెట్ అవగాహన వంటి అంశాల్లో శిక్షణ అందించబడుతుంది. సర్టిఫికేషన్ మరియు ఎగుమతి అవసరాలను తీర్చేందుకు అవసరమైన ప్రాయోగిక జ్ఞానం అందించబడుతుంది. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయబడతాయి. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, సిఐఐ ఎఫ్ ఏ సి ఈ మలతేష్ జె.ఎం., విలువ గొలుసు అభివృద్ధి నిపుణుడు, సీఐఐ ఫౌండేషన్, కర్ణాటక; పృథ్వి, సీనియర్ అగ్రోనామిస్ట్, ఫార్మిటోపియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు మోహన్ రెడ్డి, ఓర్లా ఇండయా లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రారంభ దినాన మిర్చి పై సాంకేతిక బులెటిన్ను అధికారికంగా విడుదల చేశారు. ఇది దేశీయ మరియు అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలను సాధించేందుకు ఎఫ్పీఓలకు ప్రాయోగిక మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. ఐ సి ఏ ఆర్ - ఎన్ ఐ ఆర్ సి ఏ నిపుణులు రూపొందించిన ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మిర్చి విలువ గొలుసు మొత్తాన్ని కవర్ చేస్తుంది. ప్రారంభ సమావేశం అనంతరం ఎఫ్పీఓ పాలన, వ్యాపార నిర్వహణ, మంచి వ్యవసాయ పద్ధతులు సమగ్ర తెగులు మరియు వ్యాధి నియంత్రణ, మిర్చిలో అఫ్లాటాక్సిన్ నివారణ వంటి అంశాలపై సాంకేతిక సెషన్లు నిర్వహించారు.ఆధునిక సాగు సాంకేతికతలు, శాస్త్రీయ ఎండబెట్టే విధానాలు, పరిశుభ్రమైన నిల్వ, గ్రేడింగ్, విలువ జోడింపు, ఎగుమతి నాణ్యత ప్రమాణాలు మరియు ఫారం, కథేరు వద్ద హీట్ పంప్ ఆధారిత మిర్చి ఎండబెట్టే సాంకేతికతపై క్షత్ర ప్రదర్శన నిర్వహించబ డింది. 9 జనవరి 2026న గుంటూరు మిర్చి యార్డ్కు అవగాహన పర్యటన ఏర్పాటు చేయబడింది. ఇది నియంత్రిత మార్కెట్లు మరియు ఎగుమతి ఆధారిత మిర్చి వ్యాపా రంపై పాల్గొనేవారికి ప్రత్యక్ష అవగాహన కల్పిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా సీఐఐ ఫౌండేషన్ మరియు ఓర్లా ఇండియా బల్లారి జిల్లాలోని మిర్చి ఎఫ్పీఓల సామర్థ్యాన్ని బలో పేతం చేసి, సురక్షతమైన, ట్రేస్ చేయగలిగే, ఉన్నత నాణ్యత గల మిర్చి ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ రైతుల ఆదాయం మరియు దీర్ఘకాలిక మార్కెట్ ప్రాప్తిని మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## పోలవరం నిర్వాసితుల ఖాతాలో డబ్బులు జమ.. అధికారులకు ధన్యవాదాలు తెలిపిన టిడిపి శ్రేణులు

**ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం**



మండలంలోని 41.5 కాంటూర్ లో ఉన్న పది గ్రామాల పోలవరం ముంపు బాధితులకు ఇంటి నిర్మాణ వ్యయం (స్ట్రక్చర్ వేల్యూ) సంబంధించి ప్రతి ఒక్కరి ఖాతాలోకి డబ్బులు సరైన సమయంలో జమ చేసి ప్రతి ఒక్కరి మనలను పొందుతున్న శుభమ్ నోఖ్వల్ కి టిడిపి శ్రేణుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు అలాగే ప్రతి ఒక్కరి సమస్యను తన సమస్యగా భావించి ఎంత మంది తమ వద్దకు వినతి పత్రాలు అందించిన వారిని సాదరంగా ఆహ్వానించి ప్రతి ఒక్కరిని సమస్యను విని వారికి సమాధానం చెప్పి మీ సమస్యను నేను తీర్చిస్తాను అని వారికి భరోసా ఇస్తున్న పోలవరం అడ్మినిస్ట్రేషన్ అధికారి అభిషేక్ కి మా టిడిపి శ్రేణులు తరపున కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు మా కూటమి ప్రభుత్వానికి మచ్చ లేకుండా సంబంధిత అధికారులతో సమన్వయంతో పనులు చేపిస్తూ ప్రతి ఒక్కరి మనలను పొందుతున్న చింతూరు ఐటిడిఏ పిఓ పోలవరం అడ్మినిస్ట్రేషన్ జాయింట్ కలెక్టర్ కి ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని వారికి సరైన సమయంలో పండగ వాతావరణాన్ని తలపించే లాగా సంక్రాంతి పండగ రెండు నెలల ముందే వచ్చినట్టు అనిపించి నట్టు చేసిన అధికారులకు ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని అలాగే మా టిడిపి శ్రేణులు కూడా మిమ్మల్ని ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు యడవల్లి భాస్కరరావు మండల ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు,ఇంటి భాస్కరరావు, మడకం చిన్ని బొట్టు భాస్కర్ తదితరులు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

## శ్రీ జగన్మోహిని కేశవస్వామి వారి దేవస్థానంలో టెండర్లు బహిరంగ వేలం నిర్వహణ

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



ఆత్రేయపురం - మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానం లో గురువారం అన్నదానంకి సంబంధించి టెండర్లు, బహిరంగ వేలం పాటలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 10:00 గంట లకు దేవస్థానంలో ఒక సంవత్సరకాలం పాటు అనగా 01-02-2026 నుండి 31-01-2027 వరకు కిరాణా, కూరగాయలు, పాలు ఉ పాలపదార్థాల సరఫరా నిమిత్తం టెండర్లు నిర్వహించగా, కిరాణా సామగ్రికి కంచర్ల శ్రీనివాసరావు, కూరగాయలకు ఈలి పుల్లేశ్వరరావు, పాలు, పాలపదార్థాలకు దేవగుప్తాపు శ్రీనివాస్‌లు లోయస్ట్ టెండరుదార్లుగా ఎంపికయ్యారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు శ్రీ సమయమంతుల ఉ మాతంశెట్టి వార్ల అన్నదాన సత్రంలో నిర్వహించు అన్నదానానికి సంబంధించి అదే కాలవ్యవధికి కిరాణా, కూరగాయలు, పాలు ఉ పాలపదార్థాల సరఫరా కోసం టెండర్లు నిర్వహించారు. మధ్యాహ్నం 3:00 గంటలకు దేవస్థానానికి విచ్చేసే భక్తుల వాహనాల పార్కింగ్ నిమిత్తం దేవస్థానం వారు నిర్ణయించిన రుసుములు వసూలు చేసుకునే హక్కుకు బహిరంగ వేలంపాట నిర్వహించగా, పువ్వల ఆనంద్ రమేష్ రూ.6,55,000/- లకు హెచ్చుపాటగా దక్కించుకున్నారు. ఇది గత సంవత్సరం కంటే రూ.5,46,000/- అధికంగా ఆదాయం సమకూరినదని అధికారులు తెలిపారు. ఈ టెండర్లు ఉ బహిరంగ వేలంపాటలకు పర్యవేక్షణాధికారులుగా ఎం. రాధాకృష్ణ కార్యనిర్వహణాధికారి, శ్రీ ఉప్పలపాటి జానకియమ్మ అన్నదాన సత్రం, పొడగట్లపల్లి గ్రామం, ఎం. సత్యనారాయణ కార్యనిర్వహణాధికారి, గ్రూపు దేవాల యములు, వెలిచేరు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెర్ల నాగేశ్వరరావు చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు ఉ శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వారి దేవస్థానం, వరదా శేషావతారం, చైర్మన్ ధర్మకర్తల మండలి సభ్యులు సమయమంతుల, మాతంశెట్టి వార్ల అన్నదాన సత్రం, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారని ఆలయ నిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు.

## ఏపీ ఆర్ ఎస్ ఎ జిల్లా అధ్యక్షగా ఉప్పలగుప్తం తహసిల్దారు వి ఎస్ దివాకర్

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం ఉప్పలగుప్తం**



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎ.పి.ఆర్.ఎస్.ఎ., నూతన కార్యవర్గం, ఎ.పి. ఆర్.ఎస్.ఎ .రాష్ట్ర సహ అధ్యక్షులు మరియు కాకినాడ జిల్లా అధ్యక్షులు, పితాని త్రినాదహ రావు, ఎన్నికల అధికారి వారి సమక్షంలో ఎన్నికలు జరపగా మొత్తం 16 పోస్టులకు గాను 16 నామినేషన్లు రాగా, ఇతర రెవిన్యూ ఉద్యోగులునుండి ఏవిదమైన నామినేషన్లు వెయ్యని కారణంగా, నామినేషను వేసిన 16 మందిని ఇనానమస్ గా ఎన్నుకోవడం జరిగినది. వి.ఎస్. దివాకర్, డిప్యూటి తహసిల్దారు, ఉప్పలగుప్తం ఉ జిల్లా ప్రెసిడెంటు , బి.మృత్యుంజయ రావు, తహసిల్దారు, రామచంద్రాపురం అసోసియేట్ ప్రెసిడెంట్, ఎ.సుబ్రమన్యే స్వరరావు,డిప్యూటి తహసిల్దారు, అల్లవరంవైస్ ప్రేసేడెంటు-1, వై.రాంబాబు, తహసిల్దారు కోతపేట వారిని వైస్ ప్రేసేడెంటు-2 , ఆర్.డి.ఆర్,సిహెచ్. మూర్తి, డిప్యూటి తహసిల్దారు,ఆత్రేయ పురంఉవైస్ ప్రేసేడెంటు-3, జి.లలిత., ఆర్.ఎస్.డిటి., ఉప్పలగుప్తం, వైస్ ప్రేసేడెంటు-4, డి.శ్రీనివాస్, డిప్యూటి తహసిల్దారు, అయినవిల్లి- సెక్రటరీ,, ఎం.డి.ఇబ్రహీం, ఎం.ఆర్.ఐ., మలికిపురం వారిని ఆర్గనైజింగ్ సెక్రటరీ , పి.బి.వి.ఎస్.కిషోర్ సీనియర్ సహాయకులు, కలెక్టరు కార్యాలయము, బి.గోపాల కృష్ణ, డిప్యూటి తహసిల్దారు, ముమ్మిడివరం జాయింట్ సెక్రటరీ-1, కే.రత్నాకర బాబు, ఆర్.ఎస్.డిటి., అమలాపురం- జాయింట్ సెక్రటరీ-2, ఎం. హరి చంద్ర వర ప్రసాద్, ఆర్.ఎస్.డిటి., రామచంద్రాపురం, జాయింట్ సెక్రటరీ-3, సి హెచ్. వెంకట నారాయణ ఓ.ఎస్.., ఆర్.డి.ఒ ఆఫీసు, అమలాపురం వారిని, జాయింట్ సెక్రటరీ-4, సి.హెచ్. భాస్కర్, డిప్యూటి తహసిల్దారు, రాజోలు వారిని- ట్రేజరర్గాను,కే. మురళీకృష్ణ ఆర్.ఎస్.డిటి.,కే. గంగవరం-ఇసి.మెంబర్-1, జి.ఎస్.వి. బాల, సి.ఎస్. డి.టి., రాజోలు - ఇసి.మెంబర్-1 గా ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికలు సహృ దయ వాతావరణం లో జరిగినవని ఎన్నికల అధికారి తెలిపారు.

## అక్రమ కేసులు బనాయింపుపై నేడు వైసిపి నిరసన


- కోనసీమ కలెక్టరేట్ వద్దకు రావాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు సూర్యప్రకాష్



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

ఎన్నికల హామీల అమలును ప్రశ్నిస్తున్న విద్యార్థి, యువజన విభాగాల నాయకులపై వివిధ ప్రజాసంఘాల కార్యకర్తలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10:00 గంటలకు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్సీపీ యువజన విభాగం, స్టూడెంట్ విభాగం ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ ఎఫ్ ఐ,, డివైఎఫ్ఐ సంఘాల సహకారంతో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యుజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం వైఎస్ ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామచంద్రపురం పట్టణ వైఎస్ ఆర్ సీపీ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని సూర్య ప్రకాష్ పిలుపునిచ్చారు.

## జనసేన పార్టీలో చేరిన వైసిపి ముఖ్య నాయకులు



**ప్రజాభూమి - కుక్కునూరు**

కుక్కునూరు మండలం వేలేరు గ్రామానికి చెందిన వైసిపి ముఖ్య నాయకులు సర్వ శ్రీహరి మరియు కార్పొరేషన్ డైరెక్టర్ సర్వ శ్రీదేవి మరియు ఇతర నాయకులు ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ లోకి చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు జనసేన జిల్ల ప్రధాన కార్యదర్శి కారాటం సాయి జిల్లా కార్యదర్శి జి రవి లు వైసిపి పార్టీ నుండి వచ్చిన సర్వ శ్రీహరి సర్వ శ్రీదేవి మరియు ఇతర నాయకులను జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మొలిశెట్టి యుగంధర్ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ సీనియర్ నాయకులు చల్లాకోటి వెంకన్న బాబు వేలేరు గ్రామ కన్వీనర్ రాఘవ వెంకటేశ్వర్లు నాగరాజు సాయి శివ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ అండ్ బి శాఖకు గ్రహణం

- సిబ్బందిని భర్తీ చేయరు
- కాంట్రాక్టర్లకు డబ్బులు సకాలంలో ఇవ్వరు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఎంతో పూర్వ వైభవం సంతరించుకున్న ఆర్ అండ్ బి శాఖకు నేడు గ్రహణం పట్టింది. గతంలో ఆర్ అండ్ బి శాఖలో కాంట్రాక్టు పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు ఎంతో ఉత్సాహంగా వచ్చి టెండర్లు వేసేవారు. నేడు ఆ పరిస్థితికి భిన్నంగా మారిపోయింది. దీనికి కారణం చేసిన పనులకు సంవత్సరాల తరబడి బిల్లులు చెల్లించకపోవడమే. సి ఆర్ ఎఫ్ ఫండ్స్ అనగా సెంట్రల్ రోడ్డు ఫండ్స్ తో చేపట్టే పనులు అంటే కాంట్రాక్టర్లు ముందుకు రాకుండా ఆమడ దూరంలో ఉంటున్నారు. ఈ స్కీమ్లో పనులు రాష్ట్ర ప్రభుత్వమే చేయించి పెట్టుబడులు పెట్టి బిల్లులు పెట్టుకుంటే కేంద్రం నుంచి నిధులు వస్తాయి. పాలకొల్లు నుంచి మార్టేరు వరకు రూ. 25 కోట్లతో బీటీ రోడ్డు 2024 సంవత్సరంలో ప్రారంభించి 2025 మార్చిలో పూర్తి చేశారు. జీఎస్టీ 18%, సీనరీజ్ కలిసి మొత్తం 25 శాతం పోగా రూ.18 కోట్లు వరకు కాంట్రాక్టర్ కు చెల్లించాలి. అయితే ఇన్ని కోట్లలో పెట్టుబడులు పెట్టగా కూడా పనులు చేసిన వెంటనే ఇవ్వకుండా ఏకంగా 2026 జూన్ కి గాని బిల్లులు రావని తెలియడంతో ఆ కాంట్రాక్టర్ లబోదిబోమంటూ తలలు పట్టుకుంటునట్లు తెలిసింది. కనీసంవడ్డీ కూడా కిట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో చిన్నాచితగా పనులు, చివరికి ప్యాచ్ వర్క్ పనులు కూడా చేయడానికి ముందుకు రావడం లేదని



తెలిసింది. దీంతో అధికారులే కాంట్రాక్టర్లును బతిమాలి అత్యవసర పనులను చేయిస్తున్నట్లు సమాచారం.

**సిబ్బందిని భర్తీ చేయక ఇబ్బంది**

చేసిన పనులకు బిల్లులు చెల్లించడం సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తుంటే మరోవైపు సిబ్బందిని కూడా భర్తీ చేయకపోవడం దురదృష్టకరమంటున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 17 మంది ఎ ఈ లు ఉండాల్సి ఉండగా కేవలం ఆరుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.. దీంతో వీరంతా పని భారం పెరిగిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిసింది. గ్రామ వార్డు సచివాలయం నుంచి అయినా డిప్యూటేషన్ మీద కూడా సిబ్బందిని వేయకుండా ఉండడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి. కావున సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్ అండ్ బి శాఖ పట్ల శ్రద్ధ వహించి దీనికి అవసరమైన నిధులను సమకూర్చాలని, అలాగే సిబ్బందిని భర్తీ చేయాలని కోరుతున్నారు.


## సంక్రాంతి సంబరాలు, డ్రాగన్ పడవల పోటీల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - ఆత్రేయపురం వేదికగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈనెల 11, 12, 13వ తేదీల్లో జరగనున్న సంక్రాంతి సంబరాలు డ్రాగన్ పడవల పోటీల ఏర్పాట్లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం ఆర్డీవో పి శ్రీకర్, ఆకుల రామకృష్ణ, టూరిజం అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేయనున్న ఫుడ్ ఫెస్టివల్ ప్రాంతాన్ని పరిశీలించారు, అనంతరం పడవల పోటీలు నిర్వహించనున్న ప్రదేశాన్ని తదితర ప్రాంతాలను పరిశీలించారు. ప్రఖ్యాత సింగర్స్ తో మ్యూజికల్ ప్రోగ్రామ్ నిర్వహించనున్న ఆత్రేయపురం మహాత్మా గాంధీ కళాశాల గ్రౌండ్స్ లో ఏర్పాట్లను పరిశీలించారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర లీగల్ సెల్ లో కొత్తపేట నియోజకవర్గానికి పెద్ద పేట



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర లీగల్ సెల్ విభాగం లో కొత్తపేట నియోజకవర్గానికి పెద్దపీట వేశారు. వీరిలో రాష్ట్ర లీగల్ సెల్ జనరల్ సెక్రటరీగా వెలిచేరు గ్రామానికి చెందిన, జగ్గిరెడ్డి కి అత్యంత సన్నిహితుడు, ప్రస్తుత రావులపాలెం నివాసి అయిన మాజీ ఏపీపీ పెద్దింటి వేణు గోపాల్ (వేణు), అలాగే రావులపాలెం మండలం కొమరాజు లంక గ్రామానికి చెందిన కర్రీ గోవింద కృష్ణారెడ్డి, నార్కెడ్ మెల్లి గ్రామానికి చెందిన పాల శివ కళ్యాణి లను రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీలు గా, రావులపాలెం మండల పార్టీ అధ్యక్షుడు గా వేదిరేశ్వరం గ్రామానికి చెందిన బొక్క కరుణాకర్ నియమితులైనట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.

# ఇస్రో శాస్త్రవేత్త డా. మూర్తి రేమెళ్ళ స్ఫూర్తిదాయక ప్రసంగం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



రావులపాలెం - రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన 'కెరియర్ ఎక్స్‌పో' అవగాహన సదస్సు విద్యార్థులకు ఎంతో ప్రేరణనిచ్చింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ మూర్తి రేమెళ్ళ ముఖ్య అతిథిగా హాజరై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. చదువుపట్ల పట్టుదలతో కృషి చేస్తే సామాన్య విద్యార్థులు కూడా అంతరిక్ష పరిశోధనల వంటి అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యన్ని నిర్ధారించుకుని చదువులో నిబద్ధత చూపితే ఉన్నతమైన కెరియర్‌ను సాధించి దేశానికి గర్వకారణంగా నిలవవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కళాశాల కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికి రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.వి. సూర్యనారాయణ రెడ్డి, అల్లూరి సీతారామరాజు జాతీయ సేవ సంస్థ ఫౌండర్ అండ్ జనరల్ సెక్రటరీ దుళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

సదస్సులో అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇస్రో శాస్త్రవేత్త ప్రసంగం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు. కళాశాల విద్యార్థులు గగన్‌యాన్ వంటి ప్రతిష్టాత్మక అంతరిక్ష కార్యక్రమాల పై హర్షం వ్యక్తం చేశారు.

# పోలవరం నిర్వాసితులకు ఇదేనా మీరు చేసే న్యాయం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో నిర్వాసితులవుతున్న ప్రజలకు పూర్తి న్యాయం చేస్తామని చెబుతున్న ప్రభుత్వం, నిర్వాసితులకు చేస్తున్న న్యాయం ఇదేనా అని విఆర్ పురం చిరు వ్యాపారస్తులు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ ఓ ఆర్ (పునరావాసం పునరస్థాపన) భాధితు ల్లో చిరు వ్యాపారం చేసుకునే వారికి షాపుల నిమిత్తం రూ.25,000/- నష్టపరిహారం ఇవ్వాల్సి ఉండగా, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం వల్ల సుమారుగా 85 మంది చిరు వ్యాపారస్తుల నిర్వాసితుల పేర్లు షాపుల నమోదు జాబితాలో మిస్ కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ అన్యాయంపై బాధితులు స్థానిక ఆర్ ఆర్ అధికారి కార్యాలయం, ప్రాజెక్టు కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తూ మూడు నుంచి నాలుగు సార్లు వ్రాతపూర్వకంగా ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ, కేవలం 10 మంది పేర్లు మాత్రమే నమోదు కావటం మిగిలిన నిర్వాసితుల పేర్లు పూర్తిగా రాకపోవటంతో బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈమేరకు నిర్వాసిత చిరు వ్యాపారస్తులు గురువారం స్తానిక రేఖపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి అధికారులను కలిశామని, మా సమస్యను పీవో దృష్టికి తీసుకొని వెళ్ళమని చెప్పారని అన్నారు. ఈ విషయం పై తహసిల్దార్ సరస్వతి నీ వివరణ కోరగా చిరు వ్యాపారస్తుల దుకాణం దారుల పేర్లు సప్లిమెంటరీ లిస్టులో వస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కరరావు, శ్రీనివాసరావు, ప్రసాద్, రవీంద్ర, ప్రశాంత్, బొర్రా అప్పారావు, మంజు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి మొదటి సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



ఆత్రేయపురం - మండలంలోని కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థాన పాలకమండలి సభ్యులతో మొదటి సమావేశం ఉపకమీషనర్, కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయం లో మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భోగి పండుగ రోజున జరుగు గోదా కళ్యాణం మునుపటి కంటే ఈసారి బాగా నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.


ఆలయంలో పలు అభివృద్ధి పనుల గూర్చి చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాలకమండలి సభ్యులు చలుమూరి రాంబాబు, గంగవరపు పద్మావతి కాసా చాముండేశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, పెండెం కుమారి, పెండ్యాల భవాని, సలాది నాగేశ్వరరావు, సరేళ్ల సరిత, ఏపుగంటి విజయ కుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, యల్లమిల్లి సీగంద్ర కుమారి, సిస్ట సూర్యకుటుంభారావు, దాలిపర్తి శ్రీలక్ష్మి, గోశాల అప్పలనరస, మసకపల్లి త్రిమూర్తులు వాడపల్లి సుందర శేషావతారం పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డి వాగు గ్రామంలో
# ప్రజా దర్బార్ సమస్యల పరిష్కారానికి వేదిక

- ఎమ్మెల్యే పాశీశీ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ధర్బార్
- గ్రామస్థులు తరఫున వినతి పత్రం సమర్పించనున్న నెల్లమల్లి ముత్తురాజా

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

ఆరూరు గ్రామ ప్రజలకు ఒక ముఖ్యమైన సమాచారం.కూటమి ప్రభుత్వం సంక్షమ పాలనలో భాగంగా శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం తిమ్మారెడ్డివాగు గ్రామంలో జరగనుంది. గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పాశీశీ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మండలం ఆరూరు పంచాయతీ ప్రజలు సమన్వయంతో హాజరు కావాలని గ్రామ ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో సమర్పించుకోవాలని గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి కోరారు. రెవిన్యూ సమస్యలు ప్రధానంగా,పెన్షన్ సమస్యలు,త్రాగునీరు సమస్యలు గ్రామస్థుల ప్రధాన విన్నపంగా నిలుస్తున్నాయి.ఆరోగ్య సమస్యలు, వైద్య సదుపాయాల లోపం కూడా వినతి పత్రంలో ప్రస్తావించబడతాయి.గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తరాజ సమక్షంలో వినతి పత్రం సిద్ధమైంది.ఎమ్మెల్యేకు ప్రజల తరఫున వినతి పత్రం అందించవలసిందిగా ముత్తు రాజా ఆరూరు పంచాయతీ గ్రామ ప్రజలను కోరారు.ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతుంది.సంక్షమ పాలనలో భాగంగా ప్రజా దర్బార్ ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తుంది అని అన్నారు.గ్రామస్థులు తమ సమస్యలు



పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా దర్బార్ వేదికగా గ్రామస్థులు ఏకమై తమ విన్నపాలను సమర్పించనున్నారు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరనున్నారు.గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రజల తరఫున గళమెత్తనున్నారు.నెల్లమల్లి ముత్తరాజ ప్రజల సమస్యలను స్పష్టంగా వివరించనున్నారు.ప్రజల తరఫున సమర్పించిన వినతి పత్రం అధికారుల దృష్టిని ఆకర్షించనుంది.ప్రజా దర్బార్ వేదికలో ప్రజల హాజరు విశేషంగా ఉండనుంది.సంక్షమ పాలనలో భాగంగా ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తమవుతుంది.చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆదేశాల మేరకు ఈ సమాచారం అందించబడింది. ఆరూరు గ్రామ ప్రజలకు ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమం గ్రామస్థుల సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా నిలవనుంది.ఇట్లు ఆరూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తు రాజా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించిన తిరుపతి పసుపర్తి ఫ్యామిలీ

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

తిరుపతి లో పేరొందిన ప్రముఖ వ్యాపార సంస్థ పసుపర్తి వారి ఆత్మయ సమావేశం స్థానిక కళ్యాణ్ రెసిడెన్సీ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పసుపర్తితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పసుపర్తి వ్యాపార రంగంలో తను చిన్నప్పటినుండి తిరుపతిలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రతి ఒక్కరికీ ప్రత్యేక నాణ్యమైన సేవలను అందిస్తుందని తెలిపారు. తిరుపతి వ్యాపార రంగంలో పసుపర్తి కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని, మూడు తరాలనుండి సేవలు అందిస్తుందని అన్నారు. పసుపర్తి వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో తమ అనుబంధం ఈనాటి కాదని,తన తండ్రి ముత్యాల రెడ్డి కాలం నుండి ఆయనను చేస్తున్నామన్నారు. చదువుకునే రోజుల్లోనే కాంట్రాక్ట్స్ చూస్తూ, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని తీసుకొని,ప్రతి రోజు కష్టపడుతూ ఈరోజు అటు వ్యాపారం లోనూ, ఇటు తుడా చైర్మన్ గా, తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గా డాలర్స్ దివాకర్ రెడ్డి ఎదగడం మాకు ఎంతోసంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని పసుపర్తి ఫ్యామిలీ ఘనంగా దుస్సలావాతో సత్కరించి,మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు.

## తెలుగుదేశం పార్టీ గూటికి చేరిన వైసిపి నేతలు.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

పోలవరం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలలోకి వలసలు ఊపందుకుంటున్నాయి. బుట్టాయగూడెం మండలంలోని బుసరాజుపల్లిలో గల పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన పట్ల నమ్మకంతో పలువురు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగు సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ చేరికలలో వైసీపీ నేతలు రావు శ్రీనివాసరావు, ఉటుకూరి రాజారావు, రెడ్డి కుప్పల సీతయ్య, తదితరులు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు ఉపసర్పంచ్ పిచుకుల రాజు, సుంచు సత్యనారాయణ, గోలమూడి శ్రీను, కిలారి ఏసుబాబు గార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజుకు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఎమ్మెల్యే బాలరాజు పుట్టినరోజు వేడుకలను కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ నందు గురు వారం నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలలో పాల్గొనడానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని తన స్వగృహం నుండి రోడ్డు మార్గాన రెడ్డి గణపవరం బుట్టాయగూడెం కన్నాపురం మీదుగా కొయ్యలగూడెం భారీ కాన్వాయ్ తో బయలుదేరారు. దారి పొడవునా గ్రామ గ్రామాన కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు, చిన్నారులు, వివిధ వర్గాల ప్రజలు శుభాకాంక్షలు చెబుతూ, తమ అభిమానాన్ని చాటుకున్నారు. బుట్టాయగూడెం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు నల్లూరి కృష్ణమోహన్, జైనవారిగూడెం టిడిపిగ్రామ కమిటీ అధ్యక్షుడు ఊడా నాగరాజు, తదితరులు శాలువా తో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బుట్టాయగూడెంకు చెందిన వినాయక ఐరన్ స్టోర్స్ యజమాని ఖాదర్ బాబు మెయిన్ రోడ్‌లోని తన షాప్ వద్ద ఎమ్మెల్యే బాలరాజుకు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో కొయ్యలగూడెం చేరుకునే వరకు గ్రామ గ్రామాన పలువురు వివిధ రూపాలలో పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కట్టుదిట్టమైన చర్యలు -సీఐ మద్దాల శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, అక్రమ మద్యం విక్రయాలు, రవాణా, వినియోగం అరికట్టేందుకు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.ఎన్ డి పి ఎల్ పిల్ , డీపీల్ మరి యు నకిలీ మద్యం కేసుల్లో గతంలో ఇన్వాల్వ్ అయిన పాత ముద్దాయిలపై నిఘా పెంచి, మొత్తం 20 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగింది. వీరికి చట్టాలపై అవగాహన కల్పిస్తూ, తిరిగి నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించడమైనది.ఇతర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి పండుగ కి వచ్చేవాళ్ళు చట్టం గురించి తెలియక అక్కడి ఎన్ ది పి ఎల్ మద్యం తీసుకువస్తే, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఎన్ డి పిల్ మద్యం రవాణా చేస్తూ పట్టుబడినట్లయితే, సంబంధిత వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.పండుగల సమయంలో శాంతిభద్రతల కు భంగం కలగకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు లేదా రవాణా గురించి సమాచారం ఉన్నట్లయితే, ప్రజలు ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ మేరకు సీఐ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.

## శ్రీ వాసుదేవ పెరుమాల్‌గా శ్రీఅష్టభుజలక్ష్మనారాయణస్వామి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరం లో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాస వ్రతమహోత్సవముల లో భాగంగా ఇరవై నాలుగవ రోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని శ్రీ వాసుదేవ పెరుమాల్ గా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. రంగనాథ స్వామి తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ట్రస్ట్ బోర్డు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు మల్లవోలు సురేష్ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు, మద్దుల లక్ష్మ, మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.